బాలరంజని
పిల్లల సచిత్ర మాస పత్రిక
వినోదానికి కథలు. సీరియల్సు విజ్ఞానానికి వివిధ శీర్షికలు, ప్రతి పేజీలో రంగుల బొమ్మలు పిల్లలను, పెద్దలనురంజింప చేసే బాలరంజని తప్పక చదవండి.

ANDHRA PATRIKA
Regd. No. H/HD. 231
ఉదయం

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన అగ్రశ్రేణి దినపత్రిక

# ఆంధ్రపత్రిక

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD & VIJAYAWADA

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు




సంపుటం: 76 సంచిక: 334 | హైదరాబాదు గురువారం 8-3-90 | పుటలు: 8 వెల: 1-30 పైసలు (విదేశాలలో సర్వత్రా పది పైసలు అదనం)

# పోలీసుశాఖలో త్వరలో 7 వేలఉద్యోగాలభర్తీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, మార్చి 7:

తెలుగుదేశం పార్టీ ఏడేళ్ళపాలనలో పాలనావ్యవస్థ రాజకీయమై సమర్థతను కోల్పోయిందని ముఖ్యమంత్రి డా. మర్రి చెన్నారెడ్డి అన్నారు.

బుధవారంనాడు రాష్ట్ర సీనియర్ పోలీస్ అధికారుల రెండు రోజుల సమావేశాన్ని ప్రారంభిస్తూ పై విధంగా అన్నారు.

తెలుగుదేశం పాలనలో రాజకీయ చరిత్రాత్మక కారణాలవల్లనైతేనేమి లేక ఇతర కారణాలవల్లనైతేనేమి పాలనావ్యవస్థ అధోగతిపాలైనందని ఆయన అన్నారు.

తెలుగుదేశంపాలనలో జరిగిన వివిధ సంఘటనలను ముఖ్యమంత్రి ప్రస్తావిస్తూ, పోలీసు అధికారులు హత్యచేసిన నిందితుడిగా నిలబడే పరిస్థితి ఉండేదని, ఈ విధమైన పరిస్థితివుంటే పోలీసుశాఖలో నైతిక సామర్థ్యం ఏవిధంగా ఉంటుందని ఆయన అన్నారు.

గతతెలుగుదేశ ప్రభుత్వహయాంలో అవినీతి నిరోధకశాఖ రాజకీయచర్యలతో పెక్కుమంది అధికారులను వేధించడం జరిగిందని, ఇటువంటి సంఘటనలు పునరావృతంకాకూడదని ఆయన అన్నారు.

గతప్రభుత్వహయాంలో రేషన్‌షాపుల కేటాయింపులలోకూడా రాజకీయకోణాలున్నాయని, దీనివల్ల కక్షలకుకూడా దారితీసిన సంఘటనలు ఉన్నాయని ఆయన అన్నారు.

త్వరలో 800 సబ్-ఇన్‌స్పెక్టర్లు 7వేల కానిస్టేబుళ్ళ పోస్టులను భర్తీ చేస్తామని వారికి శిక్షణాసౌకర్యాలనుకూడా కల్పిస్తామని ఆయన తెలిపారు.

సమాజంలో ఉన్నతమైన ప్రమాణాలను నిర్వహించడానికి ప్రజలకు మార్గదర్శకులుగా పోలీసు అధికారులు పనిచేయాలని ఆయన అన్నారు. క్రిందిస్థాయిలో పనిచేస్తున్న పోలీసు అధికారులు ప్రజలపట్ల గౌరవమర్యాదలతో వ్యవహరించకపోయినట్లయితే పోలీసుశాఖ ప్రతిష్ట దిగజారుతుందని ఆయన అన్నారు.

శాంతిభద్రతలను విఘాతం కలిగిన పరిస్థితులలో ఉగ్రవాదుల కార్యకలాపాలు తీవ్రతరమైన పరిస్థితులలోను, అవాంఛనీయసంఘటనలు జరగకుండా నివారించేందుకు పోలీసులు తమ విచక్షతను ఉపయోగించి పనిచేయాలని ఆయన అన్నారు.

పోలీసులంటే మిత్రులు, మార్గదర్శకులనే అభిప్రాయాన్ని ప్రజలలో కలుగజేయాలని ఆయన అన్నారు. పోలీసుశాఖ చాలా అప్రమత్తంగా వ్యవహరించాలని ప్రజలను వేధించరనే వాతావరణాన్ని ప్రజలలో నెలకొనే విధంగా కృషిచేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

క్రమశిక్షణతోకూడిన పోలీసు అధికారి స్వేచ్ఛను ఏ రాజకీయపార్టీ హరించజాలదని, కర్తవ్యనిర్వహణలో ఏ రాజకీయ పార్టీ ఒత్తిడులను కూడా లెక్కచేయవద్దని ఆయన అన్నారు.

రాయచోటి అసెంబ్లి శాంతియుతంగా నిర్వహించడానికి పోలీసులు చేసిన కృషిని ముఖ్యమంత్రి అభినందించారు.

ఎవరు విజయం పొందారు ఎవరు ఓడిపోయారనేది ప్రధానంకాదు. శాంతిభద్రతల పరిరక్షణ ప్రధానమైనదని ఆయన అన్నారు.

రాష్ట్రంలో నక్సలైట్ల సమస్య పరిష్కారానికి ప్రభుత్వం పెక్కు నిర్ణయాలను తీసుకున్నదని ఈ విషయంలో పోలీసు అధికారులుకూడా నిర్మాణాత్మకమైన సూచనలు ఇవ్వాలని కేవలం పోలీసు బలగాలు ఈ సమస్యకు సమాధానంకాదని ఆయన అన్నారు.

గిరిజన ప్రాంతంలో గిరిజనేతరులు గిరిజనుల భూములను సాగుచేయడానికి అనుమతించడం జరగదని ఆయన అన్నారు.

తమపార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత కిడ్నాప్ సంఘటనలను ధైర్యంతో ఎదుర్కొనడం జరిగింది తప్ప నక్సలైట్లకు ప్రభుత్వం లొంగిపోలేదని ఆయన అన్నారు. విచారణ లేకుండా గత నాలుగైదేళ్ళ నుంచి జైలులోవున్న ఖైదీలను వారి తరపున ఎవరైనా బెయిలుకు దరఖాస్తుచేస్తే వారిని బెయిలుపై విడుదల చేస్తామని ఆయన తెలిపారు.

ప్రజాభిప్రాయాన్ని బలవంతంగా అణగదొక్కడం జరగదని ప్రభుత్వ విధానాలను ప్రజలు ఆమోదించాలని ఆయన అన్నారు.

ఇటీవల జరిగిన కొన్ని సంఘటనలను

(మిగతా 2వ పేజీలో)

# కాశ్మీర్ పై పాకిస్తాన్‌కు అమెరికా 'టోపీ'

వాషింగ్టన్, మార్చి 7:

కాశ్మీర్ సమస్యపై అమెరికా తన విధానాన్ని స్పష్టంచేస్తూ కాశ్మీర్‌లో "ప్రజాభిప్రాయ సేకరణ"కు పూర్తి వ్యతిరేకతను స్పష్టంగా వెల్లడించింది. ప్రజాభిప్రాయ సేకరణద్వారా కాకుండా 48 ఏళ్లుగా సాగుతున్న వివాదాన్ని భారత్, పాకిస్తాన్‌లు ద్వైపాక్షిక చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని అమెరికా సలహా యిచ్చింది.

కాంగ్రెస్ ఉపసంఘం ఎదుట అమెరికా విదేశాంగ సహాయమంత్రి జాన్ కెల్లీ కాశ్మీర్‌పై అమెరికా ప్రస్తుత వైఖరిని వివరించారు. 1949 లో ఐక్యరాజ్యసమితి చేసిన ప్రజాభిప్రాయ సేకరణ తీర్మానాన్ని యిన్నాళ్లూ అమెరికా బలపరచింది. దానినే పాకిస్తాన్ యిప్పుడు మళ్లీ ప్రస్తావిస్తోంది.

ఆసియా, పసిఫిక్ వ్యవహారాల ఉపసంఘం అధ్యక్షుడు స్టీఫెన్ సోలార్జ్ ఆయనను ప్రశ్నిస్తూ "అయితే మనం యికముందు ప్రజాభిప్రాయ సేకరణ వాదాన్ని బలపరచటం లేదు కదా?" అని అడిగారు. దానికి కెల్లీ సమాధానం యిస్తూ "అవును" అని చెప్పారు.

దాదాపు 90 నిముషాలసేపు సాగిన క్రాస్ ఎగ్జామినేషన్‌లో కాశ్మీర్ సమస్యను గురించి వివరంగా వివరించారు. "ఈ సమస్యవల్ల యిరు దేశాలూ కోరుకోని సంఘర్షణ సంభవిస్తుందేమోనని ఆందోళన చెందుతున్నాం" అని కెల్లీ అన్నారు.

అయితే కాశ్మీర్‌లో ఉగ్రవాద కార్యక్రమాలలో పాకిస్తాన్ హస్తం వుందని భారత్ చేస్తున్న ఆరోపణలకు "స్పష్టమైన" ఆధారాలు లేవని కెల్లీ అన్నారు.

పాకిస్తాన్ జోక్యంపై భారత్ అందించిన వివరాలను పరిశీలించిన తరువాత "నిపుణులు" యీ అభిప్రాయాన్ని వెలిబుచ్చారని, ఆ నైపుణ్యం లేని వ్యక్తిగా తాను ఆ అభిప్రాయంతో ఏకీభవిస్తానని కెల్లీ అన్నారు.

"అయితే కాశ్మీర్ కల్లోలంలో పాకిస్తాన్‌లోని ఏ శక్తికి సంబంధం లేదని భావిస్తున్నారా?" అని సోలార్జ్ ప్రశ్నించారు.

"పాకిస్తాన్ జోక్యానికి కొన్ని సూచనాలు వున్నాయి. కానీ స్పష్టమైన సాక్ష్యాలు లేవు" అని కెల్లీ అన్నారు. అయితే గత రెండు రోజులలో యీ విషయమై మరికొంత అదనపు సమాచారాన్ని భారత్ అందించిందని ఆయన తెలిపారు.

కాశ్మీర్‌లో పాకిస్తాన్ జోక్యంపై సోలార్జ్ తన వాదాన్ని కొనసాగించడంతో "ఆ విషయాన్ని మనం రహస్య సమావేశంలో వివరంగా చర్చించవచ్చు" అని కెల్లీ సూచించారు.

పాకిస్తాన్‌లోని సింధ్ ప్రాంతంలో కల్లోలంలో భారత్‌హస్తం వుందనడానికి కూడా ఎలాటి ఆధారాలూ లేవని కెల్లీ తెలిపారు.

కాశ్మీర్ భవితవ్యం ప్రజాభిప్రాయ సేకరణద్వారా మాత్రమే నిర్ణయం కావాలని పదేపదే డిమాండ్ చేసిన పాకిస్తాన్ 1972 లో యీ సమస్యను నేరుగా తమ యిద్దరిమధ్యనే పరిష్కరించుకోవడానికి భారత్‌తో సిమ్లా ఒప్పందాన్ని కుదుర్చుకొందని కెల్లీ అన్నారు. తరువాత కొందరు పాకిస్తానీ నాయకులు ప్రజాభిప్రాయ సేకరణ డిమాండ్ మళ్లీ మొదలుపెట్టారని ఆయన అన్నారు.

ఎలాటి ప్రజాభిప్రాయ సేకరణను పాకిస్తానీ నేతలు కోరుతున్నారని ప్రశ్నించగా "కాశ్మీర్ ప్రజలు పాకిస్తాన్‌లో చేరాలని కోరుతున్నారా అనే విషయంలో స్వేచ్ఛగా అభిప్రాయ ప్రకటనకు అవకాశం యివ్వాలని పాకిస్తానీ రాజకీయవాదులు కోరుతుండగా జమ్ము, కాశ్మీర్ లిబరేషన్ ఫ్రంట్‌వంటి సంస్థలు కాశ్మీర్‌కు స్వాతంత్ర్యం గురించి మాట్లాడుతున్నాయ"ని కెల్లీ వివరించారు.

1949 లో ఐక్యరాజ్య సమితి చేసిన తీర్మానంలో యీ ప్రజాభిప్రాయ సేకరణ ఆక్రమిత కాశ్మీర్, కాశ్మీర్ రెండింటిలో జరగాలని తీర్మానించారు.

"కాశ్మీర్ ప్రజలు భారత్, పాకిస్తాన్ రెండింటి నుండి స్వాతంత్ర్యాన్ని కోరితే పాక్ నేతలు అంగీకరిస్తారా?" అని సోలార్జ్ ప్రశ్నించారు. దానికి సమాధానం చెబుతూ "ఫిబ్రవరి 13 న పాక్ ప్రధాని శ్రీమతి బెనజీర్ భుట్టో యీ సమస్య 1949 సమితి తీర్మానంలో ప్రస్తావించిన ప్రజాభిప్రాయ సేకరణద్వారానే పరిష్కారం అవుతుందని అన్నారు. ఆ తీర్మానం భారత్, పాకిస్తాన్‌ల మధ్య ఎంపికకు మాత్రమే పరిమితమవుతుంది" అని కెల్లీ వివరించారు.

జమ్ము-కాశ్మీర్ ప్రజలు పాకిస్తాన్‌తో సాన్నిహిత్యం, పూర్ణస్వాతంత్ర్యం, భారత్‌లోనే వుండిపోవడం అనే అంశాలలో ఎలా ప్రతిస్పందిస్తున్నారని సోలార్జ్ ప్రశ్నించగా "ఈ ప్రశ్నకు సమాధానం చెప్పడం ఒక అమెరికన్ అధికారికి చాలా కష్టం. దానికి సమాధానం చెప్పడానికి ప్రయత్నించి యిరు దేశాలలో ఉద్రిక్తతను రెచ్చగొట్టదలుచుకోలేదు" అని

(మిగతా 8వ పేజీలో)

## మెహంలో న్యాయవిచారణ

చండీగఢ్, మార్చి 7:

ఇటీవల హర్యానాలోని మెహం నియోజకవర్గ ఎన్నికల్లో పెద్దఎత్తున సాగిన రిగ్గింగ్, హింసాకాండలపై దర్యాప్తు జరపడానికి పంజాబ్-హర్యానా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎస్.ఎస్.గ్రేవాల్‌ను హర్యానా ప్రభుత్వం నియమించింది.

ఈ ఏకసభ్యసంఘం నెలరోజులలో తన నివేదికను సమర్పిస్తుంది. హర్యానా ముఖ్యమంత్రి శ్రీ ఓంప్రకాశ్ చౌతాలా మెహం నుండి శాసనసభకు పోటీచేసిన సంగతి తెలిసినదే.

## చెన్నారెడ్డితోస్పర్ధలు తొలగినట్లే: స్పీకర్

తిరుపతి, మార్చి 7:

ముఖ్యమంత్రి శ్రీ ఎం. చెన్నారెడ్డికి తనకు మధ్యగల అభిప్రాయబేధాలూ, అపార్థాలూ తొలగిపోయాయని రాష్ట్ర శాసనసభ స్పీకర్ శ్రీ పి. రామచంద్రారెడ్డి బుధవారం చెప్పారు.

ముఖ్యమంత్రికి తనకు మధ్య సంపూర్ణ విశ్వాసం, పరస్పర అవగాహన ఉన్నాయని ఆయన ఇక్కడ విలేఖరులతో మాట్లాడుతూ చెప్పారు.

డిసెంబర్‌లో శాసనసభా సమావేశాలలో వీరిరువురి మధ్య విబేధాలు తలెత్తాయి.

ప్రజలకు సంబంధించిన ముఖ్యమైన అంశాలతో రానున్న సమావేశాలు సజావుగా జరుగుతున్నాయన్న ఆశాభావాన్ని ఆయన రానున్న బడ్జెట్ సమావేశాలను ప్రస్తావిస్తూ చెప్పారు.

## ప్రముఖదర్శకుడు హేమాంబరధరరావు మృతి

మద్రాసు, మార్చి 7:

ప్రముఖ సినీదర్శకుడు శ్రీ కె.హేమాంబరధరరావు 7వ తేదీన యిక్కడ స్వర్గస్థులయ్యారు. ఆయన వయసు 57 ఏండ్లు. భార్య ముగ్గురు కుమార్తెలు వున్నారు.

శ్రీ హేమాంబరధరరావు సుమారు 40 చిత్రాలకు దర్శకత్వం వహించారు. శ్రీ ఎన్.టి. రామారావు నటించిన చిత్రం కూడా వాటిలో ఒకటి. ఆయన డాక్టర్ శిశారదను తొలిసారిగా తెలుగు పరిచయం చేశారు. ఎన్.పి. చాలసుప్రఖ్యాతుల్యంకు గాయకుడుగా తొలి అవకాశం యిచ్చారు.

## అపాంగ్ పదవీ స్వీకారం

ఇటానగర్, మార్చి 7:

శ్రీ జిగాంగ్ అపాంగ్ నాయకత్వంలో 9 మంది సభ్యులుగల కాంగ్రెస్ (ఐ) మంత్రివర్గం బుధవారం ఉదయం అరుణాచల్‌ప్రదేశ్‌లో పదవీ ప్రమాణ స్వీకారం చేసింది.

రాజభవన్‌లో గవర్నర్ శ్రీ ఎల్. డి. ప్రధాన్, ముఖ్యమంత్రి, ఆయన మంత్రి మండలి సభ్యులచేత పదవీ ప్రమాణ స్వీకారం చేయించారు.

ఎ.ఐ.సి.సి(ఐ) నాయకులు శ్రీ హితేశ్వర్ సైకియా, శ్రీ సంతోష్ మోహన్‌దేవ్, రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

పార్టీ అధికారులతో చర్చించిన తరువాత మంత్రివర్గాన్ని విస్తరింపజేస్తామని, పదవీ ప్రమాణ స్వీకారంచేసిన అనంతరం శ్రీ అపాంగ్ చెప్పారు.

అరుణాచల్‌ప్రదేశ్ ముఖ్యమంత్రిగా శ్రీ అపాంగ్ పదవి చేపట్టడం ఇది మూడవసారి.

# ఊహాలోకంలో ముఖ్యమంత్రి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, మార్చి 7:

జంటనగరాలకు కృష్ణానదినుంచి నీటిసరఫరాకు లోగడ ప్రారంభించిన పథకాన్ని కొనసాగించాలని, ఆ సమస్యను తిరగదోడరాదని బి.జె.పి. శాసనసభా పక్షం నాయకుడు శ్రీ సి.హెచ్. విద్యాసాగర్‌రావు కోరారు.

ఈ పథకాన్ని మార్చాలని ఎవరూ చెప్పడంకాని అభ్యంతరం తెలపడంకాని చేయలేదని ముఖ్యమంత్రి తానే స్వయంగా ఊహించుకోవడం సమంజసం కాదని గురువారంనాడు విలేఖరులతో మాట్లాడుతూ ఆయన అన్నారు. గత ప్రభుత్వం ఈ విషయంలో నిపుణుల కమిటీని నియమించిందని, అన్నిపక్షాలతో చర్చలు జరిపి నిర్ణయం తీసుకొన్నప్పుడు మళ్లీ ఇంకోసారి కమిటీ వేయడమేమిటని ఆయన అన్నారు.

జంటనగరాలు కృష్ణాబేసిన్‌లో ఉన్నందువల్ల ఆ నీటిని పొందడానికి హక్కువుందని, ముఖ్యమంత్రి ఈ విషయంలో చేస్తున్న ప్రకటనలు లేనిపోని వివాదాలకు ఆస్కారం కల్పిస్తాయని ఆయన చెప్పారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి చెన్నారెడ్డి చేస్తున్న ప్రకటనలు చూస్తుంటే పాతప్రభుత్వం విధానాలను సమూలంగా మార్చడమే తప్ప ప్రజలగురించి, పరిపాలనగురించి ఆలోచిస్తున్నట్టుగా కనబడడంలేదని ఆయన అన్నారు.

నిన్న జరిగిన కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి కలెక్టర్లను హెచ్చరించిన తీరు తమ పరిపాలనావ్యవహారాలను మరింత దిగజార్చేదిగా ఉందని ఆయన ఆరోపించారు. తనకు ఏ మార్పు కావాలో చెప్పకుండా మీకు సమయమిస్తున్నాను మారండి అని ముఖ్యమంత్రి చెప్పడం భావ్యంకాదని ఆయన అన్నారు.

### శాసనసభకార్యదర్శి మార్పుపై అభ్యంతరం

శాసనసభ కార్యదర్శిని ముఖ్యమంత్రి మార్చిన తీరుపట్లకూడా శ్రీ విద్యాసాగర్‌రావు అభ్యంతరం ప్రకటించారు. ప్రస్తుత కార్యదర్శి గడువు ఈ నెల 31వ తేదీవరకు ఉండగా తన సీనియారిటీకి ఉల్లంఘన జరిగిందని శ్రీ కృష్ణమూర్తి అనే మరోఅధికారి ముఖ్యమంత్రికి విజ్ఞాపనపత్రం ఇస్తే దానిని నేరుగా గవర్నర్‌కు పంపి ఆయనను నియమింపజేశారని వివరించారు. నిబంధనల ప్రకారం ఈ నియమకానికి స్పీకర్ శాసనసభ వ్యవహారాల మంత్రికి సిఫార్సు చేస్తే ఆయన ముఖ్యమంత్రిని సంప్రదిస్తారని, అప్పుడు ముఖ్యమంత్రి గవర్నర్‌కు సిఫార్సు చేయాలని ఆయన అన్నారు.

నక్సలైట్ల సమస్య విషయంలో ఈ ప్రభుత్వానికి గతప్రభుత్వానికి మధ్య విభిన్నమైన విధానం ఉందని, రెండు రూపాయల కిలో బియ్యాన్ని రోజూ తిరుతూనే దానిని అమలుచేస్తున్నారని ఆయన చెప్పారు.

పత్రికలలో రోజూ అవినీతి ఆరోపణలు రావడానికి ప్రభుత్వమే కారణమని, ఇటువంటి ఆరోపణలు వస్తే చర్చించి లోకాయుక్తకు నివేదించడానికి తరచు అఖిలపక్షసమావేశం జరపాలని ఆయన కోరారు. యువజన కాంగ్రెస్ కార్యకర్తల కేసులో మాజీస్పీకర్ శ్రీ నారాయణరావుకు సుప్రీంకోర్టు వ్యక్తిగత నోటీసు పంపిందని, ఈ విషయంలో ప్రభుత్వ వైఖరి ఏమిటో స్పష్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## మహంతాపై అవిశ్వాసతీర్మానం

గౌహతి, మార్చి 7:

అస్సాం అసెంబ్లీలో ప్రఫుల్లకుమార్ మహంతా ప్రభుత్వంపై ప్రతిపక్షాలు ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానాన్ని స్పీకర్ శ్రీ పులకేష్ బరువా బుధవారం అనుమతించారు.

నాలుగేళ్ళ కాలపు మహంత ప్రభుత్వంపై కాంగ్రెస్(ఐ), యు.ఎం.ఎఫ్(ఉస్కాని) జబ్బార్ (గ్రూపులురెండూ), యు.టి.ఎస్.ఎల్.ఎఫ్.సి.పి.ఎంలు అవిశ్వాసతీర్మానాన్ని ప్రతిపాదించాయి.

తీర్మానంపై చర్చ జరిగే రోజును, సమయాన్ని తరువాత ప్రకటిస్తామని స్పీకర్ చెప్పారు.

## స్త్రీలకు ఉద్యోగావకాశాలు పెంచేందుకు చర్యలు

న్యూఢిల్లీ, మార్చి 7:

ఎనిమిదవ పంచవర్షప్రణాళికా కాలంలో స్త్రీలకు ఉద్యోగావకాశాలను పెంపొందించడానికి అవసరమైన సూచనలు ఇచ్చేందుకు మంత్రిత్వశాఖ సిబ్బందితో ఒక కమిటీని ఏర్పరచాలని ప్రభుత్వం నిర్ణయించింది.

పేదరికంలో మగ్గుతున్న మహిళలకు ఉద్యోగాలను కల్పించాలనే విషయంపై మంత్రివర్గం బుధవారంనాడు సమావేశమైందని శ్రీమతి శీలా సంతోష్‌మోహన్‌దేవ్ కార్యదర్శి శ్రీమతి మీరాశేత్ తెలియజేశారు.

గ్రామీణాభివృద్ధి పథకాలు పట్టణ ప్రాంతాలలో ప్రత్యేక పథకాల ద్వారా ఈ కార్యక్రమాన్ని అమలుపరుస్తారని శ్రీమతి శేతి అన్నారు.

షెడ్యూల్డు కులాల, తరగతులకు చెందిన స్త్రీలకు కూడా ఈ పథకం సహాయాన్నిందిస్తుంది. దేశంలో మహిళా ఉద్యోగుల శాతం తక్కువగా ఉందని, 1981 జనాభా లెక్కల ప్రకారం 24 కోట్ల 90 లక్షల మంది మహిళలలో 4 కోట్ల 60 లక్షల మంది మహిళలు మాత్రమే ఉద్యోగాలు చేస్తుండగా 2 కోట్ల 69 లక్షలమంది పురుషులలో 1 కోటి 82 లక్షల మంది ఉద్యోగాలు చేస్తున్నారని ఆమె అన్నారు.

## వచ్చేసమావేశాల్లోనే స్త్రీలకు ఉద్యోగాల రిజర్వేషన్ బిల్లు

న్యూఢిల్లీ, మార్చి 7:

వివిధ రంగాలలో మహిళలకు 30 శాతం ఉద్యోగాలను కేటాయించే బిల్లును వచ్చే పార్లమెంటు సమావేశంలో ప్రవేశపెడ్తానని కార్మికశాఖామంత్రి శ్రీ రామ్ విలాస్‌పాశ్వాన్ చెప్పారు.

కేంద్ర సాంఘిక సంక్షేమ బోర్డు ఏర్పాటుతో దేశిన 'మహిళాయోజన' ప్రారంభిస్తూ శ్రీ సంక్షేమం కోసం ప్రభుత్వం ఉద్యోగాలలో 30 శాతం రిజర్వేషన్లను కేటాయించిందని శ్రీ పాశ్వాన్ అన్నారు.

సంఘంలో చెలరేగిన తరగతులను అభివృద్ధిపరచడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన అన్నారు.

## పాట్నా పీఠంపై లల్లూ యాదవ్

పాట్నా, మార్చి 7:

బీహార్ జనతాదళ్ లెజిస్లేచర్‌పార్టీ నాయకునిగా శ్రీ లల్లూ ప్రసాద్ యాదవ్ బుధవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సాయంత్రం 5 గంటల సమయంలో సాదత్ ఆశ్రమంవద్ద బ్రిజ్ కిశోర్‌హాలులో ఈ ఎన్నిక జరిగింది.

పార్లమెంటు సభ్యుడు శ్రీ లల్లూ ప్రసాద్ యాదవ్ పేరును రాష్ట్ర జనతాదళ్ అధ్యక్షుడు రామ్ సుందర్ దాస్ ప్రతిపాదించగా రాష్ట్రపార్లమెంటరీ బోర్డు చైర్మన్ రఘునాథ్ ఝా బలపరిచారు.

# సోవియట్ నీడలో తలదాచుకున్న నజీబ్

ఇస్లామాబాద్, మార్చి 7:

ఆఫ్ఘన్ అధ్యక్షుడు నజీబుల్లా ఒక 'సోవియట్ శిబిరం' లో తలదాచుకున్నట్లు పాకిస్తాన్ రేడియో బుధవారం పేర్కొంది. నదవినుంచి తొలగించిన రక్షణమంత్రి జనరల్ తనయ్ అనుకూలదళాలు ఈ రోజుకూడా ఇంకా తీవ్రస్థాయిలో పోరాటం సాగిస్తున్నాయి.

అభిజ్ఞవర్గాలను ఉటంకిస్తూ ఈ వార్త వివరించిన పాక్ రేడియో నజీబ్ తలదాచుకొన్న కేంద్రం పేరు మాత్రం బయటపెట్టలేదు. ఆఫ్ఘన్ వైమానిక దళ విమానమొకటి బుధవారం తమదేశంలో దిగిందని మాత్రం వివరించింది.

కాబూల్‌లో సైనిక కుట్రకు నేతృత్వం వహించిన రక్షణశాఖామంత్రిని నజీబంగానైనా లేక నిర్దిష్టంగానైనా పట్టి తీసుకురావాలని ఆఫ్ఘన్ సైన్యాన్ని అధ్యక్షుడు ఆదేశించారు.

ఇది ఇలావుండగా అధ్యక్షుడు నజీబ్ ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి ముస్లిం గెరిల్లా నాయకుడు గుల్‌బద్దిన్ హెక్‌మాకియర్‌తో కలసి రక్షణమంత్రి జనరల్ షానవాజ్ తానాయ్ కుట్ర పన్నాడని కాబూల్ రేడియో ప్రకటించింది.

సైనికకుట్ర విఫలమైందని, ఆఫ్ఘన్ సైన్యం పరిస్థితిని అదుపులోకి తెచ్చిందని అయితే, తానాయ్ తప్పించుకున్నాడని ప్రస్తుతం కర్ఫ్యూ అమలులో ఉందని టాస్ పత్రిక తెలియచేస్తోంది.

ఈ కుట్ర సంఘటనలో అనేకమంది వ్యక్తులు చనిపోయారని మరికొంత మంది గాయపడ్డారని ఆఫ్ఘనిస్తాన్ ఐక్యరాజ్యసమితి రాయబారి శ్రీ నూర్ తెలియచేశారు.

పత్రికా సదస్సులో మాట్లాడుతూ శ్రీ నూర్ ఆఫ్ఘనిస్తాన్ అధికారులతో సంప్రదించినపుడు రాజధానిలో ప్రశాంతంగా ఉన్నట్లు చెప్పారని అన్నారు.

ఆఫ్ఘన్ ప్రభుత్వంపై జరిగిన కుట్రను అణచివేసామని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ ఆఫ్ఘన్ రాజధాని నగరంపై రెండవరోజుకూడా వైమానికదళ తిరుగుబాటు పైలట్లు బాంబులు వేశారు.

బుధవారం కాబూల్‌పై బాంబులు వేసినట్లు వార్తలందాయని పాకిస్తాన్‌లోని పాశ్చాత్యదౌత్యవేత్తలు, గెరిల్లా నాయకులు, ఐక్యరాజ్యసమితి అధికారులు తెలిపారు.

విమానాలను పారద్రోలేందుకు పెద్దఎత్తున కాల్పులు జరిగాయనికూడా పేరు వెల్లడించడానికి అంగీకరించని మరొక పాశ్చాత్య దౌత్యవేత్త చెప్పారు.

కరడుగట్టిన కమ్యూనిస్టు అయిన రక్షణశాఖ మంత్రి జనరల్ షానవాజ్ తనాయ్ గతంలో రెండుసార్లు నజీబ్ ప్రభుత్వాన్ని కూల్చి వేసేందుకు కుట్ర జరిపారు. మంగళవారం మూడవ ప్రయత్నం చేశాడు. కొద్ది గంటలలోనే ఉగ్రవాద నాయకుడు గుల్బద్దిన్ హెక్మాత్యార్ సైనిక తిరుగుబాటుకు మద్దతు ప్రకటించాడు.

తిరుగుబాటును అణచివేసినట్లు, తనయికి సహాయపడ్డ సైనికులు లొంగిపోతున్నట్లు కాబూల్ రేడియోలో నజీబ్ సంక్షిప్త ప్రసంగంలో పేర్కొన్నాడు.

# స్టూవర్ట్‌పురంలో ఖాకిబంగారం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, మార్చి 7:

పోలీసుల కుమ్మక్కుతో గుంటూరుజిల్లా స్టూవర్ట్‌పురంలో ఎంతోకాలంగా దొంగబంగారం రవాణా చేస్తున్న ముఠాను పట్టుకోవాలని బి.జె.పి. యువమోర్చా నాయకుడు శ్రీ కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు.

ఈ ముఠాలో కారు డ్రైవర్‌గా పని చేసి బయటకువచ్చిన పోలిశెట్టి వసంతరావును బుధవారం విలేఖరుల సమావేశానికి హాజరుపరిచి అందుకు సంబంధించిన వివరాలను శ్రీ కిషన్‌రెడ్డి తెలిపారు. ఈ ముఠా బంగారాన్ని కాజేసి విక్రయిస్తుందని, ఆ విక్రయించినవారి దగ్గరకు పోలీసులు వెళ్లి వారిని భయపెట్టి బంగారంతోపాటు నగదు అందంతీసుకొని తిరిగి వస్తారని వసంతరావు చెప్పారు.

ఈ ముఠాలో అక్కడెల్లెళ్లు ఉన్నారని, వీరిలో చెల్లెలు మొదట రిజర్వ్‌పోలీసును పెళ్లి చేసుకొందని అతను బంగారం కేసులో సస్పెండ్ అయితే తనదగ్గర కారు ఉన్నందువల్ల రవాణాకు పనికొస్తుందని తనను పెళ్లిచేసుకుందని అతడు చెప్పాడు.

ఎక్కడబడితే పుట్టిందని ఆ తరువాత అక్కడెల్లెళ్లు ఈ ముఠాలో పాలుపంచుకోవడం తనకు విపరీతంగా కొట్టేవారని అతడు తెలిపాడు. అక్క ఇంట్లోనే బంగారం కొంగతనంచేసే వారంటే నాయనమ్మలాగే చెప్పాడు. ఆ ముఠానుంచి సంతర్పణం కింద బయటపడ్డానని, సాక్ష్యాలతోసహా అందరినీ పట్టిస్తానని పోలీసు అధికారులకు చెప్పినా పట్టించలేదని, ఇప్పుడు ముఠాలోనివారు తనను హత్యచేయాలని ప్రయత్నిస్తున్నారని చెప్పాడు. అనేక పార్టీ పత్రికలలో రూపాయి తన ఉనికంతా ప్రచురించినా ఏ పత్రికనుకోవడం లేదని అన్నారు.

## 'బండే' శరణం గచ్ఛామి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, మార్చి 7:

రాష్ట్రంలో పార్టీలు అధికారం మారిన తర్వాత ఎంతో వివాదాస్పదంగా మారిన బుద్ధ విగ్రహం హుస్సేన్‌సాగర్‌లోని జిబ్రాల్టర్ రాక్ మీదే ప్రతిష్ఠించాలని చివరకి ప్రభుత్వం నిర్ణయించింది.

# పోలీస్ క్రీడలకు ఇకపై నిధులు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, మార్చి 7:

పోలీసుశాఖలో క్రీడల అభివృద్ధికోసం ప్రతిఏటా నిర్వహించే స్పోర్ట్సు మీట్స్‌కు నిధులు మంజూరుచేస్తానని రాష్ట్ర ముఖ్యమంత్రి డా.మర్రి చెన్నారెడ్డి అన్నారు.

ఆంధ్రప్రదేశ్ 28వ పోలీసు స్పోర్ట్సు మీట్స్‌కు ముఖ్యమంత్రి ముఖ్య అతిథిగా వచ్చారు.

ఈ సందర్భంగా వివిధ క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు ఆయన బహుమతులు ప్రదానం చేశారు.

వాలిబాల్‌లో ఎ.పి.ఎస్.పి. రెండవ బెటాలియన్ ప్రథమ బహుమతి లభించగా హైదరాబాద్ రేంజికి రెండవ బహుమతి లభించింది. పోలోలో ఎ.పి.ఎస్.పి మొదటి బెటాలియన్‌కు ప్రథమబహుమతి లభించగా సిటి రేంజికి రెండవ బహుమతి లభించింది. బాస్కెట్‌బాల్‌లో గుంటూరు రేంజికి మొదటి బహుమతి లభించగా సిటి రేంజికి రెండవ బహుమతి లభించింది. కబాడీలో ఎ.పి.ఎస్.పి రెండవ బెటాలియన్ మొదటి బహుమతి లభించగా హైదరాబాద్ రేంజికి రెండవ బహుమతి లభించింది.

వ్యక్తిగత చాంపియన్‌షిప్ (పురుషులు) విశాఖపట్నం రేంజి పోలీసు కానిస్టేబుల్ పిసి1078 విజయ్ బిపాల్‌కు లభించగా మ

ఉన్నతస్థాయి పోలీసు అధికారుల సమావేశం సందర్భంగా బుధవారం డి.జి.పి. కార్యాలయ సిబ్బందిని కూడా క్షుణ్ణంగా గుర్తింపు కార్డులు పరిశీలించిన మీదటే ప్రవేశింపనిస్తున్న పోలీసులు

# 'గాలి'లోకలిసినఎర్రచందనం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 7:

మాజీమంత్రి శ్రీ ముద్దు కృష్ణమ నాయుడు, విద్యాశాఖమంత్రిగా గ్రాంట్ ఇన్ ఎయిడ్ మంజూరులో అవినీతికి పాల్పడ్డాడని, అటవీశాఖమంత్రిగా ఎర్ర చందనాన్ని దొంగరవాణా చేశాడని, పి.సి.సి. సంయుక్త కార్యదర్శి, ఎన్. ఎన్.యు.ఐ. రాష్ట్రశాఖ అధ్యక్షుడు శ్రీ పి. సుధాకర్ రెడ్డి ఆరోపించారు.

బుధవారం ఆయన ఇక్కడ పత్రికాప్రతి నిధుల సమావేశంలో మాట్లాడుతూ తన అవినీతి ఎక్కడ బయటపడుతుందోననే భయంతోనే అదేవనిగా కాంగ్రెస్‌పార్టీకి చెందిన నాయకులు, మంత్రులమీద లేనిపోని, సాక్ష్యాధారంలేని ఆరోపణలు గుప్పిస్తున్నాడని అన్నారు.

తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో తాండూరులోని సి.సి.ఐ. కంపెనీకి కోటి ఎనభై లక్షలు రూపాయల పెనాల్టీని రద్దుచేసి విద్యుత్‌ను సరఫరాచేశారని, ఆ విషయంనుంచి ప్రజల దృష్టిని మళ్ళిం చడానికే కేసోరాం సిమెంట్ కంపెనీ విషయంలో రాష్ట్రవిద్యుత్ శాఖ మంత్రి శ్రీ కె. రోశయ్యను రాజీనామా కోరు తున్నారని ఆయన ఆరోపించారు.

తాను కేశోరాం సిమెంట్ కంపెనీ యాజమాన్యంతో ఏమాత్రం కుమ్మక్కై విద్యుత్‌ను అక్రమంగా సరఫరాచేస్తు న్నట్లు ప్రతిపక్షాలదగ్గర సాక్ష్యమున్న లోకాయుక్తకు నివేదించవచ్చని శ్రీ రోశయ్య చెప్పినా వినకుండా మరిమరీ ఆరోపణలు చేయడం హాస్యాస్పదం అని ఆయన అన్నారు.

శ్రీ గాలి ముద్దు కృష్ణమనాయుడుకు 'గాలి' ప్రకటనలు చేయడం అలవాటు యిందని, దాన్ని మానుకోవాలని ఆయన సూచించారు.

శ్రీ ముద్దుకృష్ణమనాయుడు కుంభకో ణాలమీద వెంటనే ప్రభుత్వం న్యాయవి చారణ జరిపించాలని, తమదగ్గరవున్న సాక్ష్యాలను న్యాయవిచారణ సంఘం ముందు చూపించగలనని ఆయన పేర్కొన్నారు.

తమప్రభుత్వహయాంలో శాంతిభద్ర తలు పూర్తిగా క్షీణించాయని ప్రతి పక్ష పార్టీలు పదేపదే విమర్శించడం మొగుడ్లకొట్టి మొగసాలకు ఎక్కినట్లుం దని ఆయన విమర్శించారు.

వరంగల్ జిల్లాలోని శిరిపురం తాండాకు చెందిన తమపార్టీ నాయకుడు శ్రీ గడ్డి నాగయ్యను తెలుగుదేశం పార్టీ వారు హత్యచేయాలని తీవ్రంగా కొట్టారని ఆయనను ట్రాక్టర్‌మీద ఆస్పత్రికి తరలి స్తున్న శ్రీ ఉమామహేశ్వరశాస్త్రి, శ్రీ యాదగిరిలను దారుణంగా హత్యచేశారని ఆయన ఆరోపించారు.

కృష్ణాజిల్లాలోని వుయ్యూరులో తెలుగు దేశం పార్టీకి చెందిన శాసనసభ్యులు శ్రీ దేవినేని నెహ్రూ ఆయన బృందం మారణాయుధాలతో విధ్వంసకాండ సృష్టించారని ఆయన అన్నారు.

కడపలో గతనెల తమకార్యకర్త శ్రీ రామశేఖర్‌రెడ్డిని సి.పి.ఐ కార్యకర్తలు హత్యచేశారని, ఇప్పన్నీ మర్చిపోయి కాంగ్రెస్ హయాంలో శాంతిభద్రతలు లోపించాయని ప్రతిపక్షాలు విమర్శించడం సిగ్గుచేటని ఆయన అన్నారు.

అవినీతికి మారుపేరయిన శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు రానున్న శాసన సభ సమావేశాల్లో కాంగ్రెస్‌పార్టీ అవినీతి రాజకీయాల్ని ఎండగడతామని ప్రకటిం చడం అత్యంత హాస్యాస్పదమని ఆయన విమర్శించారు.

శ్రీ సుధాకర్ రెడ్డితోపాటు ఇంకా ఈ సమావేశంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ కె. విజ యకుమార్, ఎన్.ఎస్.యు.ఐ. నాయ కులు శ్రీ రాకేష్ జైస్వాల్, శ్రీ బి. యాడంరావు, శ్రీ హరిహరరాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుశాఖలోత్వరలో 7వేలఉద్యోగాలభర్తీ

(1వ పేజీ తరువాయి)

ఆయన ప్రస్తావిస్తూ అహింస అంటే లొంగిపోవడంకాదని అన్నారు.

కొన్ని పరిస్థితులను ప్రజా అభిప్రాయం ద్వారానే చక్కదిద్దాలని అవి పోలీసు విభాగంద్వారా సాధ్యంకాదని ఆయన అన్నారు.

గిరిజన ప్రాంతాలలో సమస్యలను పరి ష్కరించడానికి జిల్లా స్థాయిలో సమగ్ర పథకాన్ని రూపొందించాలని ఆయన పోలీసు అధికారులను కోరారు.

ప్రభుత్వ విధానంలో మార్పు అంటే మౌనంగా కూర్చోవడంకాదని ప్రభుత్వం ఒక విధానం, పద్ధతిలో మాత్రమే వ్యవ హరిస్తున్నదని దీనిని బలహీనత అనడం సబబుకాదని ఆయన అన్నారు.

రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితిని గూర్చి ఆయన ప్రస్తావిస్తూ పరిస్థితి చాలా వరకు మెరుగు పడిందని ఈ విషయాన్ని తాను ప్రజల దృష్టికి తీసు కువస్తానని ఆయన అన్నారు.

శాంతి భద్రతల పరిస్థితిని పరిరక్షిం చడంలో పోలీసులు ఏమి చేస్తున్నాది ప్రజలకు తెలియచెప్పాలని తమపై వచ్చే ఆరోపణలకు సమాధానం చెప్పే విధంగా ఉండాలని ఆయన అన్నారు.

ట్రాఫిక్ సమస్యలను గూర్చి ఆయన ప్రస్తావిస్తూ ప్రజలలో క్రమశిక్షణ భారాన్ని పోలీసులు పెంపొందించడానికి కృషి చేయాలని ఆయన కోరారు.

జిల్లా కలెక్టర్లు, జిల్లా పోలీసు సూపరిం టెండెంట్ల మధ్య సమన్వయం పెంపొం దించడానికి కృషి చేయాలని ఆయన అన్నారు.

తొలుత పోలీసు డైరక్టర్ జనరల్ శ్రీ సుశీల్‌కుమార్ స్వాగతం పలు కుతూ రాష్ట్రంలో పోలీసుపాలనా తీరు తెన్నులను వివరించారు.

మతసామరస్యాన్ని పెంపొందించడంలో శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు గణనీయమైన పాత్రవహిస్తున్నారని అన్నారు.

దారిదోపిడీలు, దోపిడీలు [illegible] లంగా జరుగుతున్నప్పటికీ [illegible] సగొవగ డంలో అధునికపద్ధతు[illegible] అవలంభించి నేరాలను నివారిస్తు[illegible] మని ఆయన అన్నారు.

### బాలల చిత్రలేఖనం ప్రదర్శన

హైదరాబాదు, మార్చి 7:

ఆర్ట్‌గ్యాలరీ స్కూల్ ఫైన్ ఆర్ట్స్, ఆవరణలో ఏర్పాటు చేసిన వర్ణ చిత్రాల ప్రదర్శనకు సాంస్కృతిక వ్యాపార శాఖ డైరెక్టరు సి.వి. నర సింహారెడ్డి ప్రారంభం చేశారు. పిల్లల చిత్రలేఖన కృషికి ప్రోత్సాహం యిస్తున్న గోల్కొండ కేంద్రీయవిద్యాలయాన్ని అభి నందించారు.

ఈ విద్యాలయం విద్యార్థులు 15 సార్లు సోవియట్‌భూమి, నెహ్రూ అవా ర్డులు సాధించారు. రష్యా సందర్శించిన చ్చారు. మాస్టర్ రవికిరణ్, పి. శ్రీని వాస్, శైలేష్ కరణ్, రూపేష్‌కుమార్ చిత్రాలు ఈ ప్రదర్శనలో ఉంచారు. ప్రిన్సిపాలు శ్రీ దశరథరెడ్డి ప్రసంగిస్తూ ఆర్ట్‌గ్యాలరీ భవనం నిర్మాణం అవసరమని చెప్పారు. శ్రీ జె.వి. రాజు అధ్యక్షత వహించారు. శ్రీ బి.ఎ. రెడ్డి కృషిని మెచ్చుకున్నారు. శ్రీ ప్రభాకరరాజు స్వాగతం చెప్పారు. శ్రీ అన్నయ్య ధన్యవాదాలర్పించారు.

# చెన్నా చేస్తున్నవన్నీ తప్పులే!

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 7:

రాష్ట్రంలో అధికార వికేంద్రీకరణ కోసం ఏర్పాటు చేసిన మండలాలను రద్దు చేసి తాలూకా వ్యవస్థను తిరిగి ప్రవేశపెడ తామనే ఆలోచన ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదని రాష్ట్ర ముఖ్యమంత్రి డా. మర్రి చెన్నారెడ్డి జిల్లా కలెక్టర్ల సమావే శంలో ప్రకటించడం పట్ల తెలుగుదేశం పార్టికి చెందిన ఏడుగురు నాయకులు తీవ్రంగా విమరిశించారు.

బుధవారం ఉదయం తెలుగుదేశం లెజి స్లేచర్ పార్టి కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా ప్రతినిధుల సమావే శంలో తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్య దర్శి శ్రీ పూసపాటి అశోకగజపతి రాజు, మాజీ మంత్రులు సర్వశ్రీ ఎలిమి నేటి మాధవరెడ్డి, గాలి ముద్దుకృష్ణమనా యుడు, రాంచంద్రయ్య, రాజేశంగౌడ్, ఎనమల రామకృష్ణుడు మాజీ శాసనస భ్యులు శ్రీ సత్యనారాయణ మాట్లా డుతూ తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో అధికారంలో ఉన్న సమయంలో ప్రజాసం క్షేమానికి ప్రవేశపెట్టిన పథకాలన్నింటిని కాంగ్రెస్ ప్రభుత్వం ఒక పథకం ప్రకారం రద్దు చేస్తున్నదని ఈ విషయంలో రాష్ట్ర ప్రజలే సరైన తీర్పు చెబుతారని వారు స్పష్టం చేశారు. తాలూకా వ్యవస్థ తిరిగి ఏర్పాటు చేస్తే రాష్ట్రప్రజలకు, ముఖ్యంగా గ్రామాలలో నివసించే ప్రజ లకు తీవ్ర ఇబ్బంది ఎదురు అవుతుందని వారు చెప్పారు.

కొన్ని మండలాలనుకలపి తాలూకా లను, కొన్ని తాలూకాలను కలిపి రెవిన్యూ డివిజన్లను ఏర్పాటుచేసే ప్రతి పాదనను ప్రభుత్వం తక్షణమే ఉపసంహ రించుకోవాలనివారు డిమాండ్ చేశారు. తాలూకాల వ్యవస్థవల్ల అధికార వికేంద్రీ కరణ జరుగుతుందని ముఖ్యమంత్రి ప్రక టించడం పట్ల వారు తీవ్ర అభ్యంతరం తెలిపారు.

ముఖ్యమంత్రి డా. చెన్నారెడ్డి పొంత నలేని ప్రకటనలు చేస్తూ రాష్ట్ర ప్రజలను తికమక పెడుతున్నారని, తాలూకా వ్యవ స్థను ప్రవేశపెట్టి మండలాలలో పనిచేసే ఉద్యోగాలను తగ్గించడానికి ముఖ్యమంత్రి ప్రయత్నిస్తున్నాడని వారు ఆరోపించారు. ఒకవైపు తెలుగుదేశం ప్రభుత్వం నిరు ద్యోగ సమస్యను తీర్చలేదని విమర్శిస్తున్న ముఖ్యమంత్రి ఇలాంటి చర్యలకు పాల్ప డడం సిగ్గుచేటని వారు విమర్శించారు.

### 'సబ్సిడీ బియ్యం'

తెలుగుదేశం ప్రభుత్వం బలహీన వర్గాల కోసం ప్రవేశ పెట్టిన రెండురూపాయ లకే కిలో బియ్యం పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసేందుకు ప్రయత్ని స్తున్నదని వారు ఆరోపించారు. ఈ పథకం అమలులో అనేక లోటుపాట్లున్న విషయం వాస్తవమేనని, ఈ కార ణాన్ని ఆసరాగా తీసుకోని ఈ పథకాన్ని రద్దు చేసేందుకు ప్రయత్నిస్తే ప్రతిఘ టించాల్సి వస్తుందని వారు చెప్పారు. ఈ పథకాల అమలులో జరుగుతున్న అక్రమాల నిరోధానికి సంబంధిత అధికా రులు ప్రభుత్వానికి సూచనలు చెయ్యా లని వారు చెప్పారు. తూర్పు గోదా వరి జిల్లాలో రోజూ కూలి పనిచేసే బార్యభర్తలు నెలకు పన్నెండువందలురూ పాయలు సంపాదిస్తున్నమాట వాస్తవం కాదని మాజీ మంత్రి శ్రీ వై. రామ కృష్ణుడు అన్నారు. తూర్పు గోదావరి జిల్లాలో 1/3 శాతం భూమి మాత్రమే పంటలు బాగా పండుతాయని, అలా గని ఈ ప్రాంతంలోని బలహీన వర్గా లకు ఆకుపచ్చ రేషన్‌కార్డులు రద్దుచేస్తే ఊరుకోమని ఆయన హెచ్చరించారు. బోగస్ కార్డుల నెపంతో ప్రభుత్వం సబ్సిడీ బియ్యం పథకాన్ని రద్దు చేసేం దుకు ప్రయత్నిస్తున్నదని ఆయన ఆరో పించారు. రాష్ట్రంలో కొంతమంది డీలర్ల దగ్గర బోగస్ రేషన్ కార్డులుం టాయేగానీ, అందరివీ బోగస్ కార్డులు కావని ఆయన అన్నారు. సబ్సిడీ బియ్యం సరఫరా చేస్తున్నందువల్ల రాష్ట్ర ప్రభు త్వానికి వ్యయభారం పెరిగిందని ముఖ్య మంత్రి అనడంవల్లవారు తీవ్ర అభ్యం తరం చెప్పారు. తమ ప్రభుత్వం ప్రవే శపెట్టిన సబ్సిడీ బియ్యంపేరుచెప్పుకొని కోట్లు సంపాదించిన కాంగ్రెస్ పార్టీ ఆ పథకాన్ని రద్దుచేయడానికి పూనుకోవడం శోచనీయమని వారు అన్నారు.

సబ్సిడీ బియ్యం కోటాను తగ్గించి వాటిస్థానే గోధుమలు సరఫరా చేస్తా మని ముఖ్యమంత్రి ప్రకటించడంపట్ల వారు తీవ్రంగా విమర్శించారు. ఏదో విధంగా ఈ పథకానికి స్వస్తి చెప్పడానికి ముఖ్యమంత్రి నానాయా తన పడుతున్నారని వారు విమర్శిం చారు. గ్రామీణ పాలనా వ్యవ స్థలో తమ ప్రభుత్వం ముందుచూపు లేని మార్పులను తీసుకువచ్చిందని ముఖ్య మంత్రి అనడం పట్ల వారు తీవ్రంగా విమర్శించారు. గ్రామ ప్రాంతప్రజలు గోధుమలు తినరని ప్రస్తుతం ప్రజలకు పంపిణీ చేస్తున్న గోధుమలే అమ్మకం కాక పోవడంవల్ల అవిపుచ్చిపోతున్నాయని అన్నారు. తెలుగుదేశం అధినేత రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి గ్రామాధికార వ్యవ స్థను రద్దుచేసినప్పుడు ఆ ఘుఖ్యమంత్రి డా. చెన్నారెడ్డి, అప్పటి కేంద్ర మంత్రి శ్రీ జలగం వెంగళరావూ అభినందించిన విషయం వారు గుర్తుచేశారు. గ్రామా ధికార వ్యవస్థ రద్దువల్ల రాష్ట్రంలో ప్యూడల్ వ్యవస్థ అంతమైందని అభి నందించిన ముఖ్యమంత్రి ఈ వ్యవస్థను పునరుద్ధరిస్తామని అనడం శోచనీయమని వారు అన్నారు.

## న్యూస్‌ప్రింట్ నిబంధనలు సడలించాలి

న్యూఢిల్లీ, మార్చి 7:

న్యూస్ ప్రింట్ కేటాయింపుపై 1990-91 సంత్సరానికి ప్రణాళిక తయారుకు సంబంధించిన వివరాలను న్యూస్‌ప్రింట్ సలహాసంఘం, సమా చార ప్రసారాల శాఖ మంత్రి శ్రీ పి. ఉపేంద్ర అధ్యక్షత సమావేశమయి చర్చించింది.

న్యూస్ ప్రింట్ దిగుమతికి సంబం ధించి కంట్రోలు నిబంధనలు తగ్గించే విషయాన్నికూడా సంఘం చర్చించింది. మధ్య, చిన్న తరహా వార్తాపత్రికలకు అను కూలంగా ఉండే అంశాలను కూడా చర్చించారు.

దేశంలో తమకిష్టమైన మిల్లు నుండి న్యూస్‌ప్రింట్ కొని స్వేచ్ఛామార్కె ట్‌కు అవకాశం ఇచ్చే పరిస్థితులను కల్పించి రవాణా చార్జీలను తగ్గించా లని సూచించారు. ప్రతి వార్తాపత్రికకు 300 మెట్రిక్ టన్నులు దిగుమతయిన న్యూస్ ప్రింట్ ఇవ్వాలని సూచన వచ్చింది.

పార్లమెంటు సభ్యులు, వార్తాపత్రికా సంస్థల ప్రతినిధులు, పాత్రికేయుల సంఘాల ప్రతినిధులు ఇందులో పాల్గొ న్నారు.

## గోతులు తవ్వకండి వాటిలోనేపడతారు

సియోల్, మార్చి 7:

ఉత్తర-దక్షిణ కొరియా సరిహద్దుల్లో సొరంగాలు త్రవ్వాలని ప్రయత్నించడం ఆత్మహత్యా సదృశం కాగలదని దక్షిణ కొరియా అధ్యక్షుడు రోహ్‌తేవూ ఉత్తర కొరియాను హెచ్చరించారు. ఇటువంటి జాతివ్యతిరేక కార్యకలాపాలు కొనసాగిస్తే తమనుతాను నాశనం చేసుకోవడమే కాగ లదని ఆయన అన్నారు.

కొరియాసైనిక అకాడమీ శిక్షణా తర గతిలో ఆయన ప్రసంగిస్తూ రోహ్, సరిహ ద్దులో రహస్య సొరంగం వారి నిరాశను సైనిక వర్యలతో వ్యక్తం చేసే ప్రయ త్నంగా అభివర్ణించారు.

ఉత్తర కొరియా సైనిక కార్యకలాపా లను ఎదుర్కొనేందుకు దక్షిణ కొరియా అమెరికాతో స్నేహం కొనసాగించాలని ఆయన అన్నారు.

## సి.ఆర్.పి.బృందంపై ఉగ్రవాదుల దాడి

చండీగఢ్, మార్చి 7:

పంజాబ్‌లో గతరాత్రి ఒక వ్యక్తి ఉగ్ర వాదులకు బలయ్యాడు. సి.ఆర్.పి.ఎఫ్ గస్తీ దళంపై ఉగ్రవాదులు పొంచివుండి దాడిజరిపారు. రక్షకదళాలు నలుగురు ఉగ్రవాదులను అరెస్టు చేశారు.

కపుర్తాలా జిల్లాలోని షింగారాసింగ్ తన స్వగ్రామమైన సరూప్‌వాల్‌కు తిరిగి వస్తుండగా ఉగ్రవాదులు కాల్చి చంపారు. సింగ్ ఈ మధ్యనే బెయిల్‌పై విడుద లయ్యాడు.

లూధియానా జిల్లాలో ఉగ్రవాదులు పొంచివుండి సి.ఆర్.పి.ఎఫ్ గస్తీ దళంపై దాడిజరిపారు. అయితే ఈ సంఘట నలో ఎవరూ గాయపడలేదు.

ముగ్గురు ఉగ్రవాదులను అమృతసర్ పోలీసులు అరెస్టుచేసి వారివద్ద నుండి 303 తుపాకిని, మరికొన్ని తూటాలను స్వాధీనపరచుకున్నారు. మరొక సంఘ టనలో తరన్‌తరన్ జిల్లా పోలీసులు ఒక ఉగ్రవాదని అరెస్టుచేసి అతని వద్దనుండి ఒక తుపాకిని స్వాధీనపరచుకొన్నారు.

## ఉన్నికృష్ణన్ విదేశీపర్యటన

న్యూఢిల్లీ, మార్చి 7:

పదిహేనురోజుల విదేశీపర్యటనకు కేంద్ర రవాణాశాఖమంత్రి శ్రీ కె.పి.ఉన్నికృ ష్ణన్ గురువారంనాడు లండన్ బయ లుదేరి వెళ్లారు.

• చిలీ, బ్రెజిల్‌లలో కొత్త ప్రభుత్వాల ప్రమాణస్వీకారోత్సవాలకు, కాశ్మీర్‌పై భారతదేశ విధానాన్ని ఐక్యరాజ్యసమితికి వివరించడానికి ప్రధానమంత్రి ప్రతినిధిగా శ్రీ కృష్ణన్ వ్యవహరిస్తున్నారు.

శాంటియాగోలో నూతన ప్రజాప్ర భుత్వ ఏర్పాటుకు హాజరయ్యేందుకు శ్రీ ఉన్నికృష్ణన్ మార్చి 14న లండన్ నుండి శాంటియాగో చేరుకుంటారు.

తరువాత శ్రీ ఉన్నికృష్ణన్ నూతన అధ్యక్షుని పదవీ స్వీకార మహోత్సవాని కేగాను మార్చి 16న బ్రెజిల్ చేరుకుం టారు.

# రాజ్యసభకు మహంతా?

గౌహతి, మార్చి 7:

అస్సాం ముఖ్యమంత్రి శ్రీ ప్రఫుల్ల కుమార్ మహంతా రాజ్యసభకు వెడ తారా? పరిస్థితి అలాగే వుందని అస్సాం గణపరిషత్ ప్రముఖ నాయకుడు ఒకరు చెప్పారు.

ఈ నెలలో జరగనున్న రాజ్యసభ ఎన్ని కలలో అస్సాం గణపరిషత్ ఇద్దరు సభ్యు లను సునాయాసంగా ఎండిక చేసుకో గలదు. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వంలో న్యాయశాఖ మంత్రిగా వున్న ఎ.జి.పి సభ్యుడు శ్రీ దినేష్‌గోస్వామి పార్ల మెంటు సభ్యులుకారు. ఆయన ఒక్కరే కేంద్రంలో ఎ.జి.పి ప్రతినిధి. ఆయన రాజ్యసభకు ఎన్నికకావడం మినహా గత్యం తరంలేదు. అందువల్ల రాష్ట్ర శాసనస భనుండి అస్సాం గణపరిషత్ (ఎ.జి.పి) రాజ్యసభకు ఎన్నుకునే ఇద్దరిలో శ్రీ దినేష్‌గోస్వామి ఒకరని ముఖ్యమంత్రి శ్రీ మహంతా కూడా స్పష్టం చేశారు. అయితే రెండవసభ్యుడు ఎవరనే విష యాన్ని బయటపెట్టడానికి ఆయన నిరాకరించారు.

పార్టీలోను, రాష్ట్రంలోను ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా పార్టీ అధ్య క్షపదవిని తాను వుంచుకొని, రాష్ట్ర నాయకత్వాన్ని అందరికీ ఆమోదయో గ్యమైన వ్యక్తికి ఒప్పగించాలని శ్రీ మహంతా యోచిస్తున్నారని పార్టీ నాయకుడొకరు వెల్లడించారు.

1988 అక్టోబర్‌లో మంత్రివర్గ పున ర్వ్యవస్థీకరణం జరిగిననాటినుండే పలువురు ఎ.జి.పి శాసనసభ్యులు, మంత్రులు శ్రీ మహంతాపై నిప్పులు కురిపిస్తూ రాష్ట్ర నాయకత్వం మారాలని డిమాండ్ చేస్తు న్నారు. రాష్ట్రంలో దిగజారుతున్న

శాంతిభద్రతల దృష్ట్యా ఏప్రిల్, మే నెలల్లో రాష్ట్రంలో రాష్ట్రపతిపాలన విధించే సూచనలు లేకపోలేదని ఒక శాస నసభ్యుడు అన్నారు.

రాజ్యసభకు శ్రీ మహంతా ఎన్నిక జరిగాకే రాష్ట్రంలో రాష్ట్రపతిపాలన విధించే అవకాశం వుందనిఅయనఅన్నారు. జనతాదళ్‌లోని ఉన్నతస్థాయి నేతలతో శ్రీ మహంతాకు వున్న అత్యంత సన్ని హిత సంబంధాల కారణంగా ఈ ఊహాగా నాలు సాగుతున్నాయి.

రాష్ట్రంలో శాసనసభ ఎన్నికలు పై సంవత్సరం ఫిబ్రవరి, మార్చివరకు జరిగే అవకాశంలేదు. ఈలోగా ఆరోపణలు బురదనుండి తప్పించుకొని కొంతకాలం రాజ్యసభ సభ్యునిగా వుండి "స్వచ్ఛ మైన" ప్రతిష్ఠతో తిరిగివచ్చి రాష్ట్ర నాయకత్వాన్ని స్వీకరించవచ్చునని మహంతా యోచిస్తున్నట్లు ఆ శాసనసభ్యుడు చెప్పారు.

126 మంది సభ్యులుకల అస్సాం అసెంబ్లీలో 5 స్థానాలు ఖాళీగా వున్నాయి. వీటిలో సభ్యుల మృతివల్ల 3 ఖాళీలు ఏర్పడ్డాయి. మరో ఇద్దరు ఎ.జి.పి సభ్యు లను పార్టీనుండి బహిష్కరించడంతో ఎ.జి.పి బలం తగ్గింది. 1988 జూన్‌లో రాజ్యసభ ఎన్నికల్లో రెండు స్థానాలకు కాంగ్రెస్(ఎస్)కోసం ఎ.జి.పి ఒక అభ్య ర్థిని ఉపసంహరించుకొంది. అప్పుడు కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ హితేశ్వరసైకియా ఎన్నికకాకుండా చూడడానికి కాంగ్రెస్(ఎస్)కు ఎ.జి.పి మద్దతు ఇచ్చింది. అయితే ఈసారి రాజ్యసభ ఎన్నికల్లో మరో కాంగ్రెసేతర అభ్యర్థికోసం ఎ.జి.పి రెండవస్థానాన్ని త్యాగం చేసే స్థితిలో లేదు. ఇప్పుడు రెండు స్థానాలు ఎ.జి. పికే కావాలి. వాటిలో ఒకటి శ్రీ దినేష్ గోస్వామికాగా రెండవది.....శ్రీ మహం తాకే?

## జంటనగరాలలో సినిమాలు

### తెలుగు

ఇదేంపెళ్లాంబాబోయ్ - వెంకటేశ, మీరా, సురేష్, రామచంద్ర, కోణార్క, సత్యం, గీత(రామచంద్రాపురం)
రౌడీమొగుడు - దీపక్, శోభన, మీరాడీలక్స్, రాజధాని
గూండాలపేట - సప్తగిరి, మనోహర్, శీష్‌మహల్
ఆహుతి - అంజలి, వెంకటాద్రి, ద్వారకామాయి
పాతాళభైరవి - ఓడియన్
మరణమృదంగం - శ్రీరమణ
మాఇంటి కృష్ణుడు - శ్రీకృష్ణచిత్ర మందిర్ (ఉప్పల్)
చెవిలోపువ్వు - శాంతి, రాజేశ్వర్
మంచుపల్లకి - సంధ్య 70
అలజడి - సంధ్య35, మేనక, సుష్మ
వింతఅనుభవం - శ్రీనివాస
రంభరాంబాబు[illegible] - సుదర్శన్35, [illegible]ప్యాషి(పనత్‌నగర్)
అల్లూరిసీతారామరాజు - రాఘవేంద్ర
విజేతలు - తారకరామ, శ్రీనివాస (రామచంద్రాపురం)
పోలీసుభార్య - సుభాషి
చాణక్యశపథం - నవరంగ్, సంపూర్ణ
రావుగారింట్లో రౌడీ - నర్తకి
భారతనారి - రాధిక
ఇంద్రుడుచంద్రుడు - శ్రీనివాస (ఉప్పల్)
శివ - దేవి70
అయ్యప్పస్వామిమహాత్మ్యం - అప్సర
బుల్లెమ్మబుల్లోడు - జ్యోతి (రామచంద్రాపురం)
జడ్జిమెంట్ - షాడియేటర్, వెంకటేశ్వర (పటాన్‌చెరు)
సాక్షి - శ్రీలక్ష్మి
గురుశిష్యులు - రామ్
గజదొంగ - విజయలక్ష్మి

### హిందీ

బహారాణి - సప్న, ప్రశాంత్, సూరజ్, రామా
ప్యార్‌కాకర్జ్ - రామకృష్ణ35, మంజు, సుదర్శన్70, షమా, యాదగిరి, అంబా
షాందార్ - జమ్మచ్, నటరాజ్, శ్యామ్, తిరుమల, రాజాడీలక్స్, వెంకటరమణ, విమల్, మిలన్
అగ్నిపథ్ - మహేశ్వరి
మజ్‌బూర్ - ప్రతాప్
బాప్‌నంబరీబేటాదస్‌నంబరీ - లత, శ్రీదేవి
మైనేప్యార్‌కియా - రామకృష్ణ70, అజంతా, గోకుల్
లావారిస్ - [illegible]
నాందినీ - పరమేశ్వరి
సత్యంశివంసుందరం - దిల్‌షాద్
మహాసంగ్రామ - అల్కా
వార్దత్ - ప్యాలెస్
ముద్దత్ - పద్మావతి

### ఇంగ్లీషు

ఎస్.ఎ.ఎస్.టెర్మినేటర్ - షాలిమార్, లాంబా, కమల్
ఈవిల్ సెన్సెస్ - కుమార్ 70, ఆనంద్
డెపార్ట్ - సంగీత్70, సూర్య70
ఫర్‌బిడెన్(డబ్స్) - స్కైలైన్
డెవిల్ ఇన్ దిఫ్లెష్ - రాజ్యలక్ష్మి(ఉప్పల్)
ప్రాజెక్ట్ "ఎ" - శివ
లివ్ అండ్ లెట్ డై - అమరావతి
సెవెన్‌గోల్డెన్ మెన్ స్ట్రెయిక్ - ఎగెన్ - స్ట్రెర్లింగ్
ఎటెల్ ఆఫ్‌లవ్ - సూర్య35

### మలయాళం

గుహ - లైట్‌హౌస్

### ఉదయంఆటలు

#### తెలుగు

మాఇంటికృష్ణుడు - రామవేంద్ర
మీఇంటికథ - దీపక్, రాజేశ్వర్
గూండాలపేట - వెంకటాద్రి,శ్రీదేవి
చెవిలోపువ్వు - సంధ్య35, అమరావతి
ఇదేంపెళ్ళాంబాబోయ్-సంధ్య70,మంజు
ఆహుతి - సుదర్శన్ 35
విజేతలు - సుభాష్, మనోహర్, మేనక
నేటిచరిత్ర - దేవి70
పోలీస్‌భార్య - తారకరామ,అంజలి, మీరాడీలక్స్, ద్వారకామయి,కోణార్క్
దొంగ - విజయలక్ష్మి
[illegible]బాబు - మహేశ్వర్,నటరాజ్
రౌడీమొగుడు - సుదర్శన్70,ప్రశాంత్
ఇంద్రుడుచంద్రుడు-శాంతి,రామకృష్ణ35
భారతనారి - రామచంద్ర
ఉమాచండీగౌరీశంకరుల కథ - వెంకటేశ
శివ - వెంకటరమణ
వింత అనుభవం - సప్తగిరి
సింధూరపువ్వు - తిరుమల
ప్రేమసాగరం - మీర్జా,విమల్
బంగారుచిలుక - ఓడియన్
రక్తసింధూరం - రాజధాని
నేనే యముడ్ని - సురేష్
సీతా కళ్యాణం - శ్రీనివాస
జాలకటక - నవరంగ్


ఆంధ్రపత్రిక వారపత్రిక

ఉగాది సంచిక

వెలుగులు కొన్ని

కాలం అలాగే వుంది గడియారాలెన్నో మారేయి!- (బొమ్మల వ్యాసం)

మీ 'ప్రమోద' యోగ బలం! (సంవత్సర ఫలాలు)

డిడీర్ ఉగాది పచ్చడి!

మీ మందు చీటీ మీరే చదవగలరా? (ప్రత్యేక ఫీచర్)

డ్రీమ్ గర్ల్ "డ్రీమ్" నెరవేరిందా? (సచిత్ర వ్యాసం)

మజహర్ ఖాన్ ప్రసవ వేదన!

'టానా' కథల పోటీ ఫలితాలు!

డ్రగ్స్! డ్రగ్స్! డ్రగ్స్!

(క్రీడారంగం : స్వర్ణం చేజారిన కథ)

జెట్ స్పీడ్ సీరియల్

సూపర్ "హిట్ లిస్ట్!" ప్రారంభం!

ఇంకా ఎన్నెన్నో కొత్త విశేషాలు!


## ప్రసారభారతిపై పుణేలో సదస్సు

పూణే, మార్చి 7:

ఆకాశవాణి, దూరదర్శన్‌లకు స్వతంత్ర ప్రతిపత్తిని కల్పించే "ప్రసార భారతి బిల్"పై జాతీయస్థాయి సదస్సులో భాగంగా ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మాస్ కమ్యూనికేషన్ (ఐ.ఐ.ఎమ్.సి), పూనే విశ్వవిద్యాలయాలు, కమ్యూనికే షన్ జర్నలిజమ్ సంస్థ కలిసి ఒక రోజు సదస్సును గురువారంనాడు నిర్వహిస్తు న్నారు

దేశం మొత్తం మీద మరో 13 చోట్ల ఈ సదస్సులు నిర్వహి స్తారని కూడా వారు తెలియజేశారు.

## అబిడ్స్‌లో 'వస్త్రాపహరణం'

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 7:

గ్రామీణప్రాంతం నుంచి పెద్ద మొత్తంలో బట్టలు కొనుక్కోవడానికి నగరానికి వచ్చిన శ్రీ వి.మోహన్‌గాంధీ అనే బట్టల వ్యాపారస్తునికి కళ్ళుగప్పి చేతిసం చినికోసి అందులోవున్న రూ. 58 వేల నగదును దొంగలు కొట్టేశారు.

నగర బస్‌స్టేషన్‌లో జిల్లా బస్సు దిగి రూట్ నెంబర్ 7 బస్సులో ఆ వ్యాపారి ప్రయాణించి అబిడ్స్‌లో దిగారు. అయితే ఆయనను ఎక్కడనుంచో అనుసరించి ఒక్కరి దొంగలు తెలివిగా డబ్బులు కాజేశారు.

ఈ కేసును అబిడ్స్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

### చోరీ:

నగరంలోని తూర్పు మారెడ్‌పల్లి ప్రాంతంలో నివశిస్తున్న శ్రీ మానిష్ తాటియా ఇంట్లో దొంగలుపడి వి.సి. ఆర్, వెండిసామాను, బట్టలు తదితర విలువైన సామాను దొంగిలించారు.

ఈ కేసును తుకారంగేటు పోలీసులు దర్యాప్తు చేస్తున్నార

# బి.జె.పి. లేకుంటే నేబీహార్ దళ్ ప్రభుత్వానికి మద్దతు

న్యూఢిల్లీ, మార్చి 7: బి.జె.పి. లేకుండా బీహార్‌లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో జనతాపార్టీ దళ్‌కు మద్దతు నిచ్చేందుకు జనతా పార్టీ నిర్ణయించింది.

పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు శ్రీ సుబ్రహ్మణ్య స్వామి సోమవారం ఈ విషయాన్ని విలేఖరులకు వెల్లడిస్తూ, బి.జె.పి.ని ప్రభుత్వంలో చేర్చుకుంటే దళ్‌కు తమ మద్దతు గురించి జనతా పార్టీ సమీక్షిస్తుందని అన్నారు.

బీహార్ నూతన అసెంబ్లీలో జనతా పార్టీ సభ్యులు ముగ్గురు మాత్రమే వున్నారు.

బి.జె.పి. మతపరమైన పార్టి అని, ఏ లౌకిక ప్రభుత్వంలో కూడా దానికి ప్రాతినిధ్యం వుండరాదని తమ పార్టీ భావిస్తున్నదని శ్రీ సుబ్రహ్మణ్యస్వామి అన్నారు. పోలింగ్ సందర్భంగా మేహం నియోజకవర్గంలో జరిగిన హింసాకాండ దేశానికి అవమానకరమని, భారత ప్రజాస్వామ్యానికి కళంకమని ఆయన అభివర్ణిస్తూ, దీనిని దళ్‌లో వర్గసంబంధమైన తగాదాగా పరిగణించే ధోరణిని ఆయన గర్హించారు. చౌతాలా మంత్రివర్గమును వెంటనే బర్తరఫ్ చేసి, నియోజకవర్గమంతటా రీపోలింగ్ జరిపించాలని జనతా పార్టి డిమాండ్ చేసిందని, ఆయన అన్నారు. మేహం నియోజకవర్గంలో హింసాకాండ విషయంలో ప్రధాని శ్రీ వి.పి. సింగ్ తన బాధ్యత నుండి తప్పించుకోజాలరని, ఈ సమస్య ఆయన చెప్పే విలువల ప్రాదిపదిక రాజకీయాలకు ఒక పరీక్ష వంటిదని శ్రీ సుబ్రహ్మణ్యస్వామి అన్నారు.

మేహం నియోజకవర్గాన్ని ఆది వారం సందర్శించిన తమ పార్టీ బృందం వారి కథనం ప్రకారం అక్కడ హింసాకాండలో 90మందికి పైగా చనిపోయారన్నారు. పార్టీ సెంట్రల్ పార్లమెంటరీ బోర్డు ఈనెల 11న బెంగుళూరులో సమావేశమై ఎన్నికల ఫలితాలను సమీక్షిస్తుందని, పార్టీ భవిష్యత్తు రాజకీయ వ్యూహాన్ని రూపొందిస్తుందని శ్రీ స్వామి అన్నారు. దేశీయాంగ శాఖలో జమ్మూ- కాశ్మీర్ వ్యవహార ప్రంట్ వారి మనుషులున్నారని తమకు సమాచారము అందిందని, వారి ద్వారా కాశ్మీర్ లోయలోని వేగు శాఖ వారెవరో తెలుసుకొని ప్రంట్ వారు వారిని భాధ్యత చేయడం బిలుపడిందని, గనుక ఈ విషయంలో దేశహోంగమంత్రి శ్రీ ముఫ్తీ మహమ్మద్ సయీద్ వెంటనే చర్య తీసుకోవాలని శ్రీ స్వామి అన్నారు.

మేహంనియోజకవర్గంలో స్వేచ్ఛగా, న్యాయంగా రీపోలింగ్ జరుపకపోత ఉమరణ నిరాహారదీక్ష జరుపుతానని జనతాపార్టి అధ్యక్షుడు శ్రీ ఇందుభాయ్ పటేల్ అన్నారు. హర్యానా పోలీసు సిబ్బందిని ఎన్నికల నిర్వహణకు నియమించరాదన్నారు.

## మతసామరస్యాన్ని రక్షించండి

వాషింగ్టన్, మార్చి 7: మతసామరస్యాన్ని కాపాడటానికి వి.పి. సింగ్ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, నవభారత నిర్మాణానికి ఆ చర్యలు పునాదికావాలని అమెరికాలోపనిచేస్తున్న భారత శాస్త్రజ్ఞులు, ప్రొఫెసర్లు భారతప్రభుత్వాన్ని కోరారు.

ఢిల్లీకి చెందిన ఇండియన్ ఇనిస్టిట్యూట్ ప్రొఫెసర్ విపిన్ త్రిపాఠి నాయకత్వంలోని ప్రతినిధివర్గం అమెరికాలోని భారతరాయబారి శ్రీ కరణ్‌సింగ్‌కు ఇటీవల ఒక విజ్ఞాపన పత్రాన్ని అందజేసింది. ప్రొఫెసర్ విపిన్ త్రిపాఠి ప్రస్తుతం అమెరికాలో పనిచేస్తున్నారు.

అమెరికాలో వివిధ చోట్ల ఉన్న 800 మంది ఈ విజ్ఞాపనపత్రంపై సంతకాలు చేశారు.

మతతత్వ నిర్మూలనకోసం, తక్షణం దీర్ఘకాలికంగా అమలుచేయాల్సిన కార్యక్రమంకోసం ఆ పత్రంలో సూచనలు చేశారు. రాజకీయ, ఆర్థికాధికారాన్ని సంపాదించడానికి మతతత్వం ఒక పనిముట్టుగా ఈనాడు వాడుకుంటున్నారని ఆ పత్రంలో పేర్కొన్నారు.

మతకలహాల సందర్భంగా ప్రజలను రక్షించడానికి, ఆస్తుల ధ్వంసం కాకుండా చూడటానికి శాంతిభద్రతల యంత్రాంగాన్ని పటిష్టంచేసి, "శాంతిసేన" లాంటి స్వచ్ఛంద సంస్థలను పునరుద్ధరించాలని ఆ పత్రంలో సూచించారు.

మతసామరస్యాన్ని కాపాడటానికి ప్రచారసాధనాలు తోడ్పడాలని వారు ఆ పత్రంలో కోరారు.

## శస్త్ర చికిత్సకు ప్రభుత్వ సహాయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 7: కాకినాడకు చెందిన రాష్ట్ర స్పెషల్ పోలీస్ హెడ్ కానిస్టేబుల్ శ్రీ కె. కృష్ణమూర్తి కుమార్తె గుండె ఆపరేషన్‌కై రాష్ట్రప్రభుత్వం 40 వేలు మంజూరు చేసింది.

# ప్రచారానికే పరిమితమైన బ్రిడ్జి

బోడగూడు, మార్చి 7: (నవవార్త) కృష్ణా-గోదావరి నదులపై రాష్ట్ర ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన 5 భారి వంతెనలలో ఒకటైన పులిగడ్డ- పెనుమూడి రోడ్డు బ్రిడ్జి కేవలం ప్రచారానికే పరిమితమైందనీ, దిపిసేను వాసులు విమర్శిస్తున్నారు.

కృష్ణాజిల్లాలోని దివిసీమలోని పులిగడ్డ, గుంటూరు జిల్లా రేపల్లె సమీపనములోని పెనుమూడి మధ్య 18.35 కోట్ల రూపాయలు అంచనా వ్యయంతో రోడ్డుబ్రిడ్జి నిర్మించాలని 1986లో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. కృష్ణాజిల్లాలో విజయవాడ తరువాత కృష్ణానదిపై మరెక్కడా వంతెన నదుపాయం లేనందున దీని నిర్మాణానికి మిగిలిన ప్రాముఖ్యత నిర్పడింది. ఈ వంతెన ద్వారా భారీ వాహనములు ముళ్లపూడి తెనాలి నుండి మచిలీపట్టణం, భీమవరం, తణికల పట్టణాల దూరం తగ్గుతుందని భావించారు. ఈ రోడ్డు బ్రిడ్జి నిర్మాణం చేపట్టేందుకు ప్రైవేటు సంస్థలని అప్పుడిస్తూ అప్పటిలో టెండర్లు కోరారు. బ్రూ దాస్లు, భవనాలశాఖ, కలకత్తాకు చెందిన జిఆర్‌సెన్ లండ్ కన్‌స్ట్రక్షన్ సంస్థల ఆధ్వర్యములో ఇంజనీరింగ్ నిపుణులు వంతెన నిర్మాణంకు ఇక్కడ భూమిని పరిశీలించారు. 2,580 మీటర్లు పొడవు ఉండే ఈ వంతెనకు, పులిగడ్డవైపు 860 మీటర్లు, పెనుమూడి వైపు 1060 మీటర్లు పొడవున అనుబంధ రహదారులను నిర్మించాలని నిర్ణయించారు. ఒక ప్రత్యేక డిజైన్ రూపొందించారు. దాంతోపాటు ఒక వైపు సంస్థ మూడును పర్చవలసి వెండువల్లో ఈ వంతెన నిర్మాణానికి ఇంతకాలం ఆలస్యమైనట్లు జరగలేదు. చమురు, సహజవాయువులు సంస్థ కృష్ణాబేసిన్‌లో జరుగుతున్న అన్వేషణ కార్యక్రమానికి వీలుగా ఈ వంతెన నిర్మాణానికి అయ్యే వ్యయంలో 50 శాతం భరిస్తామని ఆ సంస్థ వైస్ చైర్మన్ డెప్యూటీ చీఫ్ మంత్రి శ్రీ మండలి వెంకట కృష్ణారావు ఒక సందర్భంలో అన్నారు. ఈ విషయమై సంబంధిత అధికారులను అడగ్గా ప్రస్తుతం తమవద్ద సమాచారం ఏదీ లేదని అన్నారు.

# విద్యుత్ మెరుగుకుచర్యలు

మార్కాపురం, మార్చి 7: (నవవార్త) : రాష్ట్రంలో విద్యుత్ కొరత తీర్చడానికి ప్రభుత్వం పలు విధానాలు పరిష్కారానికై కృషిచేయుటకు ఒక పథకాన్ని నిర్ణయించిందని విద్యుత్, ఆర్థిక శాఖా మంత్రి శ్రీ కె. రోశయ్య అన్నారు. బోగ్గు, ఇంధనములో విద్యుత్ తయారీచేయడం, గ్యాస్ బేస్ ఐడల్ ప్రాజెక్టులను వెలకొల్పడం, విజయవాడ థర్మల్ స్టేషన్ మూడవదశ నిర్మాణం చేపట్టడం, ముద్దనూరు థర్మల్‌స్టేషన్ నిర్మాణం రాష్ట్రంలో విద్యుత్ కోత లేకుండా సరఫరా అగుటకు అవకాశం కలదని శ్రీ రోశయ్య అన్నారు. వచ్చే మూడు సంవత్సరాలలో రాష్ట్రంలో పీకటిని పారద్రోలి వెలుగులు నింపుదామని ఆయన అన్నారు.

ముఖ్యమంత్రి డా. చెన్నారెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిననాటినుండి విద్యుత్ కొరత మెరుగుపరచడానికి అనేక చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి అన్నారు. విద్యుత్‌శక్తి వనరుల అభివృద్ధి కొరకు పెద్ద ఎత్తున నిధులు కేటాయించాలనే ప్రభుత్వం యోచిస్తున్నదని, మహారాష్ట్రలో విద్యుత్‌శక్తి వనరులు ఎక్కువగా వున్నాయని మన రాష్ట్రానికి కూడా ఇస్తామని అంటే అప్పటి ప్రభుత్వం వెనుకాడిందని రామగుండం నుండి చంద్రాపురం వరకు28 కి.మీటర్ల పొడవు విద్యుత్ లైను వేసుకోలేక పోయిందని ప్రస్తుత మహారాష్ట్ర ప్రభుత్వం 22 కోట్ల రూపాయలతో చంద్రాపురం నుండి రామగుండం లైనును యుద్ధప్రాతిపదికపై వేయనున్నారని అన్నారు. రాష్ట్రంలో అంధకారం తొంగి పోగలదని, అవగాహన లేని అప్పటి ముఖ్యమంత్రి శ్రీ రామారావు ఖాతరు చేయకపోవడమే నేటి దుస్థితికి కారణమని ఆర్థికంగా ఎన్ని చిక్కులు వున్నా 50 శాతం నిధులు తగ్గకుండా విద్యుత్ వనరుల అభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయిస్తామని శ్రీ రోశయ్య అన్నారు.

## రోశయ్య వెల్లడి

## సచివాలయంలో అధికారభాషాసంఘం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 7: రాష్ట్ర సచివాలయంలోని విభాగాలలో ముఖ్యమంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డి అధికార భాషా సంఘాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ప్రభుత్వంలోని అంధ్రేతర కార్యదర్శులకు అనువుగా సమస్యలు లేకుండా ఉండటానికి తెలుగు సైనోగ్రాఫర్ల అవసరం ఎతైనా ఉన్నదని ఆయన అన్నారు. ప్రభుత్వ సైట్లు కూడా తెలుగులో ఉండటానికి వారు ఎంతో అవసరమని ఆయన చెప్పారు.

రాష్ట్ర న్యాయస్థానాలలో కూడా తెలుగును వాడటానికి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తితో చర్చిస్తామని, అయితే ఈ మార్పు ఒక్కసారి జరిగినట్లయితే కోర్టు వ్యవహారాలు స్థంభించే ప్రమాదం ఉందని ముఖ్యమంత్రి భావించారు. ఈ సందర్భంగా అధికార భాషా సంఘం కాలపరిమితిని ఒక సంవత్సరం నుండి మూడేళ్లకు పెంచుతున్నట్లు ఆయన ప్రకటించారు.

అధికార భాషా సంఘం అధ్యక్షురాలు శ్రీమతి పి. యశోదారెడ్డి తమ సంఘ సభ్యులను ముఖ్యమంత్రికి పరిచయం చేశారు.

## నికరాగువా తిరుగుబాటుదారులకు క్షమాభిక్ష

మనాగువా, మార్చి 7: తిరుగుబాటుదారులకు క్షమాభిక్ష పెడతానని అధ్యక్షురాలిగా ఎన్నికైన చమోరో బహుమతి ఇచ్చారు. ఎటువంటి అల్లర్లకు పాల్పడవద్దని కూడా ఆమె వారికి పిలుపునిచ్చారు.

చమోరో నికరాగువా దేశ సమైక్యతకు, శ్రేయస్సుకు కృషి చేయగలరని ఏప్రిల్ 25 ఎన్నికలలో అధ్యక్షపదవికి పోటీచేసి ఓడిపోయిన ఓర్టెగా అన్నారు.

తన విజయం ప్రపంచమంతటా సంతోషాన్ని కలిగించిందని, రష్యా బ్రిటన్‌ల తోపాటు చాలా దేశాలు తన ప్రభుత్వానికి సహాయం అందించడానికి ముందుకు వచ్చాయని కూడా చమోరో తెలియజేశారు.

# కరుణ మనసులోనిమర్మ మేమిటో...

మద్రాసు, మార్చి 7: శ్రీలంక ఈశాన్యప్రాంతాన్ని ప్రత్యేకంగా అధికారక్షేత్రం ఈలమ్ పీపుల్స్ రివల్యూషనరీ ఫ్రంట్ (ఈ.పి.ఆర్.ఎల్.ఎఫ్) ప్రకటించడంపై తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి తనవైఖరేమిటో స్పష్టం చేయాలని శ్రీ ఎన్.డి. సోమసుందరం మంగళవారం డిమాండ్ చేశారు. అన్నా డి.ఎం.కె. సంయుక్త సీనియర్ ప్రధానకార్యదర్శి శ్రీ సోమసుందరం పత్రికలవారితో మాట్లాడుతూ ఈ అంశంపై ప్రతిపక్షనాయకునిగా ఉన్నప్పటి శ్రీ కరుణానిధి వైఖరిని ప్రస్తావించారు.

అప్పుడు ప్రత్యేక ఈలం ఆలోచనకు మద్దతునిచ్చిన శ్రీ కరుణానిధి తన ప్రస్తుత వైఖరిని బట్టబయలు చేయాలని కోరారు. 'స్వతంత్ర ఈలం' తమిళుల హక్కు అని తమపార్టీ భావిస్తోందని ఒకప్రశ్నకు సమాధానంగా శ్రీ సోమసుందరం చెప్పారు. తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఎం.జి. రామచంద్రన్ చెప్పినట్లు అది వారి అంతరంగిక సమస్య అని ఆయన అన్నారు.

భారత శ్రీలంక ఒప్పందంలో అధికశాతం అంశాలు అమలుకాకపోవడం పట్ల ఆయన ఇరుదేశాల ప్రభుత్వాలదే బాధ్యత అని వ్యాఖ్యానించారు. తమిళుల భద్రత విషయంలో శ్రీలంక ప్రభుత్వం విఫలమైందని, ఒప్పందం అమలుకై ఆ ప్రభుత్వంపై ఒత్తిడితేవడంపై భారత్ విఫలమైందని శ్రీ సోమసుందరం విమర్శించారు.

తమపార్టీ కార్యకర్తలను ప్రభుత్వం పెద్దపెట్టున నిర్బంధిస్తున్నప్పటికీ ఈనెల ఎనిమిది నుండి తలపెట్టిన నిరసన సభలను యథాతథంగా సాగిస్తామని ఆయన స్పష్టం చేశారు. జయలలిత ప్రమాదానికి గురైన సంఘటనపై ప్రజలకు వాస్తవాలు వివరించడం పార్టీకి ఉన్న ప్రజాస్వామ్యహక్కు అని ఆయన అన్నారు.

# సర్పంచులంటే ఏమనుకుంటున్నారు

నిర్మల్, మార్చి 7: శాసనసభ్యులు సర్పంచులను ఖాతరు చేయడంలేదని, గ్రామంలో సర్పంచ్‌కు పూర్తి అధికారం ఉందని శాసనసభ్యులు సర్పంచులపట్ల 'మర్యాదరామన్న' తీరు అధికారం చలాయిస్తున్నారని, ఇటీవల జరిగిన ఆదిలాబాద్‌జిల్లా దిలావర్‌పూర్ మండల సమావేశంలో జిల్లా పార్లమెంటు సభ్యుడు శ్రీ పి.నర్సారెడ్డి ఆరోపించారు.

ఈ సమావేశానికి ప్రజాపరిషత్ అధ్యక్షురాలు శ్రీమతి పి.సువర్ణాదేవి అధ్యక్షత వహించారు. దిలావర్‌పూర్ మండలంలో మూడువందల ఇరవై గృహాలకు పునాదులు నిర్మించి, నిర్మాణం కొనసాగిస్తున్నట్లు గృహనిర్మాణ శాఖాధికారి తెలిపారు.

పనులు చేయించడంలో గ్రామ సర్పంచులను ఖాతరుచేయడంలేదని సర్పంచులు శ్రీ టి.గంగారెడ్డి, శ్రీ మాణిక్‌రెడ్డి, శ్రీ గంగాధర్ ఆరోపించారు.

తమ గ్రామంలో ఉన్న తొమ్మిది ట్రాన్స్‌ఫార్మర్ల స్థితిగతులు పట్టించుకోకుండా లైన్‌మెన్‌లు, హెల్పర్లు కనిపించకుండా తిరుగుతున్నారని అధికారులు పట్టించుకోవడంలేదని దిలావర్‌పూర్ సర్పంచ్ శ్రీ గంగాధర్ ఆరోపించారు. కరెంట్ కనీసం నాలుగు గంటలు కూడా సరఫరాచేయడంలేదని గుండంపల్లి సర్పంచ్ శ్రీ టి.కిషన్‌రెడ్డి ఆరోపించారు.

మండలంలో గ్రామోదయ పథకం ద్వారా నలుగురికి రుణాలు మంజూరయ్యాయని పరిశ్రమల శాఖాధికారి శ్రీ చక్రపాణి తెలిపారు.

తమ గ్రామానికి వైద్య బృందంరావడంలేదని కాల్వ సర్పంచ్ శ్రీ మాణిక్‌రెడ్డి అన్నారు.

పాస్మా పథకం క్రింద కిట్స్ వచ్చాయని, నాగళ్లు, కొడవళ్లూ మంజూరు చేస్తున్నామని, వరదబాధిత రైతులకు రుణాలు మంజూరయ్యాయని వ్యవసాయ శాఖాధికారి శ్రీ యస్.మల్లయ్య తెలిపారు.

నిర్మల్‌లో ఐ.సి.డి.ఎస్ పథకంలో రెండువందల మంది మహిళలకు ఉపాధి లభిస్తుందని, శిశుసంక్షేమాకారిణి శ్రీమతి వజ్రాంబ తెలిపారు. మండలంలో వివిధ పాఠశాలలను అదనపు తరగతి భవనాలు నిర్మాణంలో ఉన్నాయని పంచాయితీ రాజ్ జూనియర్ ఇంజనీర్ శ్రీ ఇంద్రసేన్ తెలిపారు. మైనర్ ఇరిగేషన్ క్రింద నద్నాలుగు చెరువుల మరమ్మత్తు జరుగుతుందని సంబంధిత అధికారి తెలిపారు. వెంగ్యాపేట కాల్వ మధ్య దారిలో మూడు కల్వర్ట్‌లు చెడిపోయాయని, వాటిని మరమ్మతు చేయాలని శ్రీ మాణిక్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.

పాఠశాలలకు టి.విలు వచ్చాయని, క్యాసెట్లురాగానే అయా పాఠశాలలకు పంపిణీ చేస్తామని విద్యావిస్తరణాధికారి శ్రీ శిరత్‌రాజ్ తెలిపారు.

మండల అభివృద్ధి గురించి శ్రీ నర్సింగరావు, శ్రీ టి.కృష్ణమూర్తి తెలియచేశారు.

# పోలీస్ అధికారిపై ఎ.సి.బి దాడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 7: అదాయాన్ని మించిన ఆస్తులు కలిగి ఉన్నాడనే సమాచారం అందటంతో పి.బి.సి.ఐ.డి. లోని బందిపోట్లును అరికట్టే విభాగానికి చెందిన పోలీస్ అధికారిపై అవినీతి నిరోధక శాఖ వారు జరిపిన దాడిలో అనేక ఆస్తులు బైటపడ్డాయి. నగరంలోని ఆయన ఇంటిపైన,ఖమ్మం, గుంటూరులలోని ఆయన బంధువుల ఇంటిపైన కూడా ఎ.సి.బి. అధికారులు దాడి జరిపారు.

నగరంలోని అశోక్‌నగర్‌లో రెండంతస్తుల భవనం, యల్లారెడ్డి గూడెంలో నిర్మాణంలో ఉన్న అతి విలాసవంతమైన మూడంతస్తులభవనం, రంగారెడ్డి జిల్లాలో 11 ఎకరాల స్థలం, టి.వి,వి.సి.ఆర్, లాంటి ఖరీదైన వస్తువులేకాక ఒక లక్షావెనభైవేల రూపాయల బ్యాంక్ బ్యాలన్స్‌ను ఆ పోలీస్ అధికారి సంపాదించాడు. ఆక్షల విలువ చేసే బంగారు నగలు కూడా ఉన్నాయి. ఎ.సి.బి. అధికారులు దాడి చేసినప్పుడు 22,790 రూపాయల నగదు కూడా లభించింది, 265 వీడియో క్యాసెట్‌లు లభించటం ఆశ్చర్యాన్ని కలుగజేస్తున్నది. పోలీస్ అధికారి పేరుమీద రెండు లాకర్లు, ఒక బినామీ పేరుమీద ఒక లాకరు ఉన్నాయి.ఆ బినామీ లాకర్‌లో అతని భార్య నగలు ఉన్నట్లు అధికారులు భావిస్తున్నారు. పోలీస్ అధికారిపై కేసు నమోదు చేసి, మరిన్ని పరిశోధనలు చేస్తున్నారు.

## క్రమశిక్షణలేనిదే పిల్లలకుభవిష్యత్తులేదు

నిజామాబాద్, మార్చి 7: (నవవార్త) చిన్నతనం నుండి తల్లిదండ్రులు, తమ పిల్లలను క్రమశిక్షణతో పెంచితే వారి భవిష్యత్తు మూడు పువ్వులు, ఆరు కాయలుగా వుంటుందని నిజామాబాద్ జిల్లా కలెక్టర్ శ్రీ టి.వెంకటేశ్వర్లు ఉద్బోధించారు.

ఇటీవల ఆర్మూర్‌లో జరిగిన రామమందిర్ జడ్.పి.పి హైస్కూల్ వార్షికోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యార్థులకు టీచర్లు ఉన్నత ఆశయాలు కల్పించాలని దానికనుగుణంగా తీర్చిదిద్దాలని ఉద్బోధించారు. స్కూల్లో గదుల కొరత తీర్చేందుకు తాను శాయశక్తులా కృషి చేస్తానని, గ్రామం నుంచి నాలుగు లక్షలు విరాళాలు సేకరిస్తే తాను ఐదు లక్షలు కేటాయిస్తానని సూచించారు. ఈ అదనపు గదుల నిర్మాణంలో స్థానిక నాయకులు సేవాదృక్పథంతో కృషి చేయాలని అన్నారు.

జడ్.పి.పి వైర్మన్ శ్రీమతి లలితా మల్లేశ్ మాట్లాడుతూ జిల్లాలో తొంబై శాతం జడ్.పి.పి స్కూళ్ళ అధ్వాన్నస్థితిలో వున్నాయనీ, అయినా అవి విద్యాభివృద్ధికి నిర్విరామకృషి చేస్తున్నాయని చెప్పారు. విద్యకు కేటాయిస్తున్న నిధులు ఎక్కువగా టీచర్ల వేతనాలకే సరిపోతున్నాయనీ కొన్ని స్కూళ్ళలో టీచర్లు బాధ్యతలను విస్మరిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలకంటే ప్రైవేట్ పాఠశాలలే మేలని ఆమె పేర్కొన్నారు.

జిల్లాలో 147 జడ్.పి.పి స్కూళ్ళ అధ్వాన్నదుస్థితిలో వున్నాయనీ, కనీస సౌకర్యాలు కల్పించి విద్యాభివృద్ధికి పాటుపడాలని ఆర్మూర్ ఎమ్మెల్యే శ్రీ శనిగరం సంతోష్‌రెడ్డి జడ్.పి.పి వైర్మన్‌ను కోరారు.

## జగిత్యాలలో రోటరీ నేత్ర చికిత్సాశిబిరం

జగిత్యాల, మార్చి 7: ఈ నెల 7 నుండి 13వ తేదివరకు జగిత్యాల, మల్యాల, కొడిమ్యాల గ్రామాలలో ఉచిత నేత్ర చికిత్సాశిబిరాలు నిర్వహిస్తున్నట్లు జగిత్యాల రోటరీ క్లబ్‌వారు ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ శిబిరాలను వరంగల్ మహాత్మా గాంధీ వైద్యశాల డా.పి.పార్థసారథిరెడ్డి వైద్యబృందం నిర్వహిస్తుందని రోగులకు ఉచితంగా భోజనవసతులు, కంటి అద్దాలు, మందులు పంపిణీ జరుగుతుందని 'రోటరీ'వారు తెలిపారు. ఈ అవకాశాన్ని జగిత్యాల చుట్టుప్రక్కల గ్రామాలవారు సద్వినియోగపరచుకోవలసిందిగా వారు కోరారు.

## చైనా షాండాంగ్‌లోముమ్మరంగా సుఖవ్యాధులు

బీజింగ్, మార్చి 7: చైనాలోని షాండాంగ్ జిల్లాలో ఉద్యోగాలకోసం దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ముందు ఒక వినూత్న పరీక్ష చేయించుకోవాలి. అదేమిటయ్యా అంటే-తమకి సుఖవ్యాధులు వున్నాయా, లేవా అని.

సముద్ర తీరప్రాంతంలోని ఈ జిల్లాలో 1989లో మొత్తం 2,690 సుఖవ్యాధుల కేసులు నమోదయ్యాయట! అంటే ఇవి 1988 కంటే నాలుగు రెట్లు అధికం అని చైనా అధికార దినపత్రిక ప్రకటించింది.

అధికారులు ఉద్యోగారులకి తమకి సుఖవ్యాధులులేవు అని ఆరోగ్య కేంద్రాల నుంచి సర్టిఫికేట్లు తీసుకురావాలసిన దిగా కోరుతున్నారు.

వివాహం చేసుకోదలచిన యువతీయువకులు కూడా తమకి సుఖవ్యాధులు లేవని నిరూపించుకోవాలని ఆ పత్రిక తెలియజేసింది. ఆరోగ్యకేంద్రాల అనుమతిలేనిదే డాక్టర్లు సుఖవ్యాధిగ్రస్తులకు వైద్యం చేయటానికి నిరాకరిస్తున్నారు.

ఈ ప్రాంతంలో దాంపత్యేతర సంబంధాలు విచ్చలవిడిగా సాగుతున్నందువలనే సుఖవ్యాధుల తీవ్రత హెచ్చిందని ఈ దినపత్రిక పేర్కొన్నది.

## దినఫలం

**8-3-1990గురువారం**

*గంటలపంచాంగం*

శ్రీ శుక్లనామ సం. ఫాల్గున మాసం, శు. ద్వాదశి, గురువారం.

1990వ సం. మార్చి 8, గురువారం, గురు: శు. ద్వాదశి: వ. 3-00, నక్షత్రము: వ. 12-52. వర్జ్యం: రా. 2-01 మొదలు 3-40 వరకు.

1990వ సం. మార్చి 9, శుక్రవారం, శుక్ర: శు. త్రయోదశి: వ. 3-05, ఆశ్లేష: వ.1-32. వర్జ్యం: రా. 2-04 మొదలు 3-44 వరకు.

**మేషం:** పత్రికాధిపతులకు, ముద్రణాయంత్రాంగాన శ్రమించువారికి అనుకూలం. వృత్తియందు వికాసమున్నది. శ్రమకరమైన దినమే. మేలే.

**వృషభం :** ఇష్టబంధువులు రానున్నారు. నూతన వృత్తియందు అభివృద్ధికరమైన మార్పు రానున్నది. ఒకానొక వ్యవహారం మీకే లాభదాయకం.

**మిధునం :** నర్వశుభదాయకం. ఏది మందిలో మాట నెగ్గుతుంది. వృత్తియందు వికాసమున్నది. మీ వ్యాపారం విస్తరించుటలో ఎలాంటి లోపంలేదు.

**కర్కాటకం :** అపూర్వ వస్తు సేకరణకు అస్కారం. ఆదాయమందు అభివృద్ధి చెప్పదగిన సమయం. రాజకీయమందు ఏదో మేలు చేకూరుట గ్రహిస్తారు.

**సింహం :** వంపిణీదారులకు మేలైన దినం. ప్రజలలోనూ మేలున్నది. సాంఘికంగా క్రమించనున్నారు. రాజకీయంగా మేలు చేకూరనున్నది. క్రమకు తగిన ఫలితం లభ్యంకానున్నది, గ్రహించాలి.

**కన్య:** శని భగవానుని ఆశీస్సులు లేవు. వస్తు విక్రేతలు వ్యాపారరీత్యా యింకా జాగ్రత్తపడాలి. నూతన మిత్రులు చేరుతారు. మీ ఆరోగ్యం భద్రంగా చూచుకోండి.

**తుల:** ఇది సర్వశుభదాయక దినం. ఆరోగ్యరీత్యా అభివృద్ధి చెప్పవచ్చు. రాజకీయరంగాన చెప్పదగిన శుభదినం. ధనలోపంరాదు.

**వృశ్చికం :** మీ వ్యాపారం ఆనందదాయకంగా జరుగుతుంది. అనుకూలించువారున్నారు. ముఖ్యబంధువులు యింటికి రానున్నారు. సుఖదాయకం.

**ధనుస్సు:** ఆరోగ్యమందు యిబ్బంది రావచ్చు. నూతన మిత్ర సంపద పెరుగుతుంది. అధికంగా ఖర్చులు పెరుగుతాయి. అయినా యిబ్బంది రాదు.

**మకరం:** బంధుమిత్ర సమాగమం. వృత్తియందు అనుకూలత చెప్పదగియున్నది. సాధుసజ్జన సాంగత్యమున్నది. తద్వారా మేలున్నది.

**కుంభం:** ఉత్తముల సాహచర్యం, అందుమూలాన ఏదో మేలు చేకూరనున్నది. రాజకీయ విషయంగా ఏదో మార్పు రానున్నది. గ్రహించగలరు.

**మీనం:** ఆదాయమున్నది, ఆరోగ్యమందు వృద్ధి చెప్పవచ్చు. ఉత్తమమిత్రులున్నారు. దినాంతాన ఏదో మేలు చేకూరగలదు. గ్రహించాలి.

-విద్వాన్ కోటసత్యరంగయ్యశాస్త్రి

## లారీఢీ బాలికమృతి

ఆదిలాబాదు జిల్లా నిర్మల్ పట్టణంలోని బైల్ బజారులో గత ఆదివారం నాడు లారీఢీకొనగా ఒక బాలిక అక్కడికక్కడే మరణించింది.

లారీ ఆదిలాబాదు నుండి వస్తూ బైల్ బజారుకు చెందిన బాలిక పద్దం లక్ష్మి (10)ని ఢీకొని ముందరి ఎడమచక్రం బాలికపై నుండి వెళ్ళడంతో లక్ష్మీ అక్కడికక్కడే మరణించింది. లారీ డ్రైవర్, క్లీనర్ పరారీలో ఉన్నారు.

పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## వనపర్తిలో సంస్కృత పరీక్షాకేంద్రం

వనపర్తి, మార్చి 7: (నవవార్త) సంస్కృత భాషా ప్రచార సమితి, హైదరాబాద్‌వారి ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ జిల్లా వనపర్తి పట్టణంలో సంస్కృత పరీక్షాకేంద్రం ఏర్పాటు చేశారు.

ఈ కేంద్ర అధ్యక్షులుగా శ్రీ వల్లా నారాయణశర్మ, కార్యదర్శి శ్రీ ఎన్. వెంకటాద్రి ఎన్నికయ్యారు. ఈ నెల 4వ స్థానిక శిశుమందిరంలో ప్రవేశిక, ప్రథమ, ద్వితీయ పరీక్షలు నిర్వహించారు. సంస్కృత పరీక్షలకు 69 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వారిలో 39 మంది విద్యార్థులు ప్రవేశిక, 29 మంది ప్రథమ, ఒకరు ద్వితీయ పరీక్షలలో పాల్గొన్నారు.

కాగా గోపాల్‌పేట, బుద్దారం గ్రామాలకు చెందిన విద్యార్థులే అధికంగా పాల్గొన్నారని, వీరిలో హరిజన, గిరిజన విద్యార్థులు సంస్కృత పరీక్షలు వ్రాయడం విశేషమని బుద్దారం హెడ్మాస్టర్ శ్రీ గోపాల్‌రెడ్డి వీరిని ప్రోత్సహించారని పి.నారాయణశర్మ తెలిపారు.

## "గ్రామీణ నీటిసప్లై విధానంపై ఓరియెంటేషన్ ప్రోగ్రాం"

ఆదోని, మార్చి 7: అంతర్జాతీయ త్రాగు నీటి సరఫరా, పారిశుద్ధ్యదశాబ్ద సందర్భంగా ఇటీవల ఆదోని ఆడిటోరియంలో యూనిసెఫ్, రాష్ట్ర పంచాయతీరాజ్ ఇంజనీర్ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో రెండు రోజుల గ్రామీణ నీటిసప్లై విధానంపై ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎక్జిక్యూటివ్ ఇంజనీర్, అసిస్టెంటు ఇంజనీర్లు, యస్.ఎస్ అధికారులు, కర్నూలు జిల్లాలోని వివిధ సబ్-డివిజన్‌లవారు పాల్గొన్నారు. గ్రామీణ ప్రాంతాలలో గొట్టపు బావుల ద్వారా నీటిని సరఫరా చేయుటకు సంబంధించిన ఇంజనీర్లు, ఒక్షీ యన్లకు కాంక్రీట్‌పద్ధతి, కేసింగ్‌పైపులో కేటర్సు విధానం తెలియచేయడం జరిగింది. భూగర్భంలో నుండే సరక్షితమైన నీరు లోతైన గొట్టపు బావుల ద్వారా "ఇండియామార్క్-2" చేతిపంపులు ద్వారా సరఫరా చేయడం గురించి సమావేశంలో తెలిపారు.

ఆఫ్రికా 'మాలవి' రాష్ట్రం నుంచి వచ్చిన యూనిసెఫ్ విదేశీనిపుణులు డ్రిల్లింగ్, మైంటెనెన్స్ ఆఫీసర్లు శ్రీ హెచ్.ఆర్.కోలియా, శ్రీ డి.యస్.నికారా, శ

ఈ సీరియల్ సమర్పిస్తున్నవారు MINAR FANS

# మరో మన్వంతరం

29

జొల్లిముంత నాగేశ్వరరావు




ఆమె ఆ చిన్ని పోలులోకి అడుగుపెట్టింది.

ఇద్దరు స్త్రీలు అక్కడ ఊయల్లో పసిపిల్లల్ని నిద్రపుచ్చుతున్నారు.

పది ఊయలల దాకావున్నాయి. రెండు, మూడు నెలల లేడాతో ఊయల్లో పిల్లలున్నారు. కొన్ని ఊయళ్ళు ఖాళీగా వున్నాయి. ఇద్దరు ముగ్గురు పిల్లల క్రింద అడుకుంటున్నారు.

ఆమెను చూసి వాళ్ళు నవ్వారు.

ఆమ కూడా నవ్వింది.

అప్పటికే కొందరు పిల్లలు నిద్రకు పడ్డారు ఇంకొందరు బోసి నోళ్ళతో చిరునవ్వుల్ని చిందిస్తున్నారు.

ఆమె అన్ని ఊయలల్లోని పిల్లల్ని చూసింది. ముద్దుగా, బొద్దుగా కనిపిస్తున్నారు.

ఈ గడ్డ మీద ఒక ధర్మం నిలవటం వలన-ఇంకా, నిలబడిన ధర్మానికి ఒక కాలు గట్టిగా వున్నందున-

-ఇక్కడ ఈ పిల్లలు నిద్రపోతున్నారు!

-ధర్మరాజు వలన వీరంతా నిద్రపోతున్నారు. వీరి తల్లులు తిండి తింటున్నారు. వీరికి స్తన్యం యిస్తున్నారు!

ఆమె ఒక ఊయల దగ్గరకొచ్చి ఆగింది-

ఊయల్లో బాబు ప్రశాంతంగా నిద్రపోతున్నాడు.

ప్రపంచం తెలియని వయసు తనకు తాను కూడా తెలియని మనసు...

నవ్వు-

ఏడ్పు-భాషలోని రెండు సంకేతాలే తెలుసు. ఊయల్లో ఊపేప్పుడు, అమ్మముఖం కనిపించేప్పుడు, కడుపుపాలతో నిండినప్పుడు-వెలుతురు పరిచయం అయ్యేప్పుడు-

ఈ బాబు నవ్వుతాడు!

తనకేదో బాలెన్సు తప్పుతున్నదని తోచినప్పుడు, కడుపులో పాలు తక్కువైనప్పుడు, శరీరం మీద వత్తిడిని లోపలి నరాలు మెదడుకు తెలిపినప్పుడు, చీకటి అస్పష్టత చుట్టు ముట్టినప్పుడూ-

ఈ బాబు ఏడుస్తాడు!

ఈ బాబే కాదు, ఏబాబైనా, ఏ పాపైనా అంతే! ఉదయభానుడిలా ఊయల్లో ఎర్రగా నిండుగా, నిండులా ఉన్నాడు. పైన తిరిగే ఫానుగాలికి లేత ముంగురులు మెల్లిగా లేచి కదులుతున్నాయి.

రేపటి ప్రపంచ వ్యూహంలోకి అడుగుపెట్టే ముందు తరాల యువకులు వీళ్ళు. అవును-వీళ్ళు రాజీ ఎరుగని వీరుల్లా మడమతిప్పని యోధులుగా తయారవ్వాలి! అలా తయారు చేయాలి.

-ఇంకా ఏ ముద్రలూ వీళ్ళ మనసుల మీద పడలేదు.

ఏ నీడలూ వీళ్ళని ఆవరించలేదు.

ఈ ప్రపంచ వ్యూహంలో ప్రతిరేకూ ఓ ముద్ర లాంటిదే- వ్యూహంలోకి దొరబడినప్పుడు మరోతరం అభిమన్యుల్లా వీళ్ళు ముందుకు దూసుకుపోవటమే కాదు, వెనుతిరిగి సురక్షిత గమ్యానికి చేరగలగాలి.

బాబును కాస్సేపు అలాగే చూసింది. అంతరాంతరాల్లో ఎక్కడో ప్రేమ వినపించి తన ప్రేవులు తీగెలుగా మారి మాతృత్వపు స్పందల్ని పాటలుగా తీయని మూటలుగా మీటాయి. ఆమె కదలిపోయింది.

కళ్ళల్లో నీటిపొరలు...

ఆనంద బాష్పాలై అవి చెంపల మీదుగా జారాయి. ఆమెలాటిని మెల్లగా తుడుచుకున్నది.

అణువుల ప్రారంభమై-తన శరీరసారాన్ని పీల్చుకుని అణువై, ఎర్రటి మాంసం ముద్దగా మారి, అవయవాల్ని తొడుక్కుని, ప్రాణం పోసుకుని బయటికొచ్చిన ఈ బాబు ఇప్పుడీ ప్రపంచం వెలుగు రేఖల్ని చదువుతున్నాడు. ఈ చీకటి వెలుగుల ప్రపంచాన్ని ఎదిగినాక చదువుతాడు. చీకటి కోణాల్లో వెలుగుల్ని నింపుతాడు.

ఆమె ముఖంలో చిరునవ్వు చోటు చేసుకుంది.

బాబుని మరోసారి తృప్తిగా చూసుకుంది-

శరీరం లేమాలి చిగురురంగు మీద తెల్లని కిరణాలు ప్రతిఫలిస్తే ఎలా వుంటుందో అలాంటి రంగులో మెరిసిపోతూంది.

ఎర్రటి దొండపండులాంటి బుజ్జిపెదాలు ముద్దుగా కనిపిస్తున్నాయి. పాల బుగ్గల్లో మెరుపు, చూసిన కొద్దీ చూడాలనిపిస్తూంది. లేత తమలపాకురంగులో అరచేతులూ, పాదాలు....

ఎంతటి పార్మలత్వం-

మరెంతటి స్వచ్ఛత!

"భగవంతుని ప్రతిరూపాలు"

ఆమె మరలా నవ్వుకుంది

"ఈ భగవంతుని ప్రతిరూపాలు ఎక్కడ అపవిత్రమవుతున్నాయి? పెద్దయ్యాక వీళ్ళ నుండి భగవంతుడు ఎందుకు మాయమవుతున్నాడు?"

మనిషిలోని మనసు-ఆ మనసులోని ఆలోచనలూ అన్నీ భగవంతునివే అయినప్పుడు-

ఈ దుర్మార్గం అనే భావన ఎప్పుడు, ఎక్కడ భగవంతుడికి తెలీకుండా చోటు చేసుకుంది? దీన్ని భగవంతుడు మొగ్గలోనే తుంచలేకపోయాడా?

ఆలోచించిన కొద్దీ మనిషి భావాలు అన్నీ అస్పష్ట అగమ్యచిత్రాలే-ఎవరికి తోచిన విధంగా వాళ్ళు ఈ విశ్వమనే కాన్వాసు మీద తమ ఆలోచనల్ని గీసిపోయారు. ఫలితంగా ఒక అయోమయ చిత్రం తయారయ్యింది.

కొన్ని విషయాల్లో మనిషి స్వతంత్రించి ఆలోచించటమే మానివేశాడు.

అందమైన 'డీర్‌పార్క్'లో పులినివేస్తే ఫలితం ఎలా వుంటుంది?...ఈ అమాయకమైన మనిషి ఊపిరిల్లోకి దుర్మార్గం ప్రవేశిస్తే అలాగే వుంటుంది. ఇపుడు ఉన్న పరిస్థితీ అదే...

తరువాత ఆమె మెల్లిగా నడుచుకుంటూ వెళ్ళి అక్కడే ఉన్న ఓ కుర్చీ మీద కూర్చుంది-

బ్రతుకు పుస్తకంలోని గతకాలపు మరో పేజీ ఆమె కళ్ళ ముందు తళుక్కుమని ప్రత్యక్షమయ్యింది.

*** *** *** ****

"హాయ్ శైలు! ఈ సమయంలో ఇలా అమాంతంగా ఊడిపడ్డావే...."

"నీతో ఒక ముఖ్యమయిన విషయం మాట్లాడాలి ఆనంద్!"

"వాటీజిట్! మై స్వీట్ శైలూ"

అతని మాటలు తడబడుతున్నాయి. అప్పటికే ఆనంద్ బయటికి బయలుదేరినట్టు శైలజ గ్రహించింది. కారిడార్‌లో తిరిగి వచ్చిన కారు రెడీగా వుంది. కాస్త దూరంలో డ్రైవర్ రెడీగా వున్నాడు. అయినా తనకు చెప్పక తప్పదు.

శైలజ చేతిని పట్టుకులోనికి తీసుకెళ్ళాడు. బయటి నుండి ఎవరూ రాకుండా తలుపుగడిపెట్టాడు.

*** *** *** ***

'ఆనంద్!' శైలజ కళ్ళల్లో నీళ్ళు

'ఏమిటి శైలూ?' ఆమెను బెడ్ దగ్గరకు నడిపించుకెళ్ళాడు.

'నాకు నెలతప్పింది!'

'ఓహ్! ఇంతే గదా! రేపు మానాన్నకు, అమ్మకు ఈ సంగతి చెప్పి మనపెళ్ళి ఏర్పాట్లు చేయిస్తానుగా' చాలా తేలిగ్గా అని శైలజను గట్టిగా ముద్దెట్టుకున్నాడు.

'నిజమా? నిజంగానా ఆనంద్!'

శైలజ ముఖం సంతోషంతో వెలిగిపోయింది. ఆమెను మెల్లగా మీదికి లాక్కున్నాడు.

అతడి విస్కీ వాసన ఉక్కిరి బిక్కిరి చేసినా ఆమె శరీరంలో, అందుకోబోతున్న తీయటి అనుభూతి తాలూకూ మైకం!

అతన్ని పెనవేసుకుపోయింది!

*** *** *** ***

మంత్రిగారు ఉపన్యాసం మొదలెట్టారు!

'సోదర సోదరీమణులారా!'

నేనిరోజున మంత్రి పదవ్యాసంలో...మా శ్రీధర్ బావ, ముఖ్యమంత్రిగారి అండ వుంది! మీరు ప్రేమతో వేసిన దండలున్నాయి. మీ అభిమానం, అండదండలే నన్ను మంత్రిని చేసినాయి.

నా ప్రియమైన ప్రజలారా! మిమ్మల్నందరినీ ఇలా చూస్తుంటే నాకెంతో ఆనందంగా వుంది....."

-ఉపన్యాసం సాగిపోతూ వుంది, అవర్గళంగా.

*** *** *** ***

'నా ప్రియమైన శైలజా! నిన్నిలా నగ్నంగా చూస్తుంటే నాకెంతో ఆనందంగా వుంది!' అక్కడ ఆనంద్-

శైలజను పూర్తిగా ఆక్రమించాడు!

*** *** *** ***

జనం హర్షధ్వానాలకు ఇక్కడ మంత్రిగారి సంతోషం రెట్టింపయ్యింది!

'....ఇక నుండి మీలో ఒక మనిషిగా కలిసిపోతాను. మీ కోసమే బ్రతుకుతాను. మీ సేవలోనే తరిస్తాను' ప్రజలను నమ్మకంలో ముంచెత్తడానికి యధాశక్తి ప్రసంగం సాగిపోతూనే ఉంది.

'....మై స్వీట్ శైలూ నీలోకి నేను-నా బాహువుల్లో నీవు...ఇక నుండి నీ కోసమే బ్రతుకుతాను. నీవు లేకుండా, నీ ప్రేమలేకుండా నిముషమైనా బ్రతకలేను....'

ఆమె అందమైన శరీరం మీద మధురానుభూతుల్ని హత్తుతూ ఆనంద్ అడుకుంటున్నాడు.

*** *** *** ***

అక్కడ సంతోషంతో జనం చప్పట్లు-ఇక్కడ శైలజ గొంతులో తియందనాల కూజితాలు

*** *** *** ***

'నా ప్రియమైన ప్రజలారా! మరలా మిమ్మల్ని త్వరలో కలుస్తాను. లోక కల్యాణం కోసం పాటుపడతాను'

*** *** *** ***

'నా ప్రియమైన శైలజా! రేపు కలుద్దాం! షికారుగా, కాస్త దూరం బయటి ప్రకృతిలోకి వెళ్దాం! రేపు రాత్రికి మా నాన్నగారు ఇంటిదగ్గిరే వుంటారు. నిన్ను తీసుకుపోయి పరిచయం చేస్తాను. సమస్యకు చివరి చుక్క పెడదాం! చివరి చుక్కంటే అర్థమయ్యిందా డార్లింగ్! ఫుల్ స్టాప్...దటీజ్ కల్యాణం!'

మిగిలిన వారి ఉపన్యాసాల తర్వాత అక్కడ సభ ముగిసింది!

*** *** *** ***

మరికొంత సమయం తరువాత ఇక్కడ ఓ అబల ఆనంద సంగీతం ఆగిపోయింది.

*** *** *** ***

ఇంకా వుంది

మినార్ ఫ్యాన్లు ఎవరైతే
మచ్చలేని పనితనమొక్కటి
నిజమైన గ్యారంటీగా,
నమ్మి కోరుకుంటారో
-వారి కోసమే..!
MINAR
ఇంటిని మైమరపించేది
మినార్ మార్కెటింగ్ ప్రైవేట్ లిమిటెడ్.
134, 1వ అంతస్తు, చంద్రలోక్ కాంప్లెక్స్, సరోజినిదేవి రోడ్,
సికింద్రాబాద్-500 003. ఫోన్: 844992, 841341.

# దళారుల దోపిడికి ప్రతిఘటన

గుంటూరు, మార్చి 7: (నవవార్త): రైతులు సంఘటితంగా పోరాడి మార్కెట్ యార్డులలో నెలకొన్న అధికార వ్యాపారదళారుల దోపిడీ విధానాలను ఎదుర్కోవాలని, గిట్టుబాటు ధర లక్షై పోరాడాలని అవసరమైతే మార్కెట్లను మూసివేసేందుకు కూడా వెనుకాడరాదని అఖిలపక్ష రైతుల కార్యాచరణ కమిటీ రైతు నాయకులు పిలుపునిచ్చారు.

ఈ కమిటీ తన పర్యటనలో భాగంగా ఇక్కడ చిలకలూరిపేట రోడ్డులోని మిర్చి యార్డ్‌ను మంగళవారం వారు సందర్శించారు.

ఈ కమిటీలో బి.జె.పి. నాయకులు శ్రీ ఎం. వెంకయ్యనాయుడు, శ్రీ సత్యనారాయణరెడ్డి, డా. రామారావు, పి.పి.ఎం. నాయకులు శ్రీయుతులు కొరటాల సత్యనారాయణ, పుతుంబాక వెంకటపతి, సింహాద్రి శివారెడ్డి, తెలుగుదేశం నాయకులు శ్రీ రఘుమూరెడ్డి, డా. ఎం.ఎస్.ఎస్. కోటేశ్వరరావు, శ్రీ ఎస్. పుష్పరాజ్, శ్రీ యడ్లపాటి వెంకట్రావు, శ్రీ నంబర వెంకటనాయుడు, జనతాదళ్ నాయకులు శ్రీ భవనం వెంకట్రామారెడ్డి, శ్రీ మల్లికార్జునరావు, శ్రీ భాస్కరనాయుడు, సి.పి.ఐ. నాయకులు శ్రీ రాజేశ్వరరావు, శ్రీ కృష్ణారావులు వున్నారు.

మార్కెట్ యార్డులలో నెలకొన్న అవినీతి, అవకతవకలపై నాయకులు, రైతులు అధికారులతో తీవ్రస్థాయిలో చర్చలు జరిపారు.

బహిరంగసభలో బి.జె.పి. నాయకుడు శ్రీ వెంకయ్యనాయుడు మాట్లాడుతూ, రైతులకు తాము అండగా నిలవగలమన్నారు. పొగాకు యార్డువలె మిర్చి యార్డును కూడా ఏర్పాటు చేయాలని అన్నారు. గుంటూరు యార్డులో వళువలకు షెడ్లు, రైతులకు తగు వసతులను కల్పించాలని అన్నారు. భారీ గోదాంలకు రు. 10 చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.

శ్రీ భవనం వెంకట్రామరెడ్డి మాట్లాడుతూ, మిర్చి యార్డులో వ్యాపారుల దుకాణాలు లేకుండా చేయాలని, యార్డు అధికారులు వేలం కేంద్రాలను నెలకొల్పి మిర్చి కొనుగోలు జరపాలని అన్నారు.

సి.పి.ఐ. నాయకులు శ్రీ రాజేశ్వరరావు మాట్లాడుతూ, మిర్చిని కూడా వ్యవసాయ ధరల నిర్ణయ కమిటీ పరిధిలోనికి తీసుకురావాలని అన్నారు.

శ్రీ వెంకటపతి (సి.పి.ఎం.) ప్రసంగిస్తూ, గత అసెంబ్లీలో తాము మిర్చిపై పలుసార్లు చర్చలు జరిపినా ఫలితం శూన్యమన్నారు.

ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కూడా పాల్గొన్నారు.

## కార్మికుల కోసం బిల్లు

న్యూఢిల్లీ, మార్చి 6 : నిర్మాణపు పనుల్లో పాల్గొనే కార్మికుల భద్రత, రక్షణకు ప్రభుత్వం ఒక బిల్లు తయారు చేస్తున్నట్లు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ మురసోలి మారన్ తెలిపారు.

నిర్మాణ పరిశ్రమలో భద్రత, ఆరోగ్యం, సంక్షేమంపై ఏర్పాటు చేసిన రెండు రోజుల జాతీయ సెమినార్‌ను శ్రీ మారన్ మంగళవారం ప్రారంభించారు. ఈపరిశ్రమలో కార్మికుల సంక్షేమానికి కాంట్రాక్టర్లు, కార్మికులు, ప్రభుత్వంలో ఒక త్రైపాక్షిక కమిటీని ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు.

# సోవియట్ 'బూచి'పై భిన్నస్వరాలు

వాషింగ్టన్, మార్చి 7: : సోవియట్ ముప్పుకి సంబంధించి బుష్ మంత్రివర్గ సభ్యుల మధ్య భిన్నాభిప్రాయాలు మరోసారి తీవ్రరూపంలో వ్యక్తం కావటంతో అమెరికా రక్షణ బడ్జెట్ విషయమై అనిశ్చిత పరిస్థితి నెలకొన్నది.

1991 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 300 బిలియన్ డాలర్లతో రక్షణశాఖ బడ్జెట్‌ను రూపొందించింది.

ఆదివారం నాడు టెలివిజన్ ఇంటర్వ్యూలో రక్షణమంత్రి రిచర్డు చెనాయ్ మాట్లాడుతూ ఈ విషయంపై సి.ఐ.ఎ. డైరెక్టర్ రిచర్డు వెబ్‌స్టర్‌తో తనకు అభిప్రాయభేదాలున్నాయన్నారు. అందువల్ల రక్షణ వ్యయం వ్యవహారాలు జటిలమయ్యాయని చెనాయ్ అన్నారు.

కాగా అమెరికా పార్లమెంటు కమిటీ ముందు గత గురువారంనాడు అమెరికా గూఢచారి శాఖ (సి.ఐ.ఎ.) అధిపతి సాక్ష్యం చెబుతూ సోవియట్ యూనియన్‌లో కరడుగట్టిన పిడివాదులు అధికారంలోకి వచ్చిన అమెరికాతో సంఘర్షణ పడినందున లాభించేదేమి వుండదన్నారు. సి.ఐ.ఎ. అధిపతి వెబ్‌స్టర్ అభిప్రాయాలకు విదేశాంగ అధికారుల పామతూతి కూడా వున్నది. క్రెమ్లిన్ వాయకత్వంలో మార్పులు వచ్చినప్పటికి తూర్పు యూరప్‌లో సంస్కరణలకు తిరుగు వుండదని కూడా విదేశాంగ అధికారులు భావిస్తున్నారు. అంతేగాక అమెరికా-సోవియట్ ఆయుధ పరిమితి చర్చలకు కూడా ఇష్టం వుండదని చెబుతున్నారు.

కమ్యూనిస్టు ప్రపంచంలో తీవ్రమైన మార్పులు వచ్చినందున రక్షణ వ్యయాన్ని బాగా తగ్గించాలని కోరుతున్న అమెరికా పార్లమెంటు సభ్యులకు సి.ఐ.ఎ. అధినేత అంచనా కొంత బలాన్ని చేకూరుస్తున్నాయి.

వెబ్‌స్టర్‌తో మాట్లాడేందుకు ప్రయత్నించిన ఆయన అందుబాటులో లేరని రక్షణ మంత్రి చెనాయ్ ఫిర్యాదు చేశారు. "జాగ్రత్తగా వ్యవహరించటమే నా బాధ్యత. మన సైనికపాటవాన్ని కాపాడేదిగానే నా ప్రయత్నం వుంటుంది" అని అన్నారు. సోవియట్ యూనియన్‌లోగాని, తూర్పు యూరప్‌లోగాని ఇటువంటి మార్పులు జరుగుతాయని ఐదేళ్లక్రితం ఎవరూ వూహించలేదు. రేపు ఏమి జరుగుతుందో ఎవరు చెప్పగలరు? అని ఆయన ప్రశ్నిస్తున్నారు.

తాను మితవాదినేనని చెనాయ్ అంగీకరిస్తున్నారు. సోవియట్ ప్రమాదం భవిష్యత్‌లో వుండదనే అంచనాతో నిర్ణయాలు చేయటానికి తాను వ్యతిరేకమన్నారు.

# ఆర్ అండ్ బి ఆఫీసుకు కాంట్రాక్టర్ల తాళాలు

బందరు మార్చి 7: నవవార్త) : యిక్కడి రోడ్లు భవనాల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయానికి శనివారం కాంట్రాక్టర్లు తాళం వేసి తాళం చేతుల్ని కలెక్టరుకు అందజేసినట్లు తెలిసింది.

బందరు డివిజన్‌లో ఈ శాఖ పనుల నిమిత్తం కంట్రాక్టులు తీసుకొని పనులు పూర్తిచేసి బిల్లులు పెట్టి, అవి మంజూరయి, డ్రాచ్చులు లేదా చెక్కులు యిచ్చేందుకుగాను గత ఆరు మాసాలుగా ఇ. ఇ. తమను ఇబ్బందులకు గురిచేస్తున్నారని, బిల్లులు మంజూరు చేయకుండానే వాటా సొమ్ముకు వత్తిడి చేసి వేధిస్తున్నట్లు కాంట్రాక్టర్లు ఆరోపించారు.

కాంట్రాక్టర్లను ఈవిధంగా వేధించే అధికారిని తాము గతంలో ఎరగమని వారు అన్నారు.

ప్రమోషన్ కోసం ఈ ఇ. ఇ. నెళకు మూడు వారాలు హైదరాబాదులో వుండి మంత్రుల చుట్టూ ప్రదక్షిణం చేస్తూ, ఆ ప్రమోషను కోసం ఆర్. అండ్ బి. శాఖకు చెల్లించే ముడుపులను భరించాలని కాంట్రాక్టర్లపై వత్తిడి చేస్తున్నారని కూడా వీరు ఆరోపించారు.

కాంట్రాక్టర్లంతా శనివారం రాత్రి మూకుమ్మడిగా ఇ. ఇ. ని కలిసి చర్చలు జరిపినా, సరైన సమాధానం రానందున కాంట్రాక్టర్లు ఆగ్రహం చెంది తమకు రావలసిన రు 60 లక్షలు చెల్లించనందున నిరసనగా ఇ. ఇ. కార్యాలయానికి తాళం వేసి, తాళం చేతులు కలెక్టరుకు అందజేశామని కాంట్రాక్టర్లు చెప్పారు.

ఇ ఇ. శ్రీ గురునాథం విలేకర్లతో మాట్లాడుతూ గ్రాంటుల్లు సక్రమంగా రావందున కంట్రాక్టర్స్‌కు బకాయిలు చెల్లించలేదని అంగీకరించారు.

## రోశయ్యపై విమర్శకు ఖండన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 7: కెళోరామ్ సిమెంట్ ఫ్యాక్టరీ విద్యుత్‌బోర్డుకు కోటి రూపాయల పెనాల్టీ కట్టాల్సి వస్తే మంత్రి శ్రీ రోశయ్య లంచం తీసుకుని ఆ మొత్తాన్ని తగ్గించారని తె.దే. నాయకుడు శ్రీ గాలి ముద్దుకృష్ణనాయుడు చేసిన ఆరోపణను పి.సి.సి. ఉపాధ్యక్షులు శ్రీ కోట వున్నయ్య తీవ్రంగా ఖండించారు. గాలివారి 'గాలి కబుర్లు'గా ఆ ఆరోపణలను ఆయన త్రోసిపుచ్చుతూ కేవలం కాంగ్రెస్‌పై బురద చల్లాలనే ఉద్దేశ్యంతో ఈ ఆరోపణలు చేస్తున్నారని గత ప్రభుత్వంలోనే అనేక అవినీతి చర్యలు జరిగాయని, ఆయన ప్రత్యారోపణ చేశారు

రామకృష్ణ సినీ స్టుడియో భూమిని శ్రీ రామారావు గజం రు. 15కి కాజేశాడని, దాని ధర ఇప్పుడు గజం రు. 2వేలు అని, ఆయన అన్నారు.

## పంటను తక్కువ ధరకు అమ్మే స్థితి రాకుండా చూడాలి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 7: బియ్యపు నిలువలు, ముద్దతు ధర విషయంలో ముఖ్యమంత్రి డా. చెన్నారెడ్డి భారత ఆహారసంస్థ చైర్మన్ శ్రీ టి.ఎస్. బ్రూకా, పౌరసరఫరాల కమిషనర్ శ్రీ పి.డి. అర్తాలతో చర్చలు జరిపారు. ఈ విషయంలో భారత ఆహారసంస్థ పెద్ద యెత్తున సహకరించాలని ముఖ్యమంత్రి ఆ అధికారులను కోరారు. వ్యవసాయదారులు ఇబ్బందికర పరిస్థితుల్లో పంటను తక్కువ ధరకు అమ్మే స్థితి రాకుండా చూడవలసిన బాధ్యత భారత ఆహారసంస్థదేనని కూడా ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

బియ్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయటంలో జిల్లా యంత్రాంగం తగిన చర్యలను తీసుకుని, భారత ఆహార సంస్థకి తోడ్పడుతున్నదని ఆయన వివరించారు.

సంస్థ చైర్మన్ ముఖ్యమంత్రి సూచనలను అంగీకరిస్తూ, తమ సంస్థ ఇప్పటికే రాష్ట్రంలోని వివిధ జిల్లాలలో 75కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిందని, 14వేల క్వింటాళ్ల బియ్యం సేకరించిందని తెలిపారు.

# తృతీయ ప్రపంచదేశాల సహకారమే శరణ్యం

న్యూఢిల్లీ, మార్చి 7: : ఐక్యం చేయబడిన యూరోపియన్ మార్కెట్ ఏర్పడిన దరిమిలా, ఎదురుకోగల సవాళ్ళను పరిగణించి ఆ సమస్యలను అధిగమించటానికి, యుగోస్లావియా పారిశ్రామిక వ్యవస్థ, భారత్‌తోను, తదితర మూడవ ప్రపంచ వర్గంగా పేర్కొనబడుతున్న దేశాలతోనూ, ఉమ్మడి సహకార బృందాన్ని ఏర్పాటు చేసుకోటానికి సుముఖంగా లేదు.

దాని బదులు, ఐరోపా సమాజం వెలుపల, భారత, తదితర దేశాల మధ్య ఇతోధిక సహకారం ఏర్పాటు కావటం ఆవశ్యకం అని యుగోస్లావియా పారిశ్రామికవేత్తలు భావిస్తున్నారు. ఐరోపా మార్కెట్టు నుంచి 1992లో వచ్చే సవాలును ఎదుర్కోనేందుకు, తగిన వ్యూహాలు లేదా పథకాలను రూపొందించుకోనే నిమిత్తం అటువంటి సహకారం భారత్ తదితర దేశాలు ఏర్పాటు చేసుకోటం యుక్తం అని యుగోస్లావియా పారిశ్రామికవేత్తలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

ఇక్కడ అంతర్జాతీయ ప్లాస్టిక్ ప్రదర్శన- ప్లాస్టిండియా ఫేర్ 1990-లో పాల్గొను నిమిత్తం, వచ్చిన, యుగోస్లావియాలోని రెండు పెద్ద రసాయనిక, పెట్రో రసాయనిక పారిశ్రామిక సంస్థల ఉపాధ్యక్షులు యూ విషయం తెలియజేశారు.

ఆ సంస్థలలో 'ఐ.ఎన్.ఎ. గ్రూప్', అనేది, బరోడాలోని భారతీయ పెట్రో రసాయనాల సంస్థ లిమిటెడ్ (ఐ.పి.సి.ఎల్.)తో, దీర్ఘకాలిక సంబంధం కల్గి వుంది.

ఈ సంస్థ భారత్‌తో మూడు దశాబ్దాల నుంచి వాణిజ్యం సాగిస్తున్నది ఈ సంస్థ, ఐ. పి.సి.ఎల్., రెండూ కూడా "వర్ధమాన దేశాల పెట్రో రసాయనాల పరిశ్రమల పోరం" ఏర్పాటుకు పౌరవ తీసుకొన్న వ్యవస్థాపక సంస్థలు.

ఈ పోరం తొలి సమావేశం గత ఏడాది జూన్‌లో యుగోస్లావియాలో జరిగింది. రెండవ సమావేశం, విన్న ఇష్టట జరిగింది.

భారత వినిలో ఐ.ఎన్.ఎ. ప్రస్తుత టర్నోవరు, ఏడాదికి 4 [illegible] డాలర్ల స్థాయికి పెరిగింది.

ప్రత్యేకరకం పాలీథెరిన్ పరిశోధనా అభివృద్ధి రంగానికి సంబంధించి, ఐ.పి.సి.ఎల్.తో, ఐ. ఎన్.ఎ. దీర్ఘకాలిక ఒడంబడిక కుదుర్చుకొన్నదని, ఐ.ఎన్.ఎ. ప్రతినిధి విలేఖర్లకు తెల్పారు.

కర్నాటకలోని లఘుపరిశ్రమ వ్యవస్థతో, 5 వేల టన్నుల 'కార్బన్ బ్లాక్' ఉత్పత్తికి సంప్రతింపులు సాగుతున్నాయి.

# రేషన్ లంచమూ ఫిర్యాదు లేదే!

న్యూఢిల్లీ, మార్చి 7: : చిన్న, నన్నకారు రైతులు, భూమిలేని సాగుదార్లు, చేతి వృత్తులవారి రుణాలను మాఫీ చేసే సమగ్రమైన పథకాన్ని పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలలో ప్రభుత్వం ప్రకటించగలదని ఆర్థికమంత్రి శ్రీ మధు దండావతే తెలియజేశారు.

తమ మంత్రిత్వ శాఖకు సంబంధించిన పార్లమెంటరీ సంప్రదింపుల కమిటీ, సమావేశంలో శ్రీ దండావతే సోమవారం మాట్లాడారు. వారంరోజులలో రుణాలను మాఫీ చేయాలని కొంతమంది ముఖ్యమంత్రులు చేసిన విజ్ఞప్తిని ప్రస్తావిస్తూ ఆర్థిక సంస్థల రుణ విధానాలను రాజకీయ వరం చేయరాదని కోరారు. రుణసంస్థల విశ్వసనీయత, స్థిరత్వాన్నికాపాడే ప్రమాణాలను రూపొందించడంలో ప్రభుత్వానికి సహాయపడాలని విజ్ఞప్తి చేశారు. తిరిగి చెల్లించే శక్తిగల వారు, బుద్ధిపూర్వకంగా అప్పులను ఎగవేసేవారు ప్రభుత్వ పథకం నుండి ప్రయోజనం పొందకుండా చూసేందుకు ప్రభుత్వం దృఢసంకల్పంతో వున్నదని స్పష్టం చేసారు. ప్రభుత్వ పథకం యొక్క మౌలిక ఆక్రమం చిన్న, నన్నకారు సాగుదార్లకు లాభం కలుగచేసేందుకు ఉద్దేశించినదని తెలిపారు.

ప్రణాళికాబద్ధమైన అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి వున్నదని, ప్రణాళికలకు ప్రభుత్వం తిలోదకాలిస్తుందనే అనుమానాలకు అస్కారం కల్పించరాదని కోరారు.

కొత్త ప్రభుత్వం అధికారంలోకి రావటం, ఎనిమిదివ ప్రణాళిక ప్రారంభమవటం ఒకేసారి జరిగినందున కొంత ఆలస్యం జరిగిందన్నారు. జాతీయ ప్రాధాన్యతలకు సంబంధించి కులంకషంగా చర్చించి ప్రణాళిక అమలును చేపట్టవలసి వుంటుందని తెలియజేశారు.

ధరల పెరుగుదలను అరికట్టాలనే ప్రభుత్వ సంకల్పాన్ని ఆయన పునరుద్ఘాటించారు. దీర్ఘకాల విధానాన్ని రూపొందించటం వల్ల ప్రభుత్వానికి ఆసక్తి లేదన్నారు.

రూపాయి-రూబుల్ మారకంరేట్లకు సంబంధించి సభ్యుల అభిప్రాయాలను ప్రస్తావిస్తూ ఇటీవలనే సోవియట్



ప్రతినిధివర్గం జరిపిన పర్యటన సందర్భంగా జరిగిన చర్చల వివరాలను తెలిపారు.

షేర్ మార్కెట్‌లో ప్రభుత్వం జోక్యం చేసుకుంటున్నదనే కొంతమంది సభ్యుల వాదనను త్రోసిపుచ్చారు. పారిశ్రామిక సంస్థల మధ్య తగాదాలలో ప్రభుత్వానికి ఆసక్తి లేదని తెలిపారు.

ఇటీవల జరిగిన ప్రభుత్వ రంగ ఆర్థిక సంస్థ, జాతీయ బ్యాంక్ అధికారుల సమావేశంలో ఆరోగ్య కరమైన పారిశ్రామిక వాతావరణం కాపాడాలని తాను కోరానని చెప్పారు. స్టాక్ వాతావరణం వివిధ అంశాలపై ఆధారపడి వుంటుందని ఆరోగ్యకరంగా వుండేటట్లు చేసేందుకు ప్రభుత్వం సకల చర్యలను తీసుకుంటుందని చెప్పారు.

## మోటారువాహనాల కాలుష్య నియంత్రణ నిబంధన అమలు

న్యూఢిల్లీ, మార్చి 7: మోటారు వాహనాల నిబంధనల (1989)కు సంబంధించి 116 (2) నిబంధనను మార్చి 1 నుండి అమలు చేయవలసిందిగా అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు, కేంద్రపాలిత ప్రాంతాలకు కేంద్రప్రభుత్వం ఆదేశం పంపింది.

మోటారువాహనాలు విడుదలచేసే కాలుష్యానికి అనుమతించవలసిన పరిమితిని ఈ నిబంధన నిర్దేశిస్తున్నది.

ఒకరోజున యిసరించిన పత్రికల యధ్రియము తన మనంబునకు దా
నొకులకు నవిసేయుటకునికి పర్యాయనము వలసు ధర్మవళముల కిల్పుకి
ఆంధ్రపత్రిక
శివలింకశంభుప్రసాద్
సంపాదకుడు: 1938-1972

## తాలూకాఫీసులు

పూర్వపు తాలూకాఫీసులను పునరుద్ధరించాలని ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి దృఢసంకల్పం వహించినట్లు అవగతమవుతున్నది. ఈ విషయాన్ని మంగళవారంనాడు జరిగిన కలెక్టర్ల సమావేశంలో ఆయన వెల్లడించారు.

తాలూకాఫీసులను పునరుద్ధరించడమంటే మండలస్థాయి రెవెన్యూ పాలనను నీరు కార్పించడమేనని అనుకోవడానికి ఒకింత ఆస్కారం కలుగుతున్నది. అంతేకాదు, అంతిమంగా మండలాల వ్యవస్థకు మంగళంపాడే వుద్దేశమే యిది అని భావించడానికి కూడా వీలుకలుగుతున్నది.

ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి అధికారంలోకి వచ్చినతోడనే మండలాల వ్యవస్థ వ్యయభారం వట్లు ఆందోళనను వ్యక్తం చేసివున్నారు. అయితే తొందరపడి మండలాలను రద్దుచేయవద్దని వివిధ వర్గాల నుంచి వ్యక్తమయిన నలవోను దృష్టిలో వుంచుకుని ఆయన మండలాలపై తమ అసంతృప్తిని లోలోపలే దాచుకుంటూ వచ్చారు. మొన్నటి కలెక్టర్ల సమావేశంలో ఆయన తాలూకాస్థాయి రెవెన్యూ వ్యవస్థ పునరుద్ధరణ గురించి సవివరంగా ప్రస్తావించడంతో మండలాల వ్యవస్థపై వరశువు ప్రయోగించే వుద్దేశం ఆయనకు గాఢంగానే వున్నట్లు అనుకోవలసి వస్తున్నది.

తెలుగుదేశం ప్రభుత్వం మండలాలను ఒక విప్లవాత్మక వ్యవస్థగా ప్రచారంచేసి నెలకొల్పింది. ప్రభుత్వ యంత్రాంగాన్ని మారుమూల పల్లెల్లోని సామాన్యుడి మునివాకిలి వద్దకు తీసుకువెళ్లే వినూత్న వికేంద్రీకృత వ్యవస్థగా మండలాల వ్యవస్థను తీర్చిదిద్దాలని సంకల్పించింది. అయితే ప్రచారంలో చూపిన ఆర్భాటం ఆచరణలో రుజువు కాలేదన్నది వాస్తవం. ముఖ్యమంత్రి డాక్టరు చెన్నారెడ్డి పేర్కొన్నట్టే మండలాలు దేనికి ఏదీ సమగ్రంగా అమరలేదన్నదీ నిజమే. అంత మాత్రాన మండలాల వ్యవస్థకు తిలోదకాలివ్వడం భావ్యమా? అనే ప్రశ్న తలెత్తుతుంది. మండలాల వ్యవస్థ ఆలోచన వుదాత్తమయినదనడంలో ఎవరికీ సందేహం వుండనక్కరలేదు.

ప్రభుత్వశాఖలన్నింటి కార్యాలయాలను మండలకేంద్రంలో నెలకొల్పడం ద్వారా రైతులకు తదితర గ్రామీణ వృత్తులవారికి ఋణాలు మున్నగు సౌకర్యాలన్నీ మండలకేంద్రంలో లభ్యమయ్యేట్లు చూడడం ద్వారా మండలవ్యవస్థను పల్లీయుల కల్పవల్లిగా తీర్చిదిద్దాలన్న ఆలోచన ముమ్మాటికీ మహోన్నతమయినది. అయితే సాధ్యాసాధ్యాలను క్షుణంగా పరిశీలించకుండా పనరుల అందుబాటును గురించి ఆలోచించకుండా అనుకున్నదే తడవుగా మండలాలను అవతరింపజేయడం, ఆ పిదప వాటికి కావలసిన పాంగులను సమకూర్చలేక చతికిలబడడం తెలుగుదేశం ప్రభుత్వ ఘోరవైఫల్యమన్నది కూడా నూటికి నూరుపాళ్లు వాస్తవం. విధులకొరత కారణంగా మండలాలకు నర్పహాంగులు కల్పించడం డాక్టరు చెన్నారెడ్డి ప్రభుత్వానికి కూడా సాధ్యమయ్యే పనికాదన్నదీ నిజమే. ఈ కారణంగా మండలాలకు క్రమంగా మంగళంపాడే వైఖరిని తీసుకోవడం మాత్రం సబబుకాదు. ఈ రోజుకాకపోతే రేపు, రేపు కాకపోతే ఎల్లుండి ఎప్పుడు పనరులు సమకూరితే అప్పుడు మండల కేంద్రాలను పటిష్టంగా తీర్చిదిద్దాలని సంకల్పించితే అది సబబుగా ఉండేది.

వాస్తవానికి మండలాల అవతరణ తరువాత తాలూకా ఆఫీసుల అవసరం తగ్గిపోయింది. తాలూకా స్థాయిలో జరగవలసిన రెవిన్యూ పనులను వివిధ మండల కేంద్రాలు పంచుకొన్నాయి. తాలూకా కేంద్రానికివెళ్లి తహసీల్దారును కలసి జరిపించుకోవలసిన పని చేరువలోని మండల కేంద్రంలోగల మండల రెవిన్యూ అధికారి ద్వారా జరిపించుకోవడం గ్రామస్థులకు తేలికైన పనిగా పరిణమించింది. అంతేకాదు పంచాయితీ సమితులస్థానే ఏర్పడిన మండల ప్రజాపరిషత్తులకు అనుసంధానంగా మండల రెవిన్యూపాలన నెలకొనడం పంచాయితీ విధులు, రెవిన్యూ విధులు చెట్టాపట్టాలు వేసుకొని జమిలిగా సాగుతూ పోవడం నిజంగా ఒక వినూత్న వ్యవస్థను రూపుకట్టింది. పూర్వం తాలూకా కేంద్రం వేరుగాను, సమితి కేంద్రాలు వేరుగాను ఉండిన పరిస్థితికి భిన్నమైన సమస్థాయి రెవిన్యూ-పంచాయితీ వ్యవస్థ మండల కేంద్రాలలో నెలకొన్నది.

మండలాలను రద్దుచేసే ప్రసక్తి లేదని, ఎన్నికైన మండలాధ్యక్షుల పదవీకాలం మరి రెండేళ్లపాటు ఉన్నదని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. పాత తాలూకా వ్యవస్థను పునరుద్ధరించే పక్షంలో మండలవ్యవస్థను ఏమి చెయ్యాలి? గతంలో మాదిరిగా పంచాయితీ సమితులను పునరుద్ధరించాలా? అసెంబ్లీ నియోజకవర్గాన్ని పరిధిగా తీసుకొని మాధ్యమికస్థాయి పంచాయితీ వ్యవస్థను పునర్వ్యవస్థీకరించాలా అనే అంశాల పరిశీలనకు ఒక కమిటీని ప్రభుత్వం నియమించనున్నదని రూఢి అవుతున్నది. ఆ కమిటీ సిఫార్సులు వెలువడేంతవరకు మండల వ్యవస్థను ఇలాగే కొనసాగిస్తారన్నది స్పష్టపడుతున్నది. అయితే మండల కేంద్రాలలో నర్పహాంగులూ కల్పించే పనికి మాత్రం స్వస్తి చెబుతారని కూడా తేటతెల్లమవుతున్నది.

శిస్తువసూలు, భూముల రికార్డుల నిర్వహణ, కాపాడడం ప్రధాన విధులుగా ఉన్న రెవిన్యూ వ్యవస్థగానే పూర్వపు తాలూకాల వ్యవస్థ గణతికెక్కింది. పీర్కాలు, తాలూకాలు, రెవిన్యూ డివిజన్లుగా జిల్లాను విభజించిన ఈ వ్యవస్థను పునరుద్ధరించాలనుకోవడంలో భూమిశిస్తు వసూలు, భూరికార్డులకు సంబంధించిన పనులను పకడ్బందీగా నిర్వహించేటట్లు చేయాలని ముఖ్యమంత్రి భావిస్తూ ఉండవచ్చు. ఈ నూతన వ్యవస్థలో ప్రస్తుత మండలాలకు రెవిన్యూ రంగంలో పూర్వపు పీఠర్కాలకు మించినస్థాయి లభించకపోవచ్చు. అయితే పంచాయితీరాజ్‌ద్వారా స్థానిక స్వపరిపాలనా వ్యవస్థ వేలూనుకొని విస్తరించడం ప్రారంభించిన తర్వాత రెవిన్యూ పంచాయితీ వ్యవస్థల మధ్య సమన్వయం సాధించవలసిన అవసరం పెరిగింది. ఈ అవసరాన్ని మండలాలు తీర్చగలిగేటంత మంచిగా తాలూకాలు నెరవేర్చగలవా? అయితే ప్రభుత్వం అట్టడుగు పల్లెప్రజలకు జవాబుదారీగా ఉండే విధంగా క్రిందిస్థాయి వరకు ప్రభుత్వపాలనను వికేంద్రీకరించే లక్ష్యంతో అవతరించిన మండల వ్యవస్థను వీరుగార్చించడం ఎంతవరకూ సబబో కూలంకషంగా అన్ని వైపులనుంచీ ఆలోచించిన తర్వాతనే తగు నిర్ణయాలు తీసుకోవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నది.

## వక్ఫ్ శాఖ పని తీరు

మసీదు, దర్గా, ఇమాంబర, దర్గా, కంగాహ్, మక్బరా, ఖబరస్తాన్, ముసాఫిర్‌ఖానా, ఆషిర్‌ఖానా మొదలగునవన్నీ ముస్లిం మత సంస్థలు. మహమ్మదీయ చట్టంచే గుర్తింపబడిన దైవ సంబంధమయిన ఈ మత సంస్థలకు శాశ్వత దానంగా ఒక వ్యక్తిచే ఇవ్వబడిన స్థిర లేక అస్థిర ఆస్తులనే 'వక్ఫ్' అంటారు. అంటే 'వక్ఫ్' అనగా దైవ ఆస్తి అని తెలుస్తుంది. ఇటువంటి దైవ ఆస్తుల సంరక్షణ కోసం ప్రభుత్వం 'వక్ఫ్' అను ఒక శాఖను ఏర్పరచినది. ప్రస్తుతము వక్ఫ్ శాఖ అజమాయిషీ క్రింద ఎక్కువ ఆస్తులు చేరి ఉన్నప్పటికీ దైవ సంబంధమయిన కొన్ని ఆస్తులు స్వతంత్ర ప్రతిపత్తితో కల్గి ఉన్నాయి. ఉదాహరణకు రాజస్థాన్ రాష్ట్రములోని 'అజ్మీర్ ఖ్వాజాగరీబున్నవాజ్ దర్గా' ఇలాటిదే.

మన దేశములో అనేక వేల కోట్ల రూపాయల విలువగల ఆస్తులు వక్ఫ్ శాఖకు చెంది ఉన్నవి. వక్ఫ్ సంరక్షణార్థం కేంద్ర ప్రభుత్వం 1954లో ఒక చట్టం (నెంబరు 29, తేది 24-5-1954) చేసింది. దాని ఆధారంగానే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1974లో వక్ఫ్ రూల్సుకు సంబంధించి ఒక జి.ఓ. (ఎస్.నెం. 713 రెవిన్యూ (వక్ఫ్) తేది 3-8-1974) విడుదల చేసింది. తరువాత కేంద్రప్రభుత్వము 1954 చట్టము నకూ అనుబంధముగా 'వక్ఫ్ అమెండ్‌మెంట్ ఆక్ట్, 1984' (చట్టము నెం. 69 తేది 10-10- 1984)ను కూడా ప్రవేశపెట్టినది.

ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు 500 కోట్ల రూపాయల వక్ఫ్ ఆస్తులున్నాయి. పూర్వం నుండి ప్రతి ఆస్తి సంక్రమణమూ ఒక 'ముతవల్లి'ని ఏర్పాటు చేయడం జరిగినది. ముతవల్లి ఆ ఆస్తిద్వారా వచ్చు ఆదాయమును సేకరించి, ఆస్తికి సంబంధించిన మతసంస్థ అభివృద్ధికి, కార్యనిర్వహణకు, స్థానిక సాంఘిక సేవా సంస్థలు ప్రారంభించుటకు ఖర్చు చేస్తూ, వక్ఫ్ శాఖకు 6 శాతం 'వక్ఫ్‌ఫండ్'ను, రెవిన్యూ శాఖకు 'ల్యాండ్ రెవిన్యూ సర్‌ఛార్జి' పైకమును, స్థానిక స్వపరిపాలన సంస్థలకు పన్నులు చెల్లిస్తూ, మిగిలిన పైకమును విల్వచేస్తూ, జమాఖర్చులు వ్రాస్తూ, వక్ఫ్ శాఖ ఆడిటర్లచే తనిఖీ చేయించుచూ, ప్రతి సంవత్సరము బడ్జెట్ తయారు చేయాలని ప్రభుత్వ ఆదేశాలయున్నవి.

కాని ప్రభుత్వ ఆదేశాలకు భిన్నముగా చాలా మంది ముతవల్లీలు వక్ఫ్ ఆస్తులను విక్రయించడం, కుటుంబ ఆస్తుల రీతిగా కుటుంబములోని వ్యక్తులచే భాగపరిష్కారములు చేసుకొనడం జరిగినది. ముతవల్లీలు లేనిచోట్ల ఆస్తులు ఇతరుల ఆధీనం కావడము అయినది. ప్రభుత్వ వివరణలు బట్టి వక్ఫ్ ఆస్తులలో చాలా భాగము దురాక్రమణ క్రింద కలవని అర్థమగుచున్నది. ఈ దురాక్రమణలకూ, వక్ఫ్‌శాఖ బలహీన స్థితికి కారణము సాధారణ ముస్లిం వ్యక్తికి వక్ఫ్‌ను గూర్చిన అవగాహన లేకపోవడమే.

మన రాష్ట్రప్రభుత్వం 1964లో ఒక కమిషనర్‌ను నియమించి వక్ఫ్ ఆస్తుల పూర్తి వివరములు సేకరించినది. వక్ఫ్ కమిషనర్ రిపోర్టువల్ల మన రాష్ట్రములో దాదాపు రు. 300 కోట్ల ఆస్తులు వక్ఫ్ శాఖ ఆధీనములోనూ మిగతా 200 కోట్ల రూపాయల ఆస్తులు దురాక్రమణ క్రింద నున్నవని తెలియుచున్నది. ప్రస్తుతము వక్ఫ్‌శాఖలోని ఆస్తులు ముతవల్లీల కమిటీల అజమాయిషీలోయున్నను అవి సరి అయిన పంథాలో నడవక అస్తవ్యస్తముగా యున్నవి.

ప్రతి జిల్లాలో వక్ఫ్‌శాఖ క్రింద పని చేయుటకు ఒక ఇన్‌స్పెక్టరును, ఒక సేవకును నియమించారు. వీరు కేవలం జిల్లాలోని ముతవల్లీల, కమిటీల నుండి వక్ఫ్‌ఫండు 6 శాతం వసూలు చేసి, జీతభత్యములు తీసుకొనుట తప్ప జిల్లాలోని ముస్లిం ప్రజలకు వక్ఫ్ సమాచారములు తెల్పి, ప్రజలను చైతన్యవంతులుగా చేయగల ఏ కార్యక్రమమును వీరు నిర్వహించడంలేదు. వీరి నియామకం విద్యార్హతలను బట్టి జరుగలేదు. రాష్ట్ర వక్ఫ్ బోర్డుకు చెందిన అధికార, అనధికార వ్యక్తుల సిఫారసుల మీద నియమింపబడిన వారేకాని, వక్ఫ్‌ను గూర్చిన అవగాహన కలవారు మాత్రము కాదు. జిల్లా వక్ఫ్ సాధారణ సమావేశములలోను, ఇతర కార్యక్రమములలోను, వీరు కార్యదర్శిగా వ్యవహరించిననూ, వీరు జిల్లా వక్ఫ్ కమిటీ అధ్యక్షుల వారి బంధుత్వాల వలె కనబడుదురే కాని, అధికార దృక్పథము వీరి యందు ఏకోశానా కానరాదు.

ఇక రాష్ట్ర వక్ఫ్‌బోర్డు పరిస్థితిని గమనించిన ప్రభుత్వం మారినపుడు వక్ఫ్ బోర్డు కమిటీ మారడం, వక్ఫ్‌శాఖా మంత్రి తలచినపుడు కమిటీ పునర్వ్యవస్థీకరణ జరుగుతుంది. వక్ఫ్ అంటే ఏమిటో తెలియని మంత్రులు, కమిటీ చైర్మన్లు, సభ్యులు అప్పుడప్పుడు పరిపాలనలోకి వచ్చి, పోవుట, చూచుచున్నాం. వక్ఫ్‌బోర్డులో పూర్తిగా రాజకీయాలు చోటుచేసుకొన్నాయి.

రాష్ట్ర వక్ఫ్‌బోర్డు కార్యాలయంలో దాదాపు 180 మంది సిబ్బంది పని చేయుచున్నారు. సిబ్బందిలో చాలా మంది పనికంటే ఇతర వాటిపై ఎక్కువ ప్రాధాన్యత ఇస్తూయుంటారు. ఇతర వాటిని గూర్చి తెలిసికొనుటకూ వక్ఫ్ బోర్డు కార్యాలయమునకూ స్వయముగా పోయి చూడవచ్చు. కార్యాలయ పరిస్థితిని గమనించిన వక్ఫ్‌బోర్డును వక్ఫ్ బోర్డు అని అనుటలో ఏలాటి సందేహములేదు. వక్ఫ్‌బోర్డు పరిస్థితి పూర్తిగా మారవలసిన అవసరము ఎంతైనా యున్నది.

జిల్లా కమిటీకి ప్రెసిడెంటుగా ఆ జిల్లాకు చెందిన వ్యక్తిని, రాజకీయ దృక్పథముతో రాష్ట్ర వక్ఫ్‌బోర్డు నామినేటు చేయడం, జిల్లా కమిటీ ప్రెసిడెంటు అయిన వ్యక్తి తన జిల్లాలోని అధికార రాజకీయ పార్టీకి చెందిన కొందరిని సభ్యులుగా చేర్చుకొని కమిటీని ఏర్పాటు చేసుకొనుట చూచుచున్నాము. ఈ సభ్యులలో కొంతమందికి సాంప్రదాయ సిద్ధమైన ముస్లిం మూర్తిమత్వము మచ్చుకైనా కానరాదు. వక్ఫ్ అవగాహన కల గంభీర, ధీర, వీర యువకిశోరములు ఈ కమిటీలో కానరావు. అలంకారముగా పదవులనధిష్టించి, ఉత్సవ విగ్రహము వలె నుండు వృద్ధ, ధనిక, అనామక వ్యక్తులు కమిటీల నుంచి తొలగినచో వక్ఫ్ కార్యక్రమములు దేదీప్యమార్గములో సాగి, ముస్లింలు చైతన్యవంతులు అగుటకు అవకాశం ఏర్పడుతుంది.

వక్ఫ్ అభివృద్ధికి, తద్వారా ముస్లిం పేదల మత సంస్థల శ్రేయస్సుకూ వక్ఫ్ అంటే ఏమిటి? ఆస్తులు ఏ రూపములో ఎచ్చట ఎచ్చట గలవు? అవి ఎవరి ఆధీనములోనున్నవి? అను విషయములు సామాన్య ముస్లింకూ తెలియాలి. అందుగానూ వక్ఫ్ ఆస్తులను సూచించే గజెట్ పబ్లికేషన్ కాపీలు, 1964లో జరిగిన కమిషనర్ సర్వే రిపోర్టులు, వక్ఫ్ చట్టముల పుస్తకములు అందరికీ అందుబాటులో యుండాలి. ప్రతి వక్ఫ్ ఆస్తికి ముతవల్లిని గాని, కమిటీనిగాని ఏర్పాటు చేయాలి. స్థానిక కమిటీలకు ప్రోత్సాహ, సహాయ సహకారములు ఇవ్వాలి. కమిటీల నుండి వచ్చు ప్రతి సమాచారముపై బోర్డు తగు చర్య తీసుకోవాలి. ప్రస్తుత పద్ధతిని తొలగించి కమిటీలకూ 3 సంవత్సరముల వ్యవధిని ఇవ్వాలి. తర్వాత ఎన్నికలు జరిపించాలి.

స్థానిక కమిటీలు, వక్ఫ్ ఆక్ట్ 36ఎ, 36బి, నిబంధనల ప్రకారము దురాక్రమణ జరిగిన ఆస్తులను జిల్లా కలెక్టరుకూ రిక్విజిషన్ లెటర్లు సమర్పిస్తూ వారి సహాయముతోను, తదుపరి న్యాయశాఖ సహాయముతోను, స్వాధీనపరచుకోవాలి. తర్వాత 15ఎ, 15బి, 15సి. 15డి. నిబంధనల ప్రకారము సక్రమరీతిలో వక్ఫ్‌కూ సంబంధించిన ప్రతి వ్యక్తి క్రమించిన, వక్ఫ్ నుండి వచ్చే ప్రతిఫలంతో జీవిస్తిం ప్రజలు, సంస్థలు, అభివృద్ధికి రాగలరు.

-డి. అబ్దుల్ జబ్బార్

## "చిత్ర" విచిత్రం

పూర్వం విడుదలైన మన సినిమాల గురించి అడ్వర్టయిజ్‌మెంట్‌లలో "ప్రేక్షకాదరణ పొందుతున్న 10వ వారం అని, విజయవంతంగా నడుస్తున్న 20వవారం అని, 25వ వారం" అని, నిర్మాతలు, మనంగా చెప్పుకొనే వారు. కాని ప్రస్తుతం వస్తున్న సినిమాలు అన్ని విషయాలలోను 'ఫాస్ట్'గానే వుంటున్నాయి. అలాగే సినిమా హాళ్లల్లో ఆడడంతో సహా. ఎందుకంటే ప్రస్తుతం వస్తున్న కొన్ని సినిమా ప్రకటనల్లో "హౌస్‌ఫుల్ కలెక్షన్లతో నడుస్తున్న 10వ రోజు, 20వ రోజు, 25వ రోజు" అని అబ్బురంగా చెప్పడం కనబడుతోంది. భవిష్యత్తులో వచ్చే సినిమాల గురించి "క్రిక్కిరిసిన ప్రేక్షకులతో నడుస్తున్న 20వ ఆట, 30వ ఆట, 50వ ఆట" అనే అడ్వర్టయిజ్‌మెంట్లు వచ్చినా ఆశ్చర్యం లేదనుకోండి. ఈ స్పీడు సినిమాల యుగంలో కూడా మరాఠీ నటుడు, నిర్మాత, దర్శకుడు దాదాకొండ్కే నడుపగా ఎనిమిది స్పిల్‌బాల్లో సినిమాలు తీసి ప్రపంచరికార్డు సృష్టించారు. ఈ సినిమాలన్నిటినీ ఆయన మరాఠీ భాషలోనే తీశారు.

## ఉజ్బెక్ భాషలో కురాన్ ప్రచురణ

ఉజ్బెక్ భాషలో తొలిసారిగా వచ్చే సంవత్సరం కురాన్ ప్రచురణ జరగనున్నది. సోవియట్ దేశంలో ఇటీవల సంభవించిన మార్పుల వల్ల ఈ ప్రచురణ సాధ్యమైందని తెలుస్తోంది. కురాన్‌ను ప్రొఫెసర్ ఇన్నుతుల్లా అబ్దుల్లయేవ్ ఉజ్బెక్ భాషలోకి అనువదిస్తున్నారు. తొలి విడతలో రెండు లక్షల కురాన్ ప్రతులను ముద్రిస్తారు.

## మానవ హక్కులు

ఘనం నిత్యం "హక్కులు విధులు, బాధ్యతలు" అనే పదాలు వింటుంటాం. విధులు, బాధ్యతలు కాలగతిలో వ్యక్తికి సంక్రమిస్తాయి. కాని జన్మతః లభించే హక్కులు కొన్ని ఉన్నాయి. పుట్టుకతో మానవునికి లభించే హక్కులను తగ్గించుటకు వీలులేదు. అవి సహజంగా, తప్పనిసరిగా, తిరుగులేనివిగా సంక్రమించే హక్కులు. ఈ హక్కులను ప్రాథమిక హక్కులంటూ వివిధ దేశాల రాజ్యాంగాలలో రూపొందించబడ్డాయి. వివిధ దేశాల రాజ్యాంగాలలో ఈ హక్కుల విషయంలో అక్కడక్కడ స్వల్ప తేడాలు కన్పించవచ్చు. కొన్ని సందర్భాలలో తేడాలు హెచ్చుగా నుండవచ్చు. ఏమైనా, వివిధ దేశాల రాజ్యాంగాలలో పౌరులకు ప్రాథమిక హక్కులు ప్రదానం చేయబడినట్లుగా సృష్టీకరింపబడుతోంది. పౌరునకు (మానవునకు) హక్కులు ప్రదానం చేయబడినట్లుగా పేర్కొనడం విడ్డూరంగా కనిపిస్తుంది. "మానవునికి జన్మతః లభించిన హక్కులను గౌరవించి మానవ ధర్మంగా అమలు చేయబడుతాయి" అని రాజ్యాంగాలలో పేర్కొనడం సముచితంగాను, మానవ ప్రకృతి కనుగుణంగాను వుంటుంది. ఈ హక్కులు ప్రభుత్వాల దయాదాక్షిణ్యాలతో, ఏదో కానుకగా ప్రసాదింపబడేవికావు.

ఐక్యరాజ్యసమితి (యు.ఎన్.ఓ.) జనరల్ అసెంబ్లీ మానవ హక్కుల సంరక్షణ గురించి వాలుగు దశాబ్దాల క్రితమే ప్రకటన చేసింది. 1948 సంవత్సరంలోనే ఈ ప్రపంచ సంస్థ ప్రకటించింది- "ప్రతి వ్యక్తి ఏ ప్రాంతవాసి అయినానరే, రాజకీయ, మత, పౌర స్వాతంత్ర్యాన్ని పొందే హక్కు వుందని, ఇది ఆర్థిక, సాంఘిక, సాంస్కృతిక హక్కులకు తోడుగా, అదనంగా లభిస్తుందని-...ఎంతటి ఉదాత్త ఆశయంతో ఐక్యరాజ్య సమితి పైప్రకటన చేసినా, ఫలితం అత్యంత నిరాశాజనకంగా ఉంది. కారణం? ఈ ప్రకటనను అమలు చేయడానికి తగిన, శక్తివంతమైన యంత్రాంగం ఏదీ ఐక్యరాజ్యసమితికి లేకపోవడం, ఐక్యరాజ్య సమితిలోని సభ్యదేశాలు స్వార్థదృష్టితో, సంకుచిత దృక్పథంలో, దోపిడీ మనస్తత్వంతో ప్రవర్తిస్తున్నాయి. ఐక్యరాజ్యసమితి తీర్మానాన్ని వేశాక్షరాల అక్షర జపమాలగా భావిస్తున్నాయి.

ధర్మరక్షణార్థం, న్యాయపరిరక్షణకై ఏర్పడ్డ అంతర్జాతీయ సంఘాలు తమ లక్ష్యాలను ఏ మేరకు సాధిస్తున్నాయి? తమ లక్ష్య సాధనకు ఏ స్థాయిలో కృషి చేస్తున్నాయి? ఉదాహరణకు- లండన్‌లో ఉన్న "అమ్నెస్టీ ఇంటర్‌నేషనల్" (అంతర్జాతీయ క్షమాభిక్ష వ్యవస్థ) నిందలకతీతంగా వుండలేకపోతోంది. అంతర్జాతీయ క్షమాభిక్ష విషయంలో ఎంత వరకు విజయవంతమైంది అనే విషయం ప్రశ్నార్థకంగా ఉండగా,- పాశ్చాత్యదేశాలవైపు పక్షపాత బుద్ధి కలిగి ఉండని, సోషలిస్టు దేశాలలో జరిగే సంఘటనలను గోరంత వాటిని కొండంతలుగా చిత్రిస్తుందని, అలాగే తృతీయ ప్రపంచంలో వున్న తటస్థ దేశాలలో జరిగే సంఘటనలను వక్రీకరిస్తూ, దుష్ప్రచారానికి తావిస్తుందనే నిందలకు "అమ్నెస్టీ ఇంటర్‌నేషనల్" గురి కావడం అందరికీ తెలిసిన విషయమే.

ప్రపంచంలో శక్తివంతమైన ప్రజాస్వామ్యంగా పేర్కొనబడే అమెరికా (యు.ఎస్.ఏ.) లో జాతి విచక్షణ కొనసాగుతోంది. గతంలో ఆదేశంలోని "అలబామా" రాష్ట్ర గవర్నరు (శ్వేత జాతీయుడు) నీగ్రో విద్యార్థుల విషయంలో ప్రవర్తించిన తీరు ఫెడరల్ ప్రభుత్వానికి ఎదురు తిరిగిన పద్ధతి,- తుదకు అమెరికా ఫెడరల్ సేనలు అచ్చట దిగి, పరిస్థితిని అదుపులోకి తెచ్చిన విషయం మనకు తెలిసిందే. ప్రజాస్వామ్యాన్ని, స్త్రీ, పురుష సమానత్వాన్ని గురించి మాట్లాడే అమెరికా (యు.ఎస్.ఎ.) కు నేటి వరకు "స్త్రీ" అధ్యక్షురాలుగా ఎన్నుకోబడలేదు. ఒక నీగ్రో ప్రెసిడెంట్‌గా ఎన్నుకోబడలేదు.

దక్షిణాఫ్రికాలో తాండవిస్తున్న జాతి విచక్షణ, రంగు భేదం గురించి ప్రత్యేకంగా వివరించనవసరం లేదు. ఐక్యరాజ్య సమితిలో సభ్యురాలు, శక్తివంతమైన "సెక్యూరిటీ కౌన్సిల్"లో సభ్యురాలైన బ్రిటన్ యొక్క మద్దతు దక్షిణాఫ్రికాకు ఎలా లభిస్తుందో జగమెరిగిన బహిరంగ రహస్యం.

కాగా, మానవ హక్కుల ఉల్లంఘన వివిధ రకాలుగా జరుగుతోంది. భారతదేశంలో పారిజనులను, నిమ్నజాతులను చిన్నచూపు చూడడం, భర్త మరణిస్తే భార్య కూడా భర్తననుసరించి పరలోకయాత్రచేయాలనే "సతి సహగమన" సిద్ధాంతం, పెట్టి చాకిరీ, దోపిడీ, దనికులకు, పలుకుబడికలవారికి, సమాజంలో ఇవ్వబడుతున్న ప్రత్యేక గౌరవ పీఠాలు, అర్హతలు, పురుషునికంటె తక్కువ స్థాయిలో స్త్రీని చూడడం, మానభంగాలు, దోపిడీలు, హత్యలు, బాలల, స్త్రీల క్రమ్మకాలు, ఇలా ఎన్నెన్నో, అన్నీ మానవుల హక్కులను కాలరాచేవి. తోటి మానవుల జీవితాల్ని నరకప్రాయంగా మార్చే ఘోర అమానుష సంఘటనలు.

మానవ హక్కులను ఉల్లంఘిస్తున్న ప్రభుత్వాలను ఎవరైనా అరికట్టగలుగుతున్నారా? మానవహక్కుల కమిషన్లు ఏమైనా ఆపకలుగుతున్నాయా? ఐక్యరాజ్యసమితి ఏమైనా చేయకలుగుచున్నదా? మానవ హక్కులను తృణీకరించే ప్రభుత్వాలు నిర్భయంగా, నిరాఘాటంగా తమ రాక్షస కృత్యాలను కొనసాగిస్తున్నాయి.

చట్టాలను తమ అవసరాలకొరకు, తమ అధికార సుస్థిరతకొరకు మార్చుకొంటూ, మానవహక్కులను విస్మరిస్తూ, ఉల్లంఘిస్తున్న ప్రభుత్వాలు ఉన్నాయి. ఇదంతా చట్టం పేరుతో శాంతి భద్రతల పరిరక్షణ వినాదంతో విశృంఖలంగా విజృంభిస్తున్న "స్టేట్ వయలెన్సు" (ప్రభుత్వ హింసాకాండ). పౌర హక్కుల సంఘాల అనుమతి, ఆందోళన, ప్రభుత్వ హింసాకాండను ఆపలేకపోతున్నాయి.

నియంతృత్వ పరిపాలన సంగతి అటుంచండి. ప్రజాస్వామ్యం పేరుతో, ఎన్నికల ద్వారా అధికారానికి వచ్చిన ప్రభుత్వాలు మానవ హక్కులను గౌరవించనప్పుడు చేయగలిగిందేమిటి? "ఎన్నికల ద్వారా ప్రజా ఓట్ల బలం ద్వారా అధికారంలోకి వచ్చాం, మేము మంచి అనుకున్నది చేస్తున్నాం. ప్రజలు మాకు అధికారాన్ని కట్టబెట్టారు." అని అంటాయి ఆ ప్రభుత్వాలు. మానవ హక్కులను తృణీకరించే ఆ ప్రభుత్వాలు దిగి పొమ్మంటే దిగిపోవు. ఎన్నికల ద్వారా అధికారానికి వచ్చిన ఆ ప్రభుత్వాలకు అధికారంలో కొనసాగే హక్కు ఉంది. మరి, పౌర హక్కులు మంటగలిసి పోతున్నాయే! పౌర హక్కుల రక్షణకు, అమలుకు ఏ మార్గమున్నది?

కొంతమంది వ్యక్తులు, కొన్ని సంస్థలు, కొన్ని రాజకీయ పార్టీలు మానవ హక్కులను ఉల్లంఘిస్తున్నాయంటే, ఆ విషయం ఒక స్థాయికి చెందినట్టిది. కాని ప్రభుత్వమే మానవ హక్కులను గౌరవించడం లేదంటే ఈ విషయం అతి తీవ్రస్థాయికి చెందినది.

పౌర హక్కులను సమాధికట్టే నియంతృత్వ ప్రభుత్వాలను పొమ్మంటే పోవు. పౌర హక్కులను ఖూనీ చేస్తే, "ఎన్నికల ద్వారా అధికారంలోకి వచ్చిన ప్రజాస్వామ్య ప్రభుత్వాలుతమ "అప్రజాస్వామ్య" చర్యలను విడనాడమంటే విడనాడవు. ఏ దేశంలోని ఏ ప్రభుత్వాన్ని, మానవ హక్కులను సక్రమంగా అమలు పరచమని నిర్దేశించి అమలు చేయించగల స్థితిలో లేదు ఐక్యరాజ్యసమితి (యు.ఎన్.ఓ.). ఈ నిరాశా, నిస్పృహల నేపథ్యంలో మానవాళికి "ఆశాజ్యోతి' ఎచ్చటా ఏ రూపంలోనూ కన్పించదా?

మంచి చట్టాలెచ్చటైనా ఉన్నా, అవి చట్టాల గ్రంథంలో అలంకార ప్రాయంగా ఉండి, ఆచరణలో "శూన్యంగా" వుండడం శోచనీయమైన విషయం.

ఈ పరిస్థితులలో, మానవ హక్కులను గుర్తించనేనీ, వాటిని అమలు పరిచేలా చేయగలిగింది మానవాళిలో గర్భితమైవున్న "మానవశక్తి" అనేది నిస్సందేహం, నిర్వివాదం.

అసంతృప్తి, దుర్భరబాధలు, సహజంగా విప్లవానికి దారితీస్తాయి. తాజాగా కమ్యూనిస్టు చైనాలోని పరిణామాలు యావత్ ప్రపంచ దృష్టిని ఆకర్షించాయి. విప్లవం వచ్చిన రోజున దానిని ఎవరూ ఆపలేరు. అగ్నిపర్వతం బ్రద్దలై "లావా" మాదిరిగా అది పొంగి పొరలినప్పుడు సహజంగానే చెడు దగ్ధమైపోతుంది. దీనిని "మానవహక్కుల సంహారకులు" ఎంత త్వరితంగా గుర్తిస్తే అంత మంచిది. మానవ హక్కుల దోపిడీదారంతా "పిడికెడు మైనారిటీ!! బాధితవారాలు మహాసాగరతుల్యమైన "మెజారిటీ" ఎప్పటికైనా మెజారిటీ దృక్పథం, కోర్కెలు, ప్రయత్నాలే నెగ్గుతాయి.

ప్రభుత్వాల నుండి, మానవ హక్కుల సంఘాల నుండి, అంతర్జాతీయ సంస్థల నుండి, కడకు ఐక్యరాజ్య సమితి నుండి మానవ హక్కుల సంరక్షణ విషయంలో "కంటి తుడుపు" కంటె మించిన సహాయం ఆచరణలో కన్పించని ఈ సమయంలో చేయవలసింది ఏమీలేదా?

లేకపోలేదు. మానవ హక్కుల దోపిడీదార్లను సామాజికంగా బహిష్కరించాలి. ఆర్థిక ఆంక్షలను వారిపై విధించాలి. దైనందిన జీవన విషయంలో "మానవ హక్కుల హంతకుల"తో సమాజం పూర్తిగా సహాయనిరాకరణోద్యమం పాటించాలి. మానవ హక్కుల "గోరీ" నిర్మించే ప్రభుత్వాల విషయంలో కూడా అంతే. మానవ హక్కులు పునరుద్ధరింపబడేవరకు, దోపిడీ మనస్తత్వపు ప్రభుత్వాలతో ప్రజలు సహకరించకూడదు. పవిత్ర సత్యాగ్రహోద్యమాన్నిస్తుది వరకు దీర్ఘాత్తంగా, అవిచ్ఛిన్నంగా కొనసాగించాలి. మానవ హక్కులు పునరుద్ధరింపబడేవరక

# తెలుగువర్సిటీకి యు.జి.సి గ్రాంటు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, మార్చి 7:

తెలుగు విశ్వవిద్యాలయానికి విశ్వవిద్యాలయాల గ్రాంట్ల సంఘం గుర్తింపు ఇచ్చిందని, 20 లక్షల రూపాయల అర్హి కనహాయాన్నికూడా యు.జి.సి. మంజూరుచేసిందని రాష్ట్ర ఉన్నత విద్యా మండలి అధ్యక్షుడు ప్రొఫెసర్ జి.జె.వి. జగన్నాథరాజు ఒకప్రకటనలో తెలిపారు.

దీనిలో పదిలక్షల రూపాయలను లైబ్రరీసామాగ్రికి ఖర్చుచేయడానికి యు.జి.సి. గ్రాంటుగా అనుమతించిందని ఆయన తెలిపారు.

తెలుగు విశ్వవిద్యాలయం గుర్తింపులో యు.జి.సి. అధికారులతో తాను ఇటీవల ఢిల్లీలో చర్చలు జరిపినట్లు ఆయన తెలిపారు.

# "రోడ్లబాండ్లు" సేకరిస్తాం అనుమతి యివ్వండి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, మార్చి 7:

రాష్ట్రంలో రహదారుల అభివృద్ధికి "రోడ్లబాండు"ల ద్వారా నిధుల సేకరణకు అనుమతి ఇవ్వవలసిందిగా ముఖ్యమంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డి కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ మదుదండావతేను కోరారు.

ముఖ్యమంత్రి డా.రెడ్డి ఈ మేరకు ఈ నెల 6వ తేదీన కేంద్ర ఆర్థిక మంత్రికి ఒక లేఖరాస్తూ రోడ్డు సౌకర్యాలను రాష్ట్రంలో మెరుగువరచడానికి ప్రత్యామ్నాలు ఆర్థిక వనరుల విషయమై గత కొద్దికాలంగా తాను యోచిస్తున్నానని, ఇరిగేషన్ విద్యుత్ రంగాలతోపాటు సాంఘిక సంక్షేమ కార్యక్రమాలకు నిధులు అధికంగా ఖర్చుచేయవలసి వున్నందున నిధుల కొరత ఉన్న దృష్ట్యా రోడ్లు అభివృద్ధికి నిధులను సేకరించవలసివున్నదని వివరించారు.

ప్రజలు ఇటువంటి బాండ్లకు పెట్టుబడి పెట్టడానికి తగిన డబ్బు ఉన్నదని ఈ నిధులను సేకరించడానికి అనుమతి ఇవ్వవలసిందిగా ముఖ్యమంత్రి కేంద్ర ఆర్థిక మంత్రికి రాసిన లేఖలో పేర్కొన్నారు.

కేంద్రప్రభుత్వం ఏడవ పంచవర్షప్రణాళిక కాలంలో ప్రభుత్వరంగ సంస్థలు బాండ్లద్వారా నిధులను సమీకరించడానికి జరిగిందని రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థలు కూడా ఈ విధమైన బాండ్ల ద్వారా నిధుల సేకరణకు ఎక్కువ అవకాశాలు ఉన్నాయని ఆయన ఈ లేఖలో తెలిపారు.

రోడ్లు అభివృద్ధిచేసే సంస్థలకు ఈ బాండ్ల ద్వారా నిధులను సేకరించడానికి అనుమతి ఇవ్వాలని ఆయన ఈ లేఖలో కోరారు.

కేంద్రప్రభుత్వం జారిచేస్తున్న బాండ్ల నిబంధనలు రాష్ట్రప్రభుత్వం జారీచేయబోయే బాండ్లకు కూడా వర్తింప చేయాలని ఆయన లేఖలో కోరారు.

# పన్ను మినహాయింపు పెంచాలి

మద్రాసు, మార్చి 7:

ఆదాయపు పన్ను రేటును 50 వేలకు పెంచవలసిందిగా ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఐ.ఎన్.టి.యు.సి) నాయకుడు జి. రామానుజమ్, కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి శ్రీ మధు దండావతేను కోరారు.

ఉద్యోగులలో ఎక్కువ మంది ఇంటి అద్దెలకే ఎక్కువ మొత్తాలను చెల్లిస్తున్నారని, చెల్లించిన దానిలో పెద్దమొత్తం ఆదాయంపన్ను పేరుతో ప్రభుత్వానికే దక్కుతోందని దీనివల్ల మధ్య తరగతి ప్రజల కొనుగోలు శక్తి దెబ్బతింటుందని విలేఖరులతో మాట్లాడుతూ శ్రీ రామానుజమ్ అన్నారు.

దేశంలో రెండు మిలియన్ ఉద్యోగులు డియర్‌నెస్ అలవెన్సు విషయమై కమిటీకి మూడుసార్లు నివేదించగా అలవెన్సుల జారీకి అధికారులు ఆదేశాలిచ్చారని ఆయన చెప్పారు.

బోనస్ విషయంపై మాట్లాడుతూ శ్రీ రామానజమ్ చాలా మంది ఉద్యోగులు మంచి వైపుణ్యం కలిగినప్పటికి అర్హత లేకపోవడంవల్ల వారి జీతాలు దాదాపు 2 వేల 5 వందలు అందలేదని, అంతేకాక ఉత్పత్తి లాభాలలో కూడా వారికి భాగం ఇవ్వలేదని అన్నారు. ఇటువంటి పథకాన్ని ఎత్తేయాలని ఆయన కోరారు.

కాంట్రాక్ట్ లేబర్ విధానాన్ని రద్దు చేయటానికి పూర్తి అధికారాన్ని న్యాయ వ్యవస్థకు ఇవ్వాలని అందుకోసం రెగ్యులేషన్ చట్టాన్ని సవరించటం ద్వారా తగు చర్యలు తీసుకోవాలని శ్రీ రామానుజమ్ ప్రభుత్వాన్ని కోరారు.

హోసర్‌లో టి.వి.ఎస్. సుజుకి సంస్థ లాకౌట్‌పై ప్రశ్నించగా ద్రవిడ మున్నెత్ర కజగమ్ (డి.ఎమ్.కె.) ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పరిశ్రమలలో వివాదాలు ఎక్కువయ్యాయని శ్రీ రామానుజం ఆరోపించారు.

# కాశ్మీర్‌కు హెగ్డే ప్రతినిధి

జమ్ము, మార్చి 7:

జమ్ము-కాశ్మీర్ రాష్ట్ర 1990-91 వార్షిక ప్రణాళికపై సంప్రదింపులకు ప్రణాళికా సంఘం డిప్యూటీ చైర్మన్ శ్రీ ఆర్.కె.హెగ్డే ఒక ప్రత్యేక ప్రతినిధిని శ్రీనగర్ పంపుతున్నారు.

ఈ పర్యటన ఒకటిరెండు రోజుల లోగా జరుగుతుందని అధికారులు వెల్లడించారు. రాష్ట్ర గవర్నర్, ప్రణాళికా సంఘం డిప్యూటీ చైర్మన్‌ల మధ్య చర్చలు ఈ నెల 13 నే జరగాల్సివున్నా శ్రీ జగ్‌మోహన్ 25 నుంచి మూడురోజలపాటు ఢిల్లీ లో చర్చలు జరపాల్సివుండటంతో వాయిదా పడింది. ఈ నేలాఖరులోగా జమ్ము-కాశ్మీర్ కొత్త బడ్జెట్‌ను రూపొందించేందుకు వీలుగా రాష్ట్ర వార్షిక ప్రణాళికను రెండ్రు మూడు రోజుల్లోగా నిర్ధారించాల్సిన అవసరముంది.

అయితే ప్రస్తుతం శ్రీ జగ్‌మోహన్ ఢిల్లీ వచ్చే వీలు లేనందున ప్రణాళికా సంఘం ప్రతినిధిని శ్రీనగర్ పంపుతున్నారు. రాష్ట్ర వార్షిక ప్రణాళికకు శ్రీనగర్‌లో తుది మెరుగులు దిద్దటం ఇదే మొదటిసారి.

ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్లాంట్ ఇంజనీర్స్‌కు ఉపాధ్యక్షునిగా ఎన్నికయిన రామచంద్రపూర్ బి.హెచ్.ఇ.ఎల్ సంస్థ డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీ ఎ.డి.మోహన్‌సింగ్

పి.ఆర్.టి.యు విర్మల్ మండల అధ్యక్షునిగా ఎన్నికైన శ్రీ పి.నుభాష్‌రెడ్డి

# రాయలసీమ పేపర్ మిల్లును ఇకనైనా తెరిపించరా!

కర్నూలు, మార్చి 7:

రాయలసీమ పేపర్‌మిల్లును వెంటనే తిరిగి తెరిపించి రోడ్డునపడ్డ అయిదు వేల మంది కార్మిక కుటుంబాలను ఆదుకోవాలని రాయలసీమ పేపర్‌మిల్లు ఉద్యోగుల, కార్మికుల సంఘం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేసింది.

అనలే రాయలసీమ కరువుకాటకాలతో మగ్గిపోతున్నదని నిరుద్యోగత పెరిగిపోయి వున్నదని, ఈ తరుణంలో అయిదు వేల మందికి భుక్తినిస్తున్న మిల్లును ఇలా మూసివుంచడం అమానుషమని ఉద్యోగులు, కార్మికులు ఆవేదన వ్యక్తంచేశారు.

మిల్లు మూసి వుంచడానికి కారణం యాజమాన్యమేనని, మిల్లు మూసివుంచడంవల్ల అటు ఉద్యోగులు, కార్మికులకే నష్టంకాదని, ప్రభుత్వానికి నష్టమేనని, కనుక మిల్లును కేంద్ర ప్రభుత్వంగాని, రాష్ట్ర ప్రభుత్వంగాని పారిశ్రామికాభివృద్ధి సంస్థ నిర్వహణలోకైనా తీసుకోవాలని, బ్యాంకుల రుణాలు ఇప్పి మిల్లును తిరిగి చైతన్యవంతంగా నడపాలని వారు విజ్ఞప్తి చేశారు.

# షెవర్డినజ్జె ఆఫ్రికాపర్యటన

మాస్కో, మార్చి 7:

ప్రపంచంలోని ఆఫ్రికా ఖండంలో జరిగే మార్పులను చర్చించడానికి రష్యా విదేశాంగ మంత్రి ఎడ్వర్డ్ షెవర్డినజ్జె అంగోలా, మొజాంబిక్ ఇతర ఆఫ్రికా దేశాలను పర్యటిస్తారని టాస్ వార్తా సంస్థ తెలిపింది.

అంగోలాలో దశాబ్దాల నుండి జరుగుతున్న శాంతియుద్ధం అంతానికి అంగోలా నాయకులతో కూడా ఆయన చర్చలు జరుపుతారు. నమీబియా, జాంబియా, జింబాబ్వేలలో కూడా మంత్రి పర్యటిస్తారని టాస్ తెలియజేసింది.

# ఖాయిలా పడిన పరిశ్రమల మెరుగుకై క్యాబినెట్ కమిటీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, మార్చి 7:

రాష్ట్రంలో ఖాయిలా పడిన పరిశ్రమలను గుర్తించి వాటి రుణాలను, ఇకపై కావలసిన అవసరాలను తీర్చటానికి రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ఒక క్యాబినెట్ సబ్ కమిటీని నియమించనున్నట్లు ముఖ్యమంత్రి కార్యాలయం తెలిపింది.

ముఖ్యంగా "సిక్‌సిల్క్" ఫ్యాక్టరీకి చెందిన కార్మికుల నుండి ప్రభుత్వానికి అనేక విజ్ఞప్తులు వచ్చాయి.

ఖాయిలా పడిన పరిశ్రమల సమస్యలను అన్నిటిని క్యాబినెట్ సబ్ కమిటీ పరిశీలిస్తుందని, ఈ కమిటీ నివేదికపై ఆధారపడి ప్రభుత్వం తగుచర్యలను చేపడుతుందని పేర్కొన్నారు. మూతపడిన సర్‌సిల్క్ ఫ్యాక్టరీని తెరిపించడానికై అదిలాబాద్ లోక్‌సభ సభ్యులు శ్రీ పి. నర్సారెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞాపన పత్రం సమర్పించారు.

# జూన్ 8,9 లలో చెక్ ఎన్నికలు

ప్రాగ్, మార్చి 7:

నాలుగు దశాబ్దాల అనంతరం మొదటిసారి స్వేచ్ఛాయుత ఎన్నికలను జూన్ 8,9 తేదీలలో జెకోస్లోవేకియా పార్లమెంటు నిర్వహిస్తోందని అధికార వార్తా సంస్థ తెలియజేసింది.

కమ్యూనిస్టు నాయకత్వంపై గత సంవత్సరంలో జెకోస్లోవేకియా శాంతియుత తిరుగుబాటును నిర్వహించటంతో ఇప్పుడు దేశంలో స్వతంత్ర పార్లమెంటరీ ఎన్నికలను నిర్వహిస్తున్నారు. ఫెడరల్ అసెంబ్లీలోని మూడువందల స్థానాలకు ఎన్నికలు జరుపుతారు.

చెక్, స్లోవాక్ రిపబ్లిక్‌లు 150 సీట్లకు చెరొక 75 మందిని పంపుతాయి. మిగతా 150 సీట్లకు ఎక్కువ ప్రజానీకం గల చెక్ 101 మందిని, స్లోవాక్ 49 మందిని ప్రతినిధులను ఎంపిక చేస్తారు.

# పవార్‌పై అవినీతి కేసు

బొంబాయి, మార్చి 7:

రు. 159 కోట్ల భజాన ఎస్టేట్ కుంభకోణంతో సంబంధం వున్న మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ శరద్‌పవార్‌పై కేసు పెట్టేందుకు గవర్నర్ శ్రీ సి. సుబ్రహ్మణ్యం అనుమతిని కోరినట్లు తిరుగుబాటు కాంగ్రెస్ నాయకుడు శ్రీ బాయ్ షేటి తెలిపారు.

ఈ కుంభకోణంలో పవార్ సోదరుడు సూర్యకాంత్ పవార్‌కు కూడ సంబంధం వున్నదనే ఆరోపణ వున్నది. శ్రీ సూర్యకాంత్ ప్రవాస భారతీయుడు, రూపశిల్పి. అయన చాలా కాలంగా లండన్‌లో వుంటున్నారు.

# వైద్యాధికారికి ఇంక్రిమెంట్లు 'కట్'

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, మార్చి 7:

నిజామాబాద్ జిల్లా ఎర్రవోడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి కి రెండు వార్షిక ఇంక్రిమెంట్లు నిలిపివేస్తూ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకొందని అవినీతి నిరోధకశాఖ డైరెక్టర్ శ్రీ వి.ఎస్. రవి తెలిపారు. ఆయన నేడిక్కడ విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటనలో ఈ విషయాన్ని పేర్కొన్నారు. ఇదిలావుండగా గతంలో వైద్యాధికారి విధులకు హాజరుకాకుండా ఒక రోజు అదనంగా హాజరు రిజిస్టర్‌పై సంతకం చేసుకొని అవినీతి నిరోధక శాఖ అధికారులకు పట్టుబడ్డారు.

నేరం రుజువైనందున ఈ చర్యలు తీసుకొన్నట్లు శ్రీ రవి తెలిపారు.


నెరసినశిరోజాలకు స్వస్తి

హేర్‌డైతో కాదు ఆయుర్వేదిక్ కేశ కల్యాణ్ సుగంధభరితమైన హేరాయిల్ నెరసిన శిరోమూలాలను పునరుద్ధరించి సహజమైన నలుపురంగును శాశ్వతంగా చేకూరుస్తుంది. పెద్దలు పని ఎక్కువగా గల వారికి ఇదొక వరప్రసాదం. ఒక కోర్సు రూ. 40/- పోస్టేజి అదనం.

Vaid ISHWER DAYAL GUPTA (A)
P.O. Katari, Sarai (Gaza)


## వివాహం

శ్రీమతి, మరియు శ్రీ ఆర్. విశ్వనాథరావు (డిప్యూటి తహసీల్దారు (రిటైర్డ్) ప్లాట్ నం. 44, F.C.I కాలనీ, కర్నూలు)

వారి కుమార్తె సౌభాగ్యవతి ప్రభావతి బి.ఎస్‌సి. బి.ఇడి., (కమర్షియల్ టాక్స్ డిపార్ట్‌మెంట్, కర్నూలు) నకు

సికింద్రాబాద్‌లో పద్మారావునగర్ వాస్తవ్యులు శ్రీ వి. పూర్ణానందంగారి వాల్లవ కుమార్తు చిరంజీవి భవానీ శంకర్‌శర్మ ఎం.ఏ (మెట్రోలాజికల్ డిపార్ట్‌మెంట్, హైదరాబాద్)తో 1990 మార్చి 5 తేదీ నాడు టి.టి.డి కల్యాణమందిరం సి. క్యాంప్, సెంటర్, కర్నూలువద్ద వైభవంగా వివాహం జరిగింది.


# భారత ప్రభుత్వము, కార్మికమంత్రిత్వశాఖ

డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఎంప్లాయిమెంట్ అండ్ ట్రయినింగ్,

అడ్వాన్స్‌డ్ ట్రయినింగ్ ఇనిస్టిట్యూట్ ఫర్ ఎలెక్ట్రానిక్స్ & ప్రాసెస్ ఇన్‌స్ట్రుమెంటేషన్

రామంతపూర్, హైదరాబాద్-500013 (అం.ప్ర)

(స్వీడిష్ ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ అథారిటీచే సహాయం చేయబడి ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్‌చే నిర్వహించబడుతున్న ప్రాజెక్టు)

## అడ్మిషన్ నోటీసు

ఈ దిగువతెలిపిన స్వల్పవ్యవధి కోర్సులలో ప్రవేశమునకై దరఖాస్తులు కోరబడుచున్నవి.

| వ.నెం | కోర్సువివరాలు | ప్రవేశానికి అర్హతలు/కావలసినవి | నుండి | వరకు |
|---|---|---|---|---|
| 1) | రేడియో టెక్నీషియన్ | బిఎస్‌సి (ఎం&పి/ఇ)తోపాటు అనుభవం లేదా ఎలక్ట్రానిక్స్&కామన్ ఇంజనీరింగ్‌నందు డిప్లొమా లేదా రేడియో/టి.వి.మెకానిక్/జనరల్ ఎలక్ట్రానిక్ మెకానిక్ నందు ఎన్‌సివిటి సర్టిఫికేట్. | 25-6-90 | 20-7-90 |
| 2) | బిజినెస్‌డాటాప్రాసెసింగ్ | ఇంజనీరింగ్‌డిప్లమో లేదా (ఎకనామిక్స్/లెక్కలు) నందు గ్రాడ్యుయేట్ అయివుండాలి. | 4-6-90 | 29-6-90 |
| 3) | డిజిటల్ ఎలక్ట్రానిక్స్ | ఎలక్ట్రానిక్స్‌నందు డిప్లమో లేదా ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌నందు డిప్లమో లేదా తత్‌సమానమైనది లేదా ఎలక్ట్రానిక్స్‌నందు ఎన్‌సివిటి సర్టిఫికేట్‌తో 3 సంవత్సరాలు అనుభవం వుండాలి లేదా బిఎస్‌సి (ఎమ్&పి/ఇ). | 2-4-90 | 26-4-90 |
| 4) | మైక్రోప్రాసెసర్స్ | ఎలక్ట్రికల్/ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్‌నందు డిప్లమో లేదా తత్ సమానమైనది లేదా బిఎస్‌సి(ఎమ్&పి/ఇ) పట్టభద్రులై వుండాలి. కోరదగినది:- కంప్యూటర్ ప్రోగ్రామింగ్&డిజిటల్ ఎలక్ట్రానిక్స్‌నందు పరిజ్ఞానం. | 7-5-90 | 1-6-90 |
| 5) | సాలిడ్-స్టేట్ పవర్ ఎలక్ట్రానిక్స్ | ఎలక్ట్రికల్/ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్‌నందు డిప్లమో లేదా బిఎస్‌సి(ఎమ్&పి/ఇ) పట్టభద్రులై వుండాలి. పవర్ ఎలక్ట్రానిక్స్ రంగంలో అనుభవం కోరబడుచున్నది. | 9-4-90 | 4-5-90 |
| 6) | డాక్టర్లకు కార్డియాక్ ఎక్సర్‌సైజ్‌మెంట్ ఆపరేషన్ &నిర్వహణ. | ఎం.బి.బి.ఎస్. లేదా తత్‌సమానమైనది. | 9-4-90 | 20-4-90 |
| 7) | ఇ.సి.జి.టెక్నీషియన్లకు కార్డియాక్ ఎక్సర్‌సైజ్‌మెంట్ ఆపరేషన్&నిర్వహణ | బి.ఎస్.సి(ఎమ్&పి/ఇ)/ఎలక్ట్రికల్/ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్‌నందు డిప్లమా లేదా కార్డియోక్ ఎక్సర్‌సైజ్‌మెంటు నందు అనుభవంవున్న ప్రతిపాదించబడిన ఎన్.ఎస్.సి అభ్యర్థి. | 4-6-90 | 15-6-90 |
| 8) | ఎక్సరే ఎక్సర్‌సైజ్‌మెంటు మెయింటెనెన్స్&నిర్వహణ | బి.ఎస్.సి(ఎం&పి/ఇ)ఎలక్ట్రికల్ లేదా ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్‌నందు డిప్లమో. ఎక్సరే ఎక్సర్‌సైజ్‌మెంట్లు మరామత్తు మరియు సర్వీసింగ్ నందు అనుభవంగల ప్రతిపాదించబడిన ఎస్.ఎస్.సి అభ్యర్థి. | 18-6-90 | 29-6-90 |
| 9) | ట్రాన్స్‌డ్యూసర్లు, కంట్రోలర్లు మరియు రికార్డర్లు | ప్రాసెసింగ్ ఇన్‌స్ట్రుమెంటేషన్‌నందు కొంత అనుభవంతోపాటు ఎలక్ట్రానిక్స్/ఎలక్ట్రికల్/మెకానికల్‌నందు డిప్లమో కల్గివుండాలి లేదా ప్రాసెసింగ్ ఇన్‌స్ట్రుమెంటేషన్‌నందు అనుభవంతోపాటు బి.ఎస్.సి(ఫిజిక్స్) లేదా ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్/ఎలక్ట్రానిక్ మెకానిక్‌నందు డిప్లమోకల్గి ఎన్‌సివిటి సర్టిఫికేటుతోపాటు ప్రాసెస్‌ఇన్‌స్ట్రుమెంటేషన్ నందు అనుభవంవుండాలి. | 9-4-90 | 4-5-90 |
| 10) | ప్రాసెస్‌ఇన్‌స్ట్రుమెంటేషన్ &కంట్రోలర్ | అనుభవంతోపాటు బిఎస్‌సి(ఫిజిక్స్)/ఎలక్ట్రికల్/ఎలక్ట్రానిక్స్ /కెమికల్/ఇన్‌స్ట్రుమెంటేషన్ ఇంజనీరింగ్ నందు డిప్లమా/ఎస్.పి.వి.టి ఇన్‌స్ట్రుమెంటేషన్ మెకానిక్ అయివుండి అనుభవం. | 11-6-90 | 20-7-90 |
| 11) | కంవర్టర్ ఇన్‌స్ట్రుమెంటేషన్ | బి.ఎస్.సి(ఫిజిక్స్)/ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్/ఎలక్ట్రానిక్ మెకానిక్ నందు ఎన్‌సివిటి సర్టిఫికేటు కల్గివుండి, ప్రాసెస్ ఇన్‌స్ట్రుమెంటేషన్ రంగంలో అనుభవం లేదా ఇంజనీరింగ్/ఎలక్ట్రికల్/ఎలక్ట్రానిక్స్/మెకానికల్/కెమికల్/ ఇన్‌స్ట్రుమెంటేషన్) నందు డిప్లమాతోపాటు ప్రాసెస్ ఇన్‌స్ట్రుమెంటేషన్ నందు అనుభవం. | 7-5-90 | 11-5-90 |

దరఖాస్తులు తెల్లని కాగితంపై ఈ దిగువ ప్రొఫార్మాలో చేతితోవ్రాసిగాని లేదా టైప్‌చేయబడిగాని (ఇంగ్లీషులో) వాటితోపాటు సర్టిఫికేట్ల అటెస్టెడ్ కాపీలు జతపర్చి డైరెక్టర్, అడ్వాన్స్‌డ్ ట్రయినింగ్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఎలక్ట్రానిక్స్&ప్రాసెస్ ఇన్‌స్ట్రుమెంటేషన్, రామంతపూర్, హైదరాబాద్-500013 (అం.ప్ర)నకు నడరు కోర్సు ప్రారంభించడానికి కనీసం 4 వారముల ముందుగా చేరునట్లు పంపవలెను.

APPLICATION FORMAT FOR SHORT TERM COURSES
APPLICATION FOR ADMISSION TO THE COURSE.....

From.....To.....

1) NAME IN FULL (BLOCK LETTERS)
2) Father's Name/Husband's Name:
3) Address in Full (Block Letters)
4) Date of Birth
5) Whether a member SC/ST
6) Academic&Technical Qualifications commencing with Matriculation

| Examinations passed | Board/ University | Year | Class Divn | Percentage of Marks | Main Subject |
|---|---|---|---|---|---|

7) Practical Experience

| Firm/Department | Period | Designation | Nature of work |
|---|---|---|---|

8) Wheter Hostel Accomodation is required Yes/No
Place:
Date:
.....
Signature of the Applicant

FOR USE IN THE CASE OF PERSONS IN EMPLOYMENT

Certificate of the Employer/Head of Department

Application of Shri/Smt./Kum.....Employed in this Organisation is herewith forwarded for admission in the ATI- EPI, Hyd. as Sponsored/Private Candidate.

Office Seal:

Signature:
Designation:

సామాన్య సమాచారం:

ఎ) ట్యూషన్ ఫీజు:
i) ప్రైవేటు అభ్యర్థులకు నెలకు రూ.30/- లేదా అందులో కొంత భాగం
ii) విస్తరణ పరిశ్రమలచే ప్రతిపాదించబడినవారికి: నెలకు రూ.30/- లేదా అందులో కొంత భాగం
iii) భారీ మరియు మధ్యతరహా పరిశ్రమలచే ప్రతిపాదించబడిన వారికి నెలకు రూ.100/- లేదా అందులో కొంత భాగం.
iv) ప్రభుత్వశాఖలచే ప్రతిపాదించబడినవారికి రుసుము లేదు.

బి) హాస్టలు అద్దెబయటి ప్రాంతాల నుండి వచ్చే అభ్యర్థులకు వసతి ఇచ్చినట్లయితే పర్నిచర్‌తో కూడిన వసతికి నామమాత్రపు అద్దెలభిస్తుంది.

సి) సంస్థచే ఎటువంటి ఆర్థిక సహాయము చేయబడదు.

డి) స్త్రీ అభ్యర్థినులకు హాస్టల్ వసతి లేదు.

ఇ) మా కార్యాలయం నుండి మీరు ఎంపిక అయినట్లు సమాచారం అందకమునుపే విధులకు హాజరుకారాదు.

ఎఫ్) ప్రతి కోర్సునకు విడివిడిగా దరఖాస్తు చేయవలెను. గమనిక: ఏ కారణం తెలియకనే ఏదేని కోర్సును కొనసాగించకుండా వుండుటకు /మార్చుటకు/డిజిటి ఇనిస్టిట్యూట్ యొక్క డైరెక్టర్‌కు అధికారం కలదు.

davp 590 (180)89



# సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ లాంగ్వేజెస్

మానవవనరుల అభివృద్ధిమంత్రిత్వశాఖ, భారతప్రభుత్వం,
మానసగంగోత్రి, మైసూరు - 570006

తమమాతృభాష హిందీ, ఇంగ్లీషు, సంస్కృతం భాషలుకాకుండా ఇతర భారతీయభాషలలో రచనలు చేస్తున్న రచయితలకు బహుమతులు

-*-

1990-91 సంవత్సరంలో బహుమతులు పొందుటకై రచయితల మాతృభాష, హిందీ, ఇంగ్లీషు, మరియు సంస్కృతం కాకుండా ఇతర ఏ భారతీయ భాషలలోనైనా/ వ్రాయబడిన పుస్తకాలు మరియు/ లేదా వ్రాతప్రతుల ఎంట్రీలు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ లాంగ్వేజెస్, మానసగంగోత్రి, మైసూరు-570 006 చే కోరబడుచున్నవి. అసలు రచన రూ. 2,000/- అనువాదానికి రూ. 1,000/-లు బహుమతిఇవ్వబడింది.

పూర్తి వివరాలతోను మరియు ఎంట్రీరుసుము క్రింద రూ. 5/-లకు డిడితో సహా ఎంట్రీలు అందుకొనే ఆఖరుతేది 1990 మే 31. దరఖాస్తు ఫారం మరియు ఈ పథకానికి సంబంధించిన ఇతర విషయాలను రీడర్-కం-రిసర్చ్ ఆఫీసర్(ఎక్స్‌టెన్షన్) సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ లాంగ్వేజెస్, మానసగంగోత్రి, మైసూరు-570006 నుంచి అభ్యర్థనతోపాటు స్వంతచిరునామాగల కవరును (26 సెం.మీ.x12 సెం.మీ) రూ. 120 స్టాంపుకు అంటించి పంపి 31 మార్చి 1990 వరకు పొందవచ్చును.

davp 511(96)89



# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

సత్యమేవ జయతే

## సూపరింటెండెంటు, గాంధివైద్యశాల కార్యాలయము సికింద్రాబాదు.

నం. AII/GH/89-90/810 తేది. 3-3-90

## టెండరు నోటీసు

గాంధి వైద్యశాల సికింద్రాబాదు, ఆవరణంలో పైకిలుస్తాండు ఒక సంవత్సరము కొరకు అనగా 1-4-90 నుండి 31-3-1991 వరకు కాంట్రాక్టు యిచ్చుటకు గాను సీల్డు టెండర్పు కోరడమైనది.

టెండరుదార్లు సీల్డు చేసిన టెండరుతో పాటు జాతీయ స్టేట్ బ్యాంకు ఆఫ్ హైదరబాదులో ఏ శాఖలో నైన సూపరింటెండెంటు, గాంధి వైద్యశాల, సికింద్రాబాదు గారి పేరున రూ. 500 (రూపాయలు ఐదువందలు మాత్రమే) కట్టిన డిమాండు డ్రాఫ్టును జతపరచవలెను. ఈ డబ్బు తిరిగి యివ్వబడును.

సీల్డు చేసిన టెండరు ఫారములు ఈ కార్యాలయమునకు తేది 26-3-1990 నాడు మధ్యాహ్నము 3 గం. ల వరకు చేరవలెను. 3-00 గంటల తరువాత చేరిన టెండరులు తిప్పికొనబడవు. సీల్డు కవరుపైన "పైకిలు స్టాండు టెండరు" అని వ్రాయవలెను.

సూచన:- టెండరు ఫారము మరియు నియమ నిబంధనముల పత్రములు గాంధి వైద్యశాల కార్యాలయము నుండి అన్ని పనిదినాలలో ఉదయం 10-30 ని. నుండి సాయంత్రము 5-00 గం. ల వరకు రూ. 10-00 మరియు రూ 0-40 లు సేల్సుటాక్సు కట్టిపొందవచ్చును. పై ఫారములు తేది. 16-3-90 నుండి 24-3-90 వరకు లభించును.

సూపరింటెండెంటు
గాంధివైద్యశాల
సికింద్రాబాదు

తె.న. RO. No. 256/Ad1/C2/90



# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

సత్యమేవ జయతే

## మత్స్యశాఖ ప్రకటన

మంచినీటి మత్స్య శిక్షణా కేంద్రము, వరంగల్‌నందు 59వ జట్టులో శిక్షణ పొందుటకు ఈ క్రింది సంతకందారు దరఖాస్తులు కోరుచున్నారు.

1. శిక్షణపేరు : మంచినీటి చేపల పెంపకంలో మత్యశిక్షణ
2. శిక్షణ కాలం : (3) నెలలు 1-4-1990 నుండి 30-6-1990 వరకు.
3. వయోపరిమితి : 1-4-1990 నాటికి (18) సంవత్సరములు నిండి యుండవలెను. 35 సంవత్సరములకు మించి యుండకూడదు.
4. విద్యార్హతలు : 5వ తరగతి ఉత్తీర్ణత మరియు చేపల పెంపకంనందు అభిరుచి కలిగియుండవలెను.
5. దరఖాస్తు పంపుటకు ఆఖరు తేది మరియు చిరునామా : దరఖాస్తులు 15-3-1990 తేది సాయంత్రం 5.00 గంటల వరకు సహాయ మత్స్య శాఖ సంచాలకులు, ములుగురోడ్, వరంగల్-506007 చిరునామాకు అందేటట్లు పంపవలయును. 15-3-1990 తేది తరువాత అందిన దరఖాస్తులు స్వీకరించబడవు. మరియు పోస్టల్ రవాణా ఆలస్యమునకు మత్స్యశాఖవారు బాధ్యులుకారు.
6. ఉపకారవేతనం : ఎంపిక చేయబడిన(20) మందికి ప్రతిఒక్కరికి నెలకు 200/- రూపాయల చొప్పున ఇవ్వబడును. ఉపకారవేతనం పద్దు కేటాయించబడిన చక్షమున చెల్లించబడును. మొత్తం (50) సీట్లలో (20) మంది ఉపకారవేతనంతో, (30) మంది ఉపకార వేతనంలేకుండా తెలంగాణ జిల్లాల అభ్యర్థులకు మాత్రమే కేటాయించబడును.
7. ఇంటర్వ్యూ : అర్హులైన అభ్యర్థులు, దరఖాస్తులు సకాలంలో పంపినవారు 20-3-1990 తేది ఉదయం 10.30 గంటలకు ప్రాంతీయ ఉపసంచాలకులు, మత్స్య శాఖ, వరంగల్, నక్కలగుట్ట వారి కార్యాలయం నందు జరుగబోవు ఇంటర్వ్యూనకు హాజరుకావలెను. ఇంటర్వ్యూకు ప్రయాణఖర్చులు, భోజన వసతిఖర్చులు ఏమియు చెల్లించబడవు. ఎంపిక చేయబడిన అభ్యర్థులు వారి వసతిభోజన నదుపాయములు శిక్షణ కాలంలో వారే ఏర్పాటు చేసికొనవలెను. ఇంటర్వ్యూనకు అభ్యర్థి ట్రాన్స్ఫర్ సర్టిఫికేట్ మరియు కులం అనలు సర్టిఫికేట్స్ తీసుకరాగలరు.
8. దరఖాస్తులు : దరఖాస్తులు 12"9" సైజుగల తెల్లకాగితంపై క్రింద పేర్కొన్న వివరములతో వ్రాసి పంపవలెను.

(మంచినీటి మత్యశిక్షణా కేంద్రంనందు 59వ జట్టులో చేరుటకు దరఖాస్తు)
1. పూర్తిపేరు 2. తండ్రిపేరు 3. చిరునామా 4. కులం 5. వయస్సు 6. విద్యార్హతలు 7. చేపలు పట్టుటయందు అనుభవం 8. మత్స్య సహకార సంఘంలో సభ్యులా? అయినచో సంఘంపేరు చిరునామా మరియు సంఘం యొక్క సిఫారసు.

దరఖాస్తుదారుని సంతకం

ఎం.జె.వి.సోమయాజులు
మత్స్యశాఖ సహాయసంచాలకులు, వరంగల్.

తెలుగు సమాచారంRO నెం.255/Ad1/C2/90

# ఆగని అణచివేత

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, మార్చి 7: ప్రజా ఉద్యమాలపై చెన్నారెడ్డి ప్రభుత్వం ఇంకా అణచివేతను కొనసాగిస్తూనే వున్నదని, "టాడా" వంటి దుష్టచట్టాలను వాడుతూనే వున్నదని ఆంధ్రప్రదేశ్ రైతుకూలీ సంఘం విమర్శించింది.

సంఘ కార్యవర్గ సమావేశం అనంతరం అధ్యక్షుడు శ్రీ మాదాల నారాయణస్వామి మంగళవారంనాడు పత్రికల వారితో మాట్లాడుతూ వరంగల్లు జిల్లాలో తమ సంఘ నాయకుడు బి. శ్రీరాములు సహా 16మందిని "టాడా" చట్టం క్రింద అరెస్టు చేసారని, నెలరోజులుగా జైలులో వున్నారని, బెయిలు ఇవ్వలేదని చెప్పారు.

ఖమ్మంజిల్లాలో తమ సంఘ మద్దతుదారులైన సర్పంచ్‌ల మండలాధ్యక్షులను పోలీసులు ఏదో పేరిట వేధిస్తున్నారని ఆయన అన్నారు.

నిజామాబాద్ జిల్లా గ్రామంలో మార్చి 3వ జరిగిన పోలీసు కాల్పులపై న్యాయవిచారణ జరిపించాలని ఆయన కోరారు.

అనేక ఆందోళనల తరువాత గత ఏడాది తుదినాటికు 30 పైసలు గత ఏడాది యిచ్చారని, పెరిగిన జీవన వ్యయం దృష్ట్యా ఈ సీజన్‌లో 50 పైసలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

వ్యవసాయ రంగానికి ముఖ్యంగా తెలంగాణాలోను, మెట్టప్రాంతాల్లోను 18 గంటలపాటు విద్యుత్ సరఫరా చేయాలని ఆయన అన్నారు.

ప్రధాన కార్యదర్శి శ్రీ వేముల పల్లి వెంకట్రామయ్య కూడా గోష్ఠిలో పాల్గొన్నారు.

రు. 10వేల లోపు రుణాల రద్దు చేస్తామన్న ప్రకటనను వెంటనే కేంద్రం అమలు పరచాలని, రాష్ట్ర ప్రభుత్వం కూడా తప్పించుకునే ధోరణిగాక బాధ్యత తీసుకోవాలని శ్రీ మాదాల అన్నారు.

పేట్ తీరువాను పెంచిన దానిని సమాలు చేయరాదని ఆయన కోరారు. కొత్తరేట్లను సమాలు చేయడాన్ని వ్యతిరేకించాలని ఆయన రైతాంగాన్ని కోరారు. సమ్మె కాలపు వెంపుదల ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేసారు.

పీపుల్స్‌వార్ వారు తమ సంఘ కార్యకర్తలపై దాడులుతున్న కిరాతక చర్యలను శ్రీ మాదాల ఖండించారు.

మే 27-28-29 తేదీల్లో గుంటూరులో రాష్ట్ర మహాసభలు జరుపుతామని ఆయన చెప్పారు.

## రాష్ట్ర పార్టీ నేతలతో రాజీవ్ చర్చలు

న్యూఢిల్లీ, మార్చి 7: ఇటీవల అసెంబ్లీ ఎన్నికలు జరిగిన రాష్ట్రాల కాంగ్రెస్ పార్టీ నాయకులతో పార్టీ అధ్యక్షుడు శ్రీ రాజీవ్‌గాంధి ఇక్కడ చర్చలు జరిపారు.

కాంగ్రెస్‌పార్టీ పరిశీలకులు కూడా ఈ సమావేశానికి హాజరై ఈ రాష్ట్రాలలో పార్టీ పనితీరుపై తమ మధింపును తెలియజేశారు.

## తలుపుల మండలంలో రుణాలు

కదిరి, మార్చి 7:

అనంతపురం జిల్లా తలుపుల మండల పరిధిలో డిఆర్‌డిఎ క్రింద బలహీనవర్గాల 65 మంది రైతులను ఎంపిక చేసినట్లు తలుపుల మండల అభివృద్ధి అధికారి శ్రీ ప్రభాకర్ తెలియజేశారు. 1989-90 సంవత్సరానికి ఐఆర్‌డిపి క్రింద 37 మంది రైతులకు 12,500 రూపాయల చొప్పున పంపిణీ చేశామని కూడా ఆయన తెలియజేశారు.

దోక్రా పథకం క్రింద నూతన కుల్వ గ్రామంలో మహిళలు కూరగాయలు అమ్మకోవడానికి మనిషికి వెయ్యి రూపాయల చొప్పున మంజూరు అయ్యాయని కూడా శ్రీ ప్రభాకర్ తెలిపారు.

తలుపుల మండలం గరికపల్లిలో సంభవించిన అగ్నిబాధితులకు యునైటెడ్ ఇండియా ఇన్యూరెన్స్ వారు 1300 రూపాయల వంతున 31 కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేసినట్లు, శ్రీ ప్రభాకర్ పేర్కొన్నారు.

'ప్రజల మనిషి' షూటింగ్ సందర్భంలో ఏల్చూరి వెంకటరావు, మనోరధి, నరేష్, కృష్ణ, విజయనిర్మల

# టాకీపార్ట్ పూర్తి చేసుకున్న "ప్రజల మనిషి"

ప్రజానటుడు కృష్ణ సమర్పణలో శ్రీ విజయకృష్ణమూవీస్ పతాకంపై మహేశా దర్శకురాలు విజయనిర్మల దర్శకత్వంలో ఎన్. రమానంద్ నిర్మిస్తున్న "ప్రజల మనిషి" చిత్రం షూటింగ్ ఫిబ్రవరి 2 నుండి 26 వరకు ఏకధాటిగా హైద్రాబాద్‌లో జరిగిన షెడ్యూలుతో టాకీపార్ట్ పూర్తయింది... ప్రజల మనిషిగా సాహసనటుడు కృష్ణ నటిస్తున్న ఈ చిత్రంలో పోలీస్ ఆఫీసర్‌గా శ్రీమతి విజయనిర్మల, లాయర్‌గా యంగ్ హీరో నరేష్ నటిస్తున్నారు. మార్చి 16 నుండి 19 వరకు హోగెనికల్‌లో క్లైమాక్స్ సన్నివేశాలు, మార్చి 23 నుండి 26 వరకు ఊటీలో రెండుపాటలు చిత్రీకరించడంతో షూటింగ్ పూర్తవుతుంది. ఏప్రిల్‌లో విడుదలయ్యే ఈ చిత్రంలో... ఇంకా రజని, కోట శ్రీనివాసరావు, పృథ్వీరాజ్, గిరిబాబు, సింహపురి సుధాకర్, బాబూమోహన్, పండరీబాయి, అత్తిలి లక్ష్మి, ప్రభాకర్‌నాథ్.. మరియు నూతన నటులు రాణా నటిస్తున్నారు.

ఏల్చూరి వెంకటరావు కథ, మాటలు సమకూర్చిన ఈ చిత్రానికి వేటూరి, శంకర్- గణేష్, పుష్పాల గోపీకృష్ణ, ఆదుర్తి హరనాథ్, శ్రీను, భాస్కరరాజు, టి. సత్యనారాయణ, పి. రాము, మురళి, టి. శ్యామలరావు, టి. మాధవరెడ్డి, కె.వి. ఎన్. చౌదరి, ఉదయభాస్కర్ సాంకేతిక శాఖలు నిర్వహిస్తున్నారు. నిర్వహణ: ఎన్. రవికుమార్, సమాన్యత: ఎన్. రమానాథ్, నిర్మాత: ఎన్. రమానంద్.

స్క్రీన్‌ప్లే - దర్శకత్వం : విజయనిర్మల.

# సినిమా

# మామఅల్లుళ్లుప్రారంభించిన దాసరి సినీచిత్ర "మామ-అల్లుడు"షూటింగ్!

దర్శకరత్న డా. దాసరి నారాయణరావు "మామ"గా.. నటకిరీటి రాజేంద్రప్రసాద్ "అల్లుడు"గా నటిస్తున్న దాసరి సినీచిత్ర వారి "మామ-అల్లుడు" చిత్రం షూటింగ్.... మార్చి 1వ తేదీ ఉదయం తారకప్రభు కాంప్లెక్స్‌లో అత్యంత వైభవంగా ప్రారంభం అయింది.. నిజజీవితంలో మామాఅల్లుళ్లు అయిన సుప్రీమ్ విరంజీవి, పద్మశ్రీ అల్లు రామలింగయ్య చేతుల మీదుగా ఈ చిత్రం ప్రారంభించడం ఓ విశేషం. విరంజీవి దర్శకరత్న డా. దాసరి నారాయణరావు జన్మదినకానుకగా మే 4న విడుదల కాబోతుంది. సరికొత్త టైటిల్ మామా అల్లుళ్లుగా దర్శకరత్న డాసరి, ఎవర్‌గ్రీన్ హీరో రాజేంద్రప్రసాద్ నటించు ఈ చిత్రంలో అల్లు రామలింగయ్య, వేకేటి శివరామ్, వేలు, మాడా, నగేష్‌బాబు, జయచిత్ర, వాణీవిశ్వనాథ్, విజయలలిత, అనూరాధ, దేవేంద్రిక ఇతర ముఖ్యపాత్రలు ధరిస్తారు. ఈ చిత్రానికి సంగీతం: వాసూరావ్, రచన: కాశీవిశ్వనాథ్, కెమెరా: ప్రతాప్, కళ: సూర్యకుమార్, కూర్పు: కృష్ణరాజు, కో-డైరెక్టర్: పి.వి.రమణబాబు, ప్రొడక్షన్: కావుగంటి రామణరావు, శ్రీనివాస్, నగేష్‌బాబు.

నిర్మాత: దాసరి నారాయణరావు, స్క్రీన్‌ప్లే-దర్శకత్వం: రేలంగి నరసింహారావు.

- బి.ఎ. రాజు.

కెమెరా స్విచ్ ఆన్‌చేయగా, అల్లు రామలింగయ్య క్లాప్ ఇవ్వగా.. దర్శకేంద్రుడు కె. రాఘవేంద్రరావు మూహూర్తం షాట్‌కు దర్శకత్వం వహించారు.

మామాఅల్లుళ్లుగా నటిస్తున్న డా. దాసరి, రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

మార్చి 1 నుండి ఏకధాటిగా నెలరోజుల పాటు మద్రాస్‌లో జరిగే షెడ్యూలుతో షూటింగ్ పూర్తయ్యే ఈ కామెడీ ఫామిలీ సెంటిమెంట్ చిత్రం..

## 'అన్నారం'(టి)లో విజిలెన్స్ దాడులు

తుంగతుర్తి, మార్చి 7:

నల్లగొండజిల్లా తుంగతుర్తి మండలం అన్నారం(టి) గ్రామంలో విజిలెన్స్ అధికారులు దాడిచేసి వ్యాపారులవద్దవున్న అక్రమనిల్వల ధాన్యాన్ని పట్టుకున్నారు. శ్రీ ఈగ లక్ష్మయ్య అనే వ్యాపారి ఇంట్లో 49 బస్తాల కందులు నిల్వయుండగా అధికారులు పట్టుకున్నారు. ఇతను వ్యాపారేగాక గ్రామ చౌకధరల డీలర్‌గూడా. సబ్సిడీ బియ్యం, పంచదారగూడా పట్టుకున్నట్లు గ్రామంలో మరికొందరి వ్యాపారుల ఇళ్లను కూడా అధికారులు సోదాచేసినట్టు తెలిసింది. మొదట ఈగ లక్ష్మయ్య ఇంటిపై దాడులు చేస్తున్న విషయం మిగతా వ్యాపారులకు తెలిసి అప్రమత్తంగా ఉండటంవల్ల వారి నిల్వలు అధికారులకు తెలియకుండాపోయిందని అన్నారం గ్రామంలోని వ్యాపారులు అక్రమ నిల్వలకు పెట్టింది పేరని గ్రామస్తులు తెలిపారు.

## కదిరిలో దోపిడీ

కదిరి, మార్చి 7:

కదిరి మున్సిపల్ పరిధిలోని ఎన్.జి.ఒ కాలనీలో ఇటీవల శ్రీ అబ్దుల్ గఫూర్ గృహంలో నలుగురు దుండగులు దొరబడి దోపిడీ చేశారు. శ్రీ గఫూర్ మూత్ర విసర్జనకై బయటకు వెళ్ళగా పొంచివున్న దుండగులు కర్రలతో దాడి చేసి ఆయనను, ఆయన కుమారున్ని గాయపరిచి 5 వేల రూపాయల నగదు, వీరెలు దోచుకొని వెళ్ళారు.

ఈ కేసును కదిరి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎం.రామచంద్రారెడ్డి దర్యాప్తు చేస్తున్నారు.

## సూపర్‌బజార్ లీజు పొడిగింపు

జనవరి నెలలో జరిగిన కదిరి మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో అర్ధ్ధె సక్రమంగా చెల్లించని కారణంగా సూపర్‌బజార్ లీజును రద్దుచేశారు. ఫిబ్రవరి నెలలో జరిగిన మున్సిపల్ కౌన్సిల్ ప్రత్యేక సమావేశంలో సూపర్ బజార్ మేనేజర్ పాతబకాయిలు 14 వేల రూపాయలు చెల్లించిన కారణంగా లీజును పునరుద్ధరిస్తూ తీర్మానం చేశారు. ఈ సమావేశాలకు మున్సిపల్ చైర్మన్ శ్రీ ఎన్.జె.ముజఫర్/ఆలీ అధ్యక్షత వహించారు. సూపర్ బజార్ దాదాపు 70 వేల రూపాయలు పాత బకాయిలు కలిగి వున్నది.

## సిబ్బంది సెలవుల్తో సన్నగిల్లిన ఆదాయం

వనపర్తి, మార్చి 7: (నవవార్త)

మహబూబ్‌నగర్ జిల్లా వనపర్తి ఆర్టీసీ సిబ్బంది సెలవులపై వెళ్ళుచున్నందున ఫిబ్రవరి ఆఖరు వారంనుండి ఇప్పటివరకు రోజూ 15 వేలనుండి 20 వేల రూపాయలవరకు నష్టం వాటిల్లుతుందని అధికారవర్గాల ద్వారా తెలిసింది.

ఆర్టీసీ సిబ్బందికి సెలవులు మంజూరు చేస్తే నష్టం, సెలవులు ఇవ్వకుంటే అధికారులతో వేధింపని, నిర్వహించడం సమస్యగా వుందని డిపో నిర్వాహకులు అంటున్నారు.

వనపర్తినుండి ఉదయం, మధ్యాహ్నం హైదరాబాద్‌కు డీలక్స్ సర్వీసు ప్రవేశపెట్టినట్లు చెప్పారు.

# ఉయ్యూరులో బంద్, ఉద్రిక్తత

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, మార్చి 7: కృష్ణా జిల్లా ఉయ్యూరు ప్రాంతంలో మంగళవారం 'బంద్' పాటించబడింది.

సోమవారం రాత్రి కాంగ్రెస్- తెలుగుదేశం వర్గాల మధ్య జరిగిన కొట్లాటల దరిమిలా ఏర్పడిన ఉద్రిక్త పరిస్థితి ఆ ప్రాంతంలో ఇంకా కొనసాగుతోంది.

పోలీసులు అతిగా ప్రవర్తించి ఏ సంబంధంలేని వారిని సైతం, ఇండ్లల్లోకి కూడా ప్రవేశించి హింసించారని ఆరోపిస్తూ బాధ్యులైన పోలీసు అధికారులను సస్పెండ్ చేయాలని కోరుతూ కాంగ్రెస్ కార్యకర్తలు 'బంద్'కు పిలుపునిచ్చారు. ఈ సమస్యపైనే ఉయ్యూరు పోలీసు స్టేషన్ ఎదుట 'ధరణ' ప్రారంభమైంది.

ఉయ్యూరు ప్రాంతంలోని ఉద్రిక్త వాతావరణంలో విజయవాడ-బందరు మధ్య ట్రాఫిక్‌కు సైతం అంతరాయం కలుగుతోంది.

తెలుగుదేశం శాసనసభ్యుడు శ్రీ దేవినేని నెహ్రూ మొవ్వ, కపిలేశ్వరపురం గ్రామాల్లో సోమవారం సాయంత్రం కొన్ని కార్యక్రమాల్లో పాల్గొని తిరిగి విజయవాడ వచ్చేప్పుడు రాత్రి 9-30 గంటలవేళ మర్డణలు కొట్లాటలు ప్రారంభమయ్యాయి.

కాంగ్రెస్ శాసనసభ్యుడు శ్రీ వి. చలపతిరావు ఇంటివద్ద ఉన్న ఒక కారును ధ్వంసం చేయడం, పరస్పర మర్డణలకు దారితీసింది. ఒక వైన్‌షాపు, కొన్ని బడ్డీ దుకాణాలు ధ్వంసం అయ్యాయి.

మర్డణలు ప్రారంభమవడానికి ముందే శ్రీ నెహ్రూ, తన బృందంతో విజయవాడకు వచ్చేసారు. తరువాత రాత్రంతా ఆ ప్రాంతంలో ఉద్రిక్తత కొనసాగింది. పోలీసులు గాలిలోకి కాల్పులు జరిపారు. కొట్లాటలు, పోలీసు లాఠీఛార్జీ, ఆందోళనకారులు రాళ్లు విసరడం వంటి సంఘటనలలో పలువురు గాయపడ్డారు.

## ఓపెన్ వర్సిటీ డిగ్రీలకు విలువలేదా?

దేవరకొండ, మార్చి 7:

ఆంధ్రప్రదేశ్ ఓపెన్ యూనివర్సిటీ వారు నిర్వహిస్తున్న పోస్టుగ్రాడ్యుయేట్ ఇన్ పబ్లిక్ రిలేషన్స్ కోర్సులో చేరిన విద్యార్థుల పరిస్థితి అగమ్యగోచరంగా వున్నదనీ, ఈ విద్యార్థులు బి.హెచ్.ఇ.ఎల్ లాంటి ప్రభుత్వరంగ సంస్థలలో దరఖాస్తు చేసుకోగా అక్కడి అధికారులు తిరస్కరించారని విద్యార్థి శ్రీ పసల కిరీటిరావు తెలిపారు.

దేశంలో కొన్ని ప్రైవేటు ఇనిస్టిట్యూట్‌లు నిర్వహిస్తున్న మాస్ కమ్యూనికేషన్స్ అండ్ జర్నలిజం, పబ్లిక్ రిలేషన్స్ డిప్లొమాలకి విలువ వున్నదికానీ, ఓపెన్ యూనివర్సిటీ నిర్వహిస్తున్న "ప్రజా సంబంధాలు" డిప్లొమాకు విలువ లేకుండా పోయిందని ఆయన అన్నారు.

ఇటీవల ఎ.పి.పి.ఎస్ వారు పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ల ఉద్యోగాలకు జర్నలిజం డిగ్రీ లేదా డిప్లొమా అడిగారు కానీ, పబ్లిక్ రిలేషన్స్‌లో డిప్లొమా అడగలేదని ఆయన అన్నారు.

ఇతర యూనివర్సిటీ విద్యార్థుల మాదిరిగా కాకుండా ఓపెన్ యూనివర్సిటీ విద్యార్థులను ఇంటర్వ్యూ సమయాలో చిన్నచూపు చూస్తున్నారని శ్రీ పసల కిరీటిరావు విమర్శించారు.

## ఉపాధ్యాయసంఘ కార్యవర్గం

పంచాయతీరాజ్ ఉపాధ్యాయసంఘం దేవరకొండ బ్రాంచి సర్వసభ్య సమావేశంలో కార్యవర్గంగా ఈ క్రిందివారిని ఎన్నుకున్నారు.

అధ్యక్షులు: సంజకృష్ణయ్య, ఉపాధ్యక్షురాలు: శ్రీమతి సి.యశోద, కార్యదర్శి: శ్రీ ఎం.డి.రబ్బాని, సంయుక్త కార్యదర్శి: శ్రీ డి.సత్యమూర్తి, ప్రత్యేక ప్రతినిధి: శ్రీ కె.రఘువీరారెడ్డి.

## ఆరోగ్యకార్యకర్తలకు మందులు ఇవ్వాలి

పెద్ద అడిశర్లపల్లి మండలం గుడిపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలోని సమాజ ఆరోగ్య కార్యకర్తలకు మూడు సంవత్సరాల నుంచి మందులు సంపిణీ చేయటంలేదనీ, ఇందువలన ప్రజల నుంచి తీవ్రమైన విమర్శలను ఎదుర్కొనవలసి వస్తోందనీ మండల కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ శ్రీ లోయ సుధాకరరెడ్డి ఒక ప్రకటనలో ఆరోపించారు.

గుడిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 120 మంది ఆరోగ్య కార్యకర్తలు పనిచేస్తున్నారనీ, వీరికి జీతం సంవత్సరానికి ఒక్కసారికూడా ఇవ్వటంలేదనీ, కనుక జీతం ఏ నెలకానెల ఇచ్చేటట్లు చర్యలు తీసుకోవలసినదనీ శ్రీ సుధాకరరెడ్డి ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## సీనియర్లనువదిలిపెట్టి జూనియర్లకుప్రమోషన్లా

నల్గొండ జిల్లా ప్రజాపరిషత్‌లో 1976వ సంవత్సరంలో బి.ఇడి ఉత్తీర్ణత పొందిన ఉపాధ్యాయులను వదిలిపెట్టి, 1980 సంవత్సరంలో బి.ఇడి పొందిన సెకండరీ గ్రేడు ఉపాధ్యాయులకు రెగ్యులర్ స్కూల్సు అసిస్టెంట్లుగా ప్రమోషన్ ఇవ్వడంవల్ల ప్రాథమిక ఉపాధ్యాయ జిల్లాశాఖ కార్యదర్శి శ్రీ సయ్యద్ హుస్సేన్ అభ్యంతరం తెలిపారు.

జూనియర్లుగా వుండి, సీనియర్లకంటే ఎక్కువ వేతనాలు పొందుతున్నారనీ, 80లో బి.ఇడి పాసయిన వారికున్నట్లు 76లో బి.ఇడి పాసయిన వారికి కూడా ట్రిబ్యునల్ ఉత్తర్వులున్నాయనీ, కనుక ఈ అక్రమ నియామకాలపట్ల విచారణ జరిపించాలని శ్రీ సయ్యద్‌హుస్సేన్ ప్రభుత్వాన్ని కోరారు.

# ఉపాధ్యాయుల సమస్యలు వెంటనే పరిష్కరిస్తా

నిర్మల్, మార్చి 7: (నవవార్త)

నిర్మల్ మండల పరిధిలోగల ఉపాధ్యాయుల సమస్యలేవైనా యున్నట్లైతే తన దృష్టికి తెచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరిస్తానని ఇటీవల జరిగిన నిర్మల్ మండల పంచాయితీరాజ్ ఉపాధ్యాయ సంఘం సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నిర్మల్ మండల అభివృద్ధి అధికారి శ్రీ టి.కృష్ణమూర్తి పటేల్ ఇచ్చారు.

ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ ప్రతి ఉద్యోగికి సమస్యలు తీర్చుకోవడానికి సంఘం అవసరమని, పంచాయితీరాజ్ ఉపాధ్యాయులు వదిగా విధి నిర్వహణలో వుండరనే అపోహవుందని, అలాంటి అపోహలకు తావివ్వకుండా పేరు ప్రతిష్టలు తెచ్చుకోవాలని, విద్య కొరకు ఒక ప్రత్యేక బోర్డు అవసరమని, ఉపాధ్యాయసంఘ నాయకులు ఒక ప్రత్యేకబోర్డు కొరకు కృషి చేస్తే బాగుంటుందని ఆయన తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

ఎన్నికల అధికారిగా విచ్చేసిన శ్రీ డి.కిష్టన్ ప్రసంగిస్తూ పంచాయతీరాజ్ ఉపాధ్యాయ సంఘం స్థాపించక పూర్వం పంచాయతీరాజ్ ఉపాధ్యాయులు ఎన్.టి.యులో ఉన్నారని, 1973 వరకు ఎలాంటి సౌకర్యాలేవి పదేహేను సంవత్సరాలకాలంలో ఎన్.టి.యు ద్వారా ఒక్క సమస్య సాధించుకోలేదని, పంచాయతీరాజ్ ఉపాధ్యాయ సంఘం ఆవిర్భవించిన తర్వాతనే తమ ఉపాధ్యాయులకు అన్ని సౌకర్యాల కొరకు పోరాడి సాధించుకోవడం జరిగిందని, ఇతర సంఘాలలోనైతే ఎయిడెడ్, ప్రైవేట్, గవర్నమెంట్, ఎ.టి.డి.ఎ జూనియర్ లెక్చరర్లు పదవీ విరమణ పొందినవారికి సభ్యత్వముంటుందని, అలాంటి సంఘాల ద్వారా ఎవరికీ పూర్తి న్యాయం చేకూర్చలేమని అన్నారు. అయిదువేల మంది జూనియర్ లెక్చరర్ల కొరకు ఒక లక్ష మంది సమ్మె చేస్తారా? అని ఆయన ప్రశ్నిస్తూ అది సాధ్యంకాదని అన్నారు. ప్రొవెన్షనలైజేషన్ అయినప్పటికీ, అర్హతులున్నాగూడ పంచాయతీరాజ్ ఉపాధ్యాయులకు ప్రమోషన్ సౌకర్యంలేదని, పట్టణాలలో పనిచేసే ఉపాధ్యాయులకు అన్ని సౌకర్యాలున్నాయని, గ్రామీణ ప్రాంతాలలో, మారుమూలలో పనిచేసే పంచాయతీరాజ్ ఉపాధ్యాయులు వైద్య సౌకర్యాలులేక ఎన్ని అసౌకర్యాలకు గురైనప్పటికి విద్యాస్థాయి పట్టణాలలోకంటే పల్లెలలోనే మెరుగుగా ఉందని, ఉన్నత విద్య, ఉద్యోగాలలో గ్రామీణ ప్రాంతాలనుండే ఎక్కువ మంది ఉన్నారంటే గ్రామీణ ప్రాంత ఉపాధ్యాయులకే ఆ ఘనత దక్కిందని శ్రీ కిష్టన్ అన్నారు.

పరిశీలకునిగా విచ్చేసిన శ్రీ ఎల్. కిషన్ ప్రసంగిస్తూ పంచాయతీరాజ్ ఉపాధ్యాయసంఘం ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించుటలో ఎప్పుడూ ముందుంటుందని, ఇతర సంఘాలు ఎక్కువ ప్రచారసాధనాలను వినియోగించుకొంటున్నాయని, తమ సంఘ నాయకులు కూడ పరిష్కరించిన సమస్యలను ప్రచారసాధనాల ద్వారా వెంటవెంటనే తెల్పవలైతే సమస్యలు సాధించినట్లు ఉపాధ్యాయులకు తెలుస్తుందని అన్నారు. ఇతర సంఘాలు చేస్తున్న దుష్ప్రచారాలను ఖండించాలని ఆయన సూచించారు.

నూతనంగా ఎన్నికైన నిర్మల్ మండలశాఖ పంచాయితీ ఉపాధ్యాయ సంఘ నాయకులచే శ్రీ ఎల్.కిషన్ ప్రమాణ స్వీకారం చేయించారు.

మండలశాఖ అధ్యక్షులు శ్రీ పి.సుభాష్‌రెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీ పి.రాములు, శ్రీమతి టి.రమాదేవి, ప్రధాన కార్యదర్శి శ్రీ వి.జనార్దన్, కార్యదర్శి శ్రీ సి.హెచ్.ఆర్కృష్ణనర్సింహాచారి, క్యాడర్ వైజ్ ప్రతినిధి శ్రీ సి.కిషన్, శ్రీ యం.గంగారాం, శ్రీ సి.పోశెట్టి ప్రసంగించారు.

అధ్యక్షులుగా శ్రీ పి.సుభాష్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా శ్రీ పి.రాములు, శ్రీమతి టి.రమాదేవి, ప్రధానకార్యదర్శిగా శ్రీ వి.జనార్దన్, సంయుక్తకార్యదర్శిగా శ్రీ సి.హెచ్.ఆర్కృష్ణనర్సింహాచారి, క్యాడర్‌వైజ్ ప్రతినిధులుగా శ్రీ జీవన్‌రెడ్డి (బి.ఇడి.), శ్రీ సి.కిషన్ (ఎస్.జి.టి.), శ్రీ జయంతిడానియల్ ప్రత్యేక ఉపాధ్యాయులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## రోజ్‌గార్ నిధుల నిర్మాణాలలో తుంగతుర్తికి ప్రథమస్థానం

తుంగతుర్తి, మార్చి 7: (నవవార్త)

నల్లగొండ జిల్లా తుంగతుర్తి మండల కేంద్రం జవహర్ రోజ్‌గార్ నిధుల వినియోగంలో జిల్లాలోనే ప్రథమస్థానం పొందినట్లు మండలాభివృద్ధి అధికారి శ్రీ పి.మాధవరావు విలేఖరులతో చెప్పారు.

తుంగతుర్తి గ్రామానికి రు.1,27,140 మంజూరుకాగా ఇందులో హరిజనులకోసం 30 వేల రూపాయలను ఖర్చు చేయడం జరిగిందని ఈ నిధులన్ని మురికి కాలువల నిర్మాణంవంటి అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చుచేసినట్లు, ఈ ఘనత ఆగ్రామ సర్పంచ్ శ్రీ వెంకటేశ్వరరావుకు దక్కినట్లు శ్రీ మాధవరావు తెలిపారు.

# ఆత్మకూరులో కాంగ్రెస్‌దాడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 7:

గుంటూరు జిల్లా మాచర్ల మండలం ఆత్మకూరు గ్రామంలో కాంగ్రెసు పార్టీకి చెందిన గూండాలు తెలుగుదేశం పార్టీకి చెందిన హరిజన,గిరిజన పేనుకబడిన తరగతులకు చెందిన వంద కుటుంబాలపై దాడి చేసి తీవ్రంగా కొట్టి ఇండ్లను తగులబెట్టారని మాజీ హోం మంత్రి శ్రీ ఎలిమిపేటి మాధవరెడ్డి ఆరోపించారు.

మంగళవారం ఉదయం తెలుగుదేశం లెజిస్లేచర్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత నెల 25వ తేది రాత్రి కాంగ్రెస్‌పార్టీకి చెందిన కార్యకర్తలు తెలుగుదేశం పార్టీకి చెందిన ఇండ్లపై దాడి చేసి నానా బీభత్సం సృష్టించారని, మహిళలను సైతం విపరీతంగా కొట్టారని ఆయన ఆరోపించారు.

తెలుగుదేశం పార్టీకి చెందిన కార్యకర్తలపై కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు ఒక పథకం ప్రకారం దాడులు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. తమ కార్యకర్తల ఇండ్లలో దాని పెట్టుకున్న బంగారు, వెండి, ధాన్యాన్ని సైతం దొంగిలించుకుపోయారని ఆయన ఆరోపించారు.

ఈ సంఘటన జరిగి 10 రోజులు గడుస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం దుండగులను అరెస్టు చేయలేదని ఆయన అన్నారు. ఈ విషయంలో స్థానిక పోలీసు అధికారులు నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు.

పోలీసు అధికారులు ప్రభుత్వపత్తిదారులకు లొంగి దుండగులను అరెస్టు చెయ్యడం లేదని ఆయన అన్నారు.ఇంతదోపిడీ, దమనకాండ జరిగినా ముఖ్యమంత్రికానీ రాష్ట్రమంత్రులు కానీ అక్కడివారిని పరామర్శించలేదని , హరిజన గిరిజన,బలహీన వర్గాల మీద కాంగ్రెస్ పార్టీకి ఎంత ప్రేమ ఉందో అర్థం అవుతుందని అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో తగిన చొరవ తీసుకొని నిరాశ్రయులైన ఈ వంద కుటుంబాలకు పక్కాగృహాలు నిర్మించి తగిన నష్టపరిహారాన్ని చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## జీతాలురాని విద్యుత్ శాఖవర్కర్లు

తుంగతుర్తి, మార్చి 7:

2 సంవత్సరాల క్రితం నియమించిన విలేజివర్కర్లకు ఇంతవరకూ వేతనాలు చెల్లించడం లేదు. అర్వపల్లి, పటేగిరి, నూతనకల్, రెడ్డిగూడెం, తుంగతుర్తి సబ్‌స్టేషన్ల గ్రామాలలోని విలేజివర్కర్లను నెలకు 150 రూపాయల తాత్కాలిక భృతి క్రింద నియమించారు. ప్రభుత్వమేమో పంచాయితీని వీళ్ళకు జీతాలు ఇవ్వమంటోంది. పంచాయితీయేమో అసలే మేము నిధుల కొరతతో బాధపడుతున్నాం, ప్రభుత్వమే జీతాలు ఇవ్వాలని చెపుతున్నాయి. ఇద్దరూ ఒకరి మీద ఒకరు చెప్పుకోవటమే తప్ప వీళ్ళకు ఇంతవరకూ జీతాలు చెల్లించలేదు. వీరికి వెంటనే జీతాలు చెల్లించవలసివదిగా వీరు కోరుతున్నారు.

## నిరసన ప్రదర్శన

న్యూఢిల్లీ, మార్చి 7: గుజరాత్, మధ్యప్రదేశ్‌లో సర్దార్ సరోవర్, నర్మదా సాగర్ ప్రాజెక్టు నిర్మాణాలకి వ్యతిరేకంగా ఈ రోజు ప్లానింగ్ కమిషన్ కార్యాలయం ముందు బాబా ఆమ్టే మద్దతుదారులు ప్రదర్శన చేసారు.

ఈ ప్రాజెక్టుల వల్ల గిరిజనులకు కలిగే ప్రతికూల పరిస్థితులను ప్రభుత్వ దృష్టికి తెచ్చే ఉద్దేశ్యంతోనూ, ప్రాజెక్టు ప్రాంతంలో ఇలాంటి ప్రదర్శనకు నాయకత్వం వహిస్తున్న బాబా ఆమ్టేకు తమ మద్దతు తెలిపేందుకు 20 వివిధ సంస్థలలో నర్మదా బచావో ఆందోళన ప్రదర్శన నిర్వహించినట్లు ప్రదర్శకుల ప్రతినిధి ఒకరు తెలిపారు.

ప్రణాళికా సంఘ అధ్యక్షుడు, సభ్యులకు ఒక మెమొరాండంను సమర్పిస్తూ 'నర్మదా బచావో ఆందోళన' ప్రాజెక్టుల విషయాన్ని పునఃపరిశీలన చేయాలని డిమాండు చేసింది.

# గిరిజన ప్రాంతంలోకి ఇతరులనురానివ్వకండి

అగర్తలా, మార్చి 7:

త్రిపురలోని గిరిజన స్వయంప్రతిపత్తి జిల్లా సమాఖ్య ప్రాంతంలో (టి.ఎ.డి.సి) ఇతర ప్రాంతాలవారు ప్రవేశించకుండా చూసేందుకు కేంద్రప్రభుత్వం ఈ ప్రాంతాలలో సరిహద్దురేఖల విధానాన్ని అమలుచేయాలని సి.పి.ఐ.(ఎం) రాష్ట్ర సంఘం కోరింది.

ఈ ప్రాంతాలలో జాతివైరుధ్యాలు నెలకొనివున్న దృష్ట్యా అదివరకు ఈ విధానాన్ని వ్యతిరేకించిన సి.పి.ఐ.(ఎం) ప్రస్తుతం గిరిజనేతరుల వలస ఎక్కువైనందున ఈ విజ్ఞప్తి చేసింది.

త్రిపురలోని 68.10 భూభాగం ఉన్న టి.ఎ.డి.సి.లో దాదాపు 30.50 శాతం రాష్ట్ర జనాభా ఉంది.

బంగ్లాదేశ్ నుంచి చొరబడేవారిసంఖ్యనుకూడా తగ్గించటానికి రాష్ట్రంలోని అంతర్జాతీయ స

# పట్వా ఎన్నికలో చిటపటలు

భోపాల్, మార్చి 7:
రాజకీయ కల్లోలంమధ్య మధ్యప్రదేశ్‌లో మూడవ కాంగ్రెసేతర ప్రభుత్వ ముఖ్యమంత్రిగా బిజెపి నేత శ్రీ సుందర్‌లాల్ పట్వా ప్రమాణస్వీకారం చేశారు. ఆయన ఎన్నిక అసమ్మతిని కల్లోలాన్ని సృష్టించింది.

రద్దయిన శాసనసభలో బిజెపి ప్రతిపక్ష నాయకుడు శ్రీ కైలాష్‌జోషి మంత్రివర్గంలో చేరేందుకు నిరాకరించి రాజకీయ కల్లోలానికి కారణభూతులయ్యారు. సీనియర్ పార్టీ నాయకులు పోజరయిన మంత్రివర్గ ప్రమాణ స్వీకారం జరుగుతున్న గంటసేపూ కార్యకర్తలు కైలాష్‌జోషికి మద్దతుగా బయట నినాదాలు చేశారు. రాష్ట్రంలో మొట్టమొదటి సారిగా బహిరంగంగా ప్రమాణస్వీకారం చేసిన శ్రీ పట్వా ప్రమాణస్వీకారోత్సవంలో అపశృతులు దొర్లాయి. మంత్రివర్గంలో ఇతర సభ్యులు ప్రమాణస్వీకారం చేయలేదు. మంత్రివర్గ ఏర్పాటుకు మరికాస్త సమయం పడుతుందని బిజెపి అధ్యక్షుడు శ్రీ ఎల్.కె.అద్వానీ చెప్పారు. సభాప్రాంగణంనుండి బయటకు వచ్చిన శ్రీ అద్వానీ, శ్రీ పట్వా, పార్టి ఉపాధ్యక్షురాలు శ్రీమతి విజయరాజెసింధియాలను కార్యకర్తలు చుట్టుముట్టారు.

అంతకుముందు ఒక సభలో శ్రీ అద్వానీతోపాటు శ్రీ పట్వా, శ్రీ జోషి మరికొందరు సీనియర్ పార్టీ నాయకులుగల సభనుండి శ్రీ జోషి మధ్యలో లేచి వెళ్ళిపోయారు. పట్వా ప్రమాణస్వీకారానికి ఆయన హాజరుకాలేదు. ట్రాఫిక్ అంతరాయంవల్ల రాలేకపోయానని ఆయన తరువాత విలేఖరులకు చెప్పారు.

శ్రీ జోషి, శ్రీమతి సింధియా న్యూఢిల్లీనుండి రావడంతో శ్రీ పట్వా ప్రభుత్వం సజావుగా నడిచే పరిస్థితి కనిపించడంలేదు. వారికి స్వాగతం చెప్పేందుకు రైల్వేస్టేషన్‌కు వచ్చిన కార్యకర్తలు కైలాష్‌జోషి సంఘర్షకరో, హం తుమ్హారే సాథ్‌హై (పోరాడు కైలాష్ జోషి, మేం మీవెంట వున్నాం) అని నినాదాలు చేశారు.

కాంగ్రెస్(ఐ) పక్కీలోనే శ్రీ జోషి శ్రీ పట్వా పేరును సభానాయకుడిగా ప్రతిపాదించినా ఆయన ప్రమాణ స్వీకారాన్ని తిరస్కరించడంతో బిజెపి నాయకుల అంచనాలు చిక్కుల్లో పడ్డాయి. ఆయన మనసు మార్చేందుకు ప్రయత్నాలు సాగుతున్నాయి.

పార్టీ అధిష్ఠానవర్గం నిర్ణయం శిరసావహిస్తానని జోషి బహిరంగంగా చెప్పినా, ఆయనకు రాష్ట్రపార్టీ అధ్యక్షపదవివల్ల సంతృప్తిపడక పోవచ్చు.

బిజెపిలో కిరీటంలేని కింగ్ మేకర్స్ ఆయన కుష్‌భావుభాత్రే, సింధియాలు శ్రీ పట్వాకు అనుకూలంగా వున్నారు. అయితే ఆయన వ్యతిరేకులు జోషికి నిష్కళంక చరిత్ర వుందని, ఆయనే మెరుగని అంటున్నారు.

జోషి అసమర్థుడని ప్రధాన ఆరోపణ. 1977లో ఆయన ప్రథమ జనతా ముఖ్యమంత్రి. అయితే సమర్థవంతంగా నిర్వహించలేని కారణంగా ఆయన 6 నెలలకే పదవినుండి వైదొలగవలసివచ్చింది.

ఆరుసార్లు శాసనసభకు ఎన్నికైన శ్రీ పట్వా రెండవసారి ముఖ్యమంత్రి అయ్యారు. 1980లో ఆయన 26 రోజులపాటు ముఖ్యమంత్రిగా వున్నారు.

## పట్టణ సంస్థల ఎన్నికలుమళ్ళీవాయిదా

బెంగుళూరు, మార్చి 7:
కర్ణాటకలోని 200 కు పైగా పట్టణ ప్రజాసంస్థలకు జరిగే ఎన్నికలను ఏప్రిల్ 29 కి వాయిదా వేసినట్టు రాష్ట్ర సమాచార శాఖమంత్రి శ్రీ వీరప్ప మొయిలీ పత్రికలవారితో చెప్పారు.

ముస్లింల పవిత్రపండుగైన రంజాన్ నెలకు పాటించాల్సి ఉండడం వలన ఈ ఎన్నికలను వాయిదా వేయాలని ముస్లిం నాయకుల నుండి విస్తృతమైన అభ్యర్థనలు వచ్చిన కారణంగా మంత్రివర్గం మంగళవారంనాడు సమావేశమై ఈ నిర్ణయాన్ని తీసుకున్నదని శ్రీ మొయిలీ తెలిపారు.

ఫిబ్రవరి 25 న జరగాలని ముందుగా నిర్ణయించిన ఈ ఎన్నికలు ప్రభుత్వోద్యోగుల సమ్మె మూలంగా ఏప్రిల్ 22 కు వాయిదా వేశారు.

ఈ నిర్ణయానికి ప్రభుత్వం కట్టుబడి ఉంటుందా అని ముఖ్యమంత్రి శ్రీ పాటిల్‌ను విలేఖరులు అడిగినప్పుడు "నేను అనుకుంటున్నాను" అని మాత్రమే సమాధానమిచ్చారు.

## కర్ణాటకలో మంత్రివర్గవిస్తరణ?

బెంగుళూరు, మార్చి 7:
మంత్రివర్గాన్ని విస్తరణనుగూర్చి కాంగ్రెస(ఐ) నాయకత్వంతో చర్చించటానికి కర్ణాటక ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్రపాటిల్ నేడు ఢిల్లీ బయలుదేరి వెళ్ళారు.

అధిష్ఠానవర్గంతో చర్చించి మంత్రివర్గ జాబితాను వెల్లడించగలనని ఆయన చెప్పారు.

మాజీ కేంద్ర హోంమంత్రి బూటా సింగ్ కర్ణాటక రాష్ట్రం నుంచి రాజ్యసభకు పోటీ చేస్తారా అని ప్రశ్నించగా, తను ఎవరిపేర్లు ప్రతిపాదించలేదనీ, అంతా అధిష్ఠానవర్గం నిర్ణయించవలసిందేననీ శ్రీ పాటిల్ పేర్కొన్నారు.

"పార్టీ నిర్ణయించవలసిన విషయాలు అవి. మీరు నన్ను అడగకూడదు" అని ఆయన అన్నారు.

## బియాంత్ వస్తువులపై మళ్లీ నోటీసు

న్యూఢిల్లీ, మార్చి 7:
శ్రీమతి ఇందిరాగాంధీ హత్యకేసులో ఉరిశిక్షపడిన బియాంత్‌సింగ్‌కు చెందిన వస్తువులన్నీ తిరిగి ఇచ్చివేయవలసిందిగా అతని భార్య శ్రీమతి బిమల్ ఖల్సా పెట్టుకున్న దరఖాస్తుపై ప్రత్యేక దర్యాప్తు బృందానికి ఢిల్లీ సెషన్స్‌కోర్టు మరో నోటీసును బుధవారం నాడు జారీ చేసింది.

అదనపు సెషన్స్ జడ్జి శ్రీ భరత్ భూషణ్ దర్యాప్తుకు ఆదేశాలు జారీ చేశారు.

బియాంత్‌సింగ్ ఫోటో ఆల్బమ్, బాంక్ పాస్‌బుక్, ఆడియోకేసెట్టు, బూట్లు, బట్టలు యీకేసును దర్యాప్తు చేసిన బృందం తీసుకున్నదని ఆమె అన్నారు. మార్చి 16 న ఈ కేసు విచారణకు వస్తుంది.

## కరుణానిధి-మెహరోత్రాచర్చలు

మద్రాసు, మార్చి 7:
శ్రీలంకలోని భారత రాయబారి శ్రీ క్ష్మన్‌లాల్ మెహరోత్రా, తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధిని బుధవారం నాడు ఇక్కడ కలుసుకున్నారు.

శ్రీలంక ఈశాన్య ప్రాంతంలోని తమిళగ్రూపుల మధ్య ఘర్షణలను నివారించడానికి భారతదేశం జరుపుతున్న కృషిలో భాగంగా వీరిద్దరు కలుసుకున్నారు.

కరుణానిధిని అతని స్వగృహంలో కులుసుకున్న శ్రీ మెహరోత్రా 30 నిమిషాలు పాటు చర్చలు జరిపారు.

## ముఫ్తిని పదవినుండి తొలగించాలి

న్యూఢిల్లీ, మార్చి 7:
కాశ్మీర్ లోయలోని పరిస్థితిపై చర్చించడానికి ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశానికి, రాష్ట్రంలోని ప్రాంతీయ పార్టీ నాయకులను కూడా ఆహ్వానించాలని జమ్మూ- కాశ్మీరు పాంథర్స్‌పార్టీ అధ్యక్షుడు శ్రీ భీమ్‌సింగ్ నేడు ప్రధానమంత్రి వి.పి. సింగ్‌కు విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రంలోని అన్ని పార్టీల నాయకులు లేకుండా జరిగే చర్చలు ఎటువంటి ఫలితాలను సాధించలేవని వి.పి.సింగ్‌కు, రాజీవ్ గాంధీకి పంపిన టెలిగ్రాంలలో తెలియజేసినట్టు శ్రీ భీమ్‌సింగ్ చెప్పారు.

ముఫ్తీమహమ్మద్ సయీద్‌ను హోంమంత్రి జమ్మూ-కాశ్మీర్‌పై క్యాబినెట్ సబ్‌కమిటి చైర్మన్ పదవులనుండి తొలగించాలనికూడా శ్రీ భీమ్‌సింగ్ డిమాండ్ చేశారు. ప్రస్తుతం కాశ్మీరులోయలోని పరిస్థితికి ముఫ్తియే కారణమని శ్రీ సింగ్ ఆరోపించారు.

## 'ప్రపంచకప్' మరణాలకు నిరసన

రోమ్, మార్చి 7:
ప్రపంచకప్ పోటీలు జరిగే స్థాలలో ప్రమాదాలు జరిగేలా నిర్మాణాలు జరుగుతున్నందుకు నిరసనగా ఇటలీ కార్మిక సంఘాలు రెండుగంటల పాటు పనిని నిలిపివేస్తున్నాయి. జూన్‌లో జరిగే పోటీలకు త్వరత్వరగా నిర్మాణాలు జరగటమే ప్రమాదాలకు కారణమని సంఘాలు ఆరోపించాయి. నిర్మాణ స్థలాలలో భద్రతా చర్యలు తీసుకోవాలని ఇటలీ ప్రభుత్వాన్ని కార్మిక సంఘాలుకోరాయి. జూన్ 8న జరిగే పోటీలకు స్టేడియంలు, పార్కింగ్ ప్రాంతాలు, రోడ్లను ఆధునీకరిస్తున్నారు. గత ఆదివారం రోమ్‌లో నిర్మాణ కార్యక్రమంలో గల కార్మికుడి మరణంతో మరణించిన వారి సంఖ్య 15కు పెరిగింది. జెనోవా, పలెర్మో, రోమ్, టురిన్, బొలగ్నలలో ప్రపంచకప్ స్థాలాలలో మరణించిన వారి సంఖ్య 18కి చేరుకుందని సంఘాల ప్రతినిధి ఒకరు చెప్పారు.

# ఓట్లుతక్కువ-సీట్లేమోఎక్కువ

భోపాల్, మార్చి 7:
రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో 219 సీట్లు సంపాదించిన భారతీయ జనతా పార్టీ, కాంగ్రెస్(ఐ) పార్టీని అధికారం నుండి కూలద్రోసింది. అయితే గత నవంబర్‌లో జరిగిన లోక్‌సభ ఎన్నికలలోకంటే 1.5 శాతం ఓట్లు బిజెపి తక్కువసాధించింది.

గత లోక్‌సభ ఎన్నికలలో 192 అసెంబ్లీ నియోజకవర్గాలలో ఆధిక్యత సాధించిన బిజెపి 40.51 శాతం ఓట్లను పొందగలిగింది. ఈ శాసనసభ ఎన్నికల్లో 39.03 ఓట్లు పొందినప్పటికి ఎక్కువ సీట్లను గెలుచుకోగలగడం విశేషం.

లోక్‌సభ ఎన్నికలతో పోల్చుకుంటే కాంగ్రెస్(ఐ) పార్టీ విధానసభ ఎన్నికల్లో తక్కువ ఓట్లను సంపాదించింది. మూడునెలలక్రితం 37.96 శాతం ఓట్లురాగా ప్రస్తుతం 33.54 శాతం సాధించి వెనక్కి తగ్గారు. సీట్ల రీత్యా చూసిన లోక్‌సభ ఎన్నికలలో 77 అసెంబ్లీ నియోజకవర్గాలలో ఆధిపత్యం సాధించగా, ఈ ఎన్నికలలో 56 సీట్లను మాత్రమే గెలుచుకోగలిగింది.

ఇదే సమయంలో జనతాదల్ గత లోక్‌సభ ఎన్నికలలో 26 అసెంబ్లీ సీట్లలో ముందంజలో వుండగా, ఇప్పుడు 28 సీట్లు గెలుచుకోగలిగింది. అయినప్పటికీ ఓట్ల శాతంలో వెనుకడుగేసింది. గత నవంబర్ పార్లమెంటు ఎన్నికలలో 8.15 శాతం ఓట్లు సాధించగా, ప్రస్తుత శాసనసభ ఎన్నికలలో 7.71 శాతం ఓట్లను మాత్రమే పొందగలిగింది.

ఈ అసెంబ్లీ ఎన్నికలలో స్వతంత్రులు అత్యధికంగా ఓట్లను సాధించడం విశేషం. గతంలో 6.75 శాతం ఓట్లు పొందిన వీళ్ళు 13.36 శాతం ఓట్లు సాధించి 11 సీట్లను కైవసం చేసుకున్నారు.

రాష్ట్రంలో మొత్తం పోలైన ఓట్లశాతం 55.45 నుండి 54.02 తగ్గింది.

చెల్లని ఓట్ల సంఖ్యకూడా తగ్గింది. గతంలో 3.3 శాతం ఉన్న చెల్లని ఓట్లు, ప్రస్తుతం 2.47 శాతానికి పోడిపోయాయి.

అనంతపురం శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం 4వ స్నాతకోత్సవంలో డాక్టరేట్ పట్టాలు బహూకరిస్తున్న రాష్ట్ర గవర్నర్ శ్రీ కృష్ణకాంత్

# అనురాగానికిమారుపేరే "ఆంధ్రా"

అనంతపురం మార్చి 7:
"ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఎంతో సంపద్వంతులు, ప్రేమ అనురాగాలకు మారుపేరే ఈ రాష్ట్ర ప్రజలు, కార్యశూరులు"అని రాష్ట్ర గవర్నర్ శ్రీ కృష్ణకాంత్ శర్మ ఆంధ్రప్రదేశ్ ప్రజలను మెచ్చుకున్నారు.

రాష్ట్ర గవర్నర్ సతీసమేతంగా గత సోమవారం హెలికాప్టర్‌లో అనంతపురం వచ్చారు. హెలిపాడ్ వద్దకు జిల్లా కలెక్టర్ శ్రీ జె. సత్యనారాయణ, పార్లమెంట్ సభ్యుడు శ్రీ అనంతవెంకట రెడ్డి, శాసనసభ్యుడు శ్రీ బి. నారాయణరెడ్డి, ముప్సిపల్ చైర్మన్ శ్రీ అంబడి నారాయణరెడ్డి, కృష్ణదేవరాయ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ శ్రీ వెంకటరెడ్డి తదితర పురప్రముఖులు గవర్నర్‌కు స్వాగతం పలికారు.

అటుతరువాత గవర్నర్, విశ్వవిద్యాలయ అతిథిగృహానికివెళ్లారు. ఆ తరువాత స్నాతకోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

నాకు ఎలాంటి రాజకీయ సామాజిక వాతావరణమైన భరించే శక్తి ఉన్నదని, నాకు ఎలాంటి సమస్యలు లేవని గవర్నర్ విలేఖరుల సమావేశంలో పేర్కొన్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల ప్రజలను కలుసుకొని, అక్కడ ప్రజల సమస్యలు మూలంగా తెలుసుకుని తరవాత ఈ రాష్ట్రాభివృద్ధికి, ప్రజల సమస్యలను తీర్చడానికి నా శక్తివంచనలేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పరిపాలనచేయడంవల్ల మీకేమైనా సమస్యలు ఉత్పన్నం కాగలవని భావిస్తున్నారా అని విలేఖరులు అడిగిన ప్రశ్నకు బదులుగా నేను ఏ వాతావరణాన్నైనా తట్టుకుని పని చేయగల శక్తినాకుందని వెనుకబడిన ప్రాంతం అనంతపురంలోగల శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయానికి యు.జి.సి. నలభై లక్షల రూపాయల నిధులను సమకూర్చిందని, రాష్ట్ర ప్రభుత్వంనుంచికూడా నలభైలక్షలరూపాయలు గ్రాంటు రావలసిఉండగా నిధులురాక విశ్వవిద్యాలయంలోని వివిధ భవన నిర్మాణాలకు అవరోధాలు జరుగుతున్నాయని విలేఖరులు ప్రశ్నించగా ఈ విషయం పరిశీలించగలనని ఆయన హామీ ఇచ్చారు. రాష్ట్రంలోగల సమస్యలను తాను పూర్తిగా తెలుసుకోవాలని అనుకుంటున్నట్లు ఆయన విలేఖరులకు చెప్పారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, వివిధ ప్రాంతాల సమస్యలు తెలుసుకోడానికి కొంత సమయం కావాలని అన్నారు. నేను ఈ జిల్లాకు మొదటి సారిగా వచ్చాను. ఇక్కడి సమస్యలు నాకు పూర్తిగా తెలియచేసేందుకు విలేఖరులుసహకారం అందజేయాలని ఆయన కోరారు.

ఒకకోటి రూపాయలతో నిర్మించిన తెలుగు మహిళ ప్రగతి ప్రాంగణాన్ని గవర్నర్ సతీసమేతంగా సందర్శించారు. అక్కడి కార్యక్రమాలను గూర్చి జిల్లా కలెక్టర్ శ్రీ సత్యనారాయణ, శ్రీ డి.సి. రోసయ్య, తెలుగుమహిళ ప్రగతిని గూర్చి వివరించారు. ప్రగతి ప్రాంగణంలో జరుగుతున్న కార్యక్రమాలనుచూసి గవర్నర్ తన సంతోషం వ్యక్తం చేసారు. శిక్షణ పొందిన వారిని ఉద్దేశించి కృష్ణకాంత్ స్వయం ఉపాధి పథకంపట్ల మహిళలు మరింత ముందుకు రావాలని శిక్షణ పొందిన తరువాత వారికి అభించే స్వయం ఉపాధికార్యక్రమాల పట్ల ఎంతో శ్రద్ధ తీసుకోవాలని కోరారు.

## క్రైస్తవ ఎస్.సి.లకు రిజర్వేషన్లు?

న్యూఢిల్లీ, మార్చి 7:
షెడ్యూల్డు కులాల, జాతులవారికి అందుతున్న ఉద్యోగ రిజర్వేషన్ సౌకర్యాలను క్రైస్తవమతంలోకి మారిన ఎస్.సి.,ఎస్.టి.లకుకూడా వర్తింపచేయాలని కేంద్రం యోచిస్తున్నట్టు కార్మిక సంక్షేమ శాఖామంత్రి శ్రీ రామ్ విలాస్‌పాశ్వాన్ చెప్పారు.

ఈ విషయమై వేర్వేరు క్రైస్తవమత సంస్థల నుండి విజ్ఞాపనలు అందాయని పత్రికా సదస్సులో మాట్లాడుతూ ఆయన అన్నారు. నియోబుద్ధిస్టులకు సౌకర్యాల పొడిగింపు గురించి ప్రభుత్వం ఇంతకుముందే ప్రకటించిందని కాగా ఆయన చెప్పారు

ప్రణాళికలోని 9 వ షెడ్యూలులో భూసంస్కరణ చట్టాల క్రింద యూజమాన్యంలో కార్మిక భాగస్వామ్యాన్ని కల్పించాలనే ప్రాతిపదికను పార్లమెంటు లోక్ బడ్జెట్ సమావేశంలో ప్రవేశపెడతామని కూడా శ్రీ పాశ్వాన్ చెప్పారు

## ఆకాశవాణి 8-3-1990 గురువారం

### హైదరాబాద్ 'ఎ'

| | |
|---|---|
| ఉ. 5.55 | వందేమాతరం, మంగళధ్వని, దేశభక్తి గేయం |
| 6.10 | భక్తిరంజని |
| 7.15 | ఉదయతరంగిణి |
| 8.30 | ఎన్.శారదాకృష్ణాజీ- కర్నాటకగాత్రసంగీతం |
| 11.40 | ఉన్నతపాఠశాలలకు తెలుగుకార్యక్రమాలు |
| మ. 2.10 | ఉన్నతపాఠశాలలకు ఇంగ్లీషుకార్యక్రమాలు |
| 2.30 | ప్రాథమికపాఠశాలలకు తెలుగుకార్యక్రమాలు |
| సా. 5.30 | జానపదగేయాలు |
| 7.45 | కర్నాటకసంగీతం |
| రా 8.30 | ప్రాంతీయ సంగీతం |
| 11.10 | వాతావరణసూచన |

### హైదరాబాద్ 'బి'

| | |
|---|---|
| ఉ. 6.30 | వందేమాతరం, మంగళధ్వని, దేశభక్తి గేయం |
| 7.45 | ఎస్.పద్మజ-వీణావాద్యం |
| 8.00 | యువవాణి(తెలుగు) |
| సా. 6.45 | ఎస్.విశాలాక్షి- గాత్రసంగీతం |
| 7.45 | ఎన్.జి.జగన్నాథ్- మృదంగం |
| 9.00 | హిందీకార్యక్రమాలు |
| 9.30 | రైల్వేసమాచారం, సయీరంగ్-ఉర్దూ కార్యక్రమాలు |
| 10.30 | ఆం.ప్ర.సార్వత్రిక విశ్వవిద్యాలయంపాఠాలు |
| 11.00 | వాతావరణసూచన |

# హేతువిరుద్ధమైన ప్రాజెక్టులు జాతికివిరుద్ధం

న్యూఢిల్లీ, మార్చి 7:
గుజరాత్, మధ్యప్రదేశ్‌లోని సర్దార్ సరోవర్, నర్మదాసాగర్ ప్రాజెక్టుల నిర్మాణాలకు వ్యతిరేకంగా బాబా ఆమ్టే మద్దతుదారులు ప్లానింగ్ కమిషన్ కార్యాలయం వెలుపల మంగళవారం ప్రదర్శనను నిర్వహించారు.

20 సంఘాలు కలిసి యున్న "నర్మదాబచావో ఆందోళన్" సంస్థ ఈ ప్రదర్శనను నిర్వహించింది.

నర్మదాసాగర్ ప్రాజెక్టు ప్రాంతంలో బాబా ఆమ్టే నిర్వహిస్తున్న ఉద్యమానికి మద్దతు తెలియజేయటానికి, ఈ ప్రాజెక్టుల వలన కలిగే అనర్థాలను ప్రభుత్వానికి తెలియజేయటానికి ఈ ప్రదర్శనను నిర్వహించినట్లు "నర్మదా బచావో ఆందోళన్" సంస్థ ప్రతినిధి తెలియజేశారు.

ప్లానింగ్ కమిషన్ చైర్మన్, సభ్యుల పేర అందజేసిన వినతిపత్రంలో హానికరమైన ప్రాజెక్టులను అనుమతి నివ్వరాదని నర్మదా బాచావో ఆందోళన్ డిమాండు చేసింది.

గిరిజనులకు, ఇతర పేద ప్రజానీకానికి నిలువ నీడలేకుండా చేస్తున్న ఈ ప్రాజెక్టులు, హేయమైన, హేతువిరుద్ధమైన విధానాలకు ప్రతీకలుగా నిలుస్తామని ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు.

ఈ ప్రాజెక్టుల ప్రత్యామ్నాయాన్ని వెదకటానికి ఒక పరిశీలన బృందాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. జలసాంకేతిక సంస్థ సలహాలను కూడా పరిగణనలోనికి తీసుకోవాలని, ప్రత్యేకంగా మధ్యప్రదేశ్, గుజరాత్‌లకు మంచినీటి సౌకర్యాలను అందజేయటానికి కృషి చేయాలని, దీర్ఘకాలిక అవసరాల కోసం వ్యూహాన్ని రూపొందించుకోవాలని ఆ వినతిపత్రంలో డిమాండ్ చేశారు.

ఈ ప్రాజెక్టుల నిర్మాణంకోసం రాష్ట్ర ప్రభుత్వంకు కేటాయించిన నిధులను ఆపివేయాలని డిమాండు చేశారు.

# నాగపూర్‌లో రిమోట్ సెన్సింగ్ కేంద్రం

నాగపూర్, మార్చి 7:
మహారాష్ట్ర రిమోట్ సెన్సింగ్ కేంద్రాన్ని నాగపూర్‌లో నెలకొల్పనున్నట్లు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ చైర్మన్ శ్రీ యు.ఆర్.రావు మంగళవారంనాడిక్కడ పత్రికలవారికి తెలియజేశారు.

దేశంలోని ప్రతి రాష్ట్రం స్వంత వహాజ సంపదను, భౌగోళిక పరిస్థితులను కలిగి వుంటుంది. దేశంలో ఉన్న అయిదు ప్రాంతీయ రిమోట్ సెన్సింగ్ కేంద్రాలు, ప్రతి రాష్ట్రంలోని ప్రత్యేక సమస్యలను పరిస్థితులను తెలియజేయలేకపోతున్నాయని శ్రీ రావు తెలియజేశారు. దీని కారణంగా ప్రతి రాష్ట్రంలో రిమోట్ సెన్సింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్టు శ్రీ రావు చెప్పారు.

ఉపగ్రహ ప్రయోగవాహక నౌక (ఎ.ఎస్.ఎల్.వి) ప్రయోగాలు రెండుసార్లు విఫలమైన విషయమై ప్రశ్నించగా కంట్రోలు విధానం సరిగ్గాలేకపోవటంవలన అలా జరిగిందని ఆయన చెప్పారు.

అంతకుముందు ఆయన అయిదురోజుల జాతీయ అంతరిక్ష శాస్త్ర సదస్సును ప్రారంభించారు.

వ్యవసాయ భూమి వినియోగం, అటవీసంపదను, భూగర్భంలో ఉన్న నీటివనరులను, సముద్రవనరులను, పటములు వ్రాయుటను పరిశీలించుటలో భారత రిమోట్ సెన్సింగ్ ఉపగ్రహాల కార్యక్రమం ఉపయోగపడుతుందని శ్రీ రావు తెలిపారు.

## మెడికోల సమ్మె కొనసాగింపు

మద్రాసు, మార్చి 7:
తమిళనాడులో మెడికల్ స్టూడెంట్లు, హౌస్‌సర్జన్లు చేస్తున్న సమ్మె మంగళవారం నాటికి 7 రోజులకు చేరింది.

నిరాహార దీక్ష చేస్తున్న 250 మందిలో నలుగురు బుధవారం నుండి మంచినీళ్లు, వైద్యసహాయం కూడా తీసుకోకూడదని నిశ్చయించుకున్నారు.

సోమవారం నాడు సమావేశమైన మెడికల్ విద్యార్థుల, పోస్టుగ్రాడ్యుయేట్ డాక్టర్ల సంఘం, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ ఈ విషయమై ఒక నిర్ణయానికొచ్చారు.

పదమూడుమంది మహిళలతోసహా నిరాహారదీక్ష చేస్తున్న 60 మంది మెడికల్ విద్యార్థుల ఆరోగ్యం క్షీణించడంతో మంగళవారం నాడు ఆసుపత్రిలో చేర్చారు.

వైద్యవిద్య వ్యాపారంగా మారినందుకు నిరసనగా డాక్టర్లు ఈ సమ్మె తలపెట్టారు. తమిళనాడు డాక్టర్లకు మద్దతుగా మధురైలోని మరో 5 కళాశాల విద్యార్థులు ఈ రోజు నుండి సమ్మె ప్రారంభించారు.

## నటరాజ విగ్రహం చోరీ

రాజ్‌నంద్‌గావ్,(మధ్యప్రదేశ్) మార్చి7:
రాజనందగావ్ జిల్లా కవార్ధా సమీపంలోని భోరందేవి ఆలయాలనుండి కల్చూరి కాలం నాటి పురాతనమైన నటరాజ విగ్రహాన్ని ఆదివారంనాడు దొంగలు ఎత్తుకు పోయారు.

తెల్లని మారుతీకారులో వచ్చిన సాయుధులైన ఆరుగురు వ్యక్తులు దేవాలయంలోనికి ప్రవేశించి విగ్రహాన్ని దొంగిలించినట్టు ఆ ప్రాంత నివాసులు చెప్పారు. పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. పోలీసు ఉన్నతాధికారులు కూడ దేవాలయాన్ని సందర్శించారు.

## ఏడాదికి వెయ్యి వీడియో లైబ్రరీలు

బొంబాయి, మార్చి 7:
డాక్యుమెంటరీలు, చిన్న చిత్రాల కాసెట్ల వినియోగానికి 8 వ పంచవర్ష ప్రణాళిక కాలంలో ప్రతి సంవత్సరం వేయి ఉచిత వీడియో లైబ్రరీలను నెలకొల్పాలనే ప్రతిపాదనను తమిళనాడు ప్లానింగ్ కమిషన్ అంగీకరించిందని చిత్ర నిర్మాత ఎస్. కృష్ణస్వామి తెలియజేశారు.

తమిళనాడు ప్రభుత్వం స్థాపించిన వర్కింగ్ కల్చరల్ గ్రూప్‌కు శ్రీ కృష్ణస్వామి చైర్మన్‌గా కూడా వ్యవహరిస్తున్నారు.

డాక్యుమెంటరీలు, చిన్న చిత్రాలపై బొంబాయిలో ఏర్పాటైన అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో "జాన్ గ్రిర్‌సన్-ఎ రీ-అప్రైసల్ ఆఫ్ ది డాక్యుమెంటరీ ఫర్ ది 1990" అనే సదస్సులో మాట్లాడుతూ శ్రీ స్వామి పబ్లిక్ లైబ్రరీలకు అనుబంధంగా ఈ లైబ్రరీలను ఏర్పాటు చేస్తారని, ఇటువంటి పథకాన్ని రూపొందించిన మొట్టమొదటి రాష్ట్రం తమిళనాడేనని చెప్పారు.

తరువాతి ప్రణాళికలో మరో 2 వేల 8 వందల లైబ్రరీలను తమిళనాడు ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని కూడా ఆయన తెలియజేశారు.

# కాశ్మీర్‌పై పాకిస్తాన్‌కు అమెరికా 'టోపీ'

(1వ పేజీ తరువాయి)

కెల్లీ చెప్పారు.

పూర్ణస్వాతంత్ర్యాన్ని కాశ్మీర్ ప్రజలు ఎంతగా వాంఛిస్తున్నారని ప్రశ్నించగా "ఆ అభిప్రాయం బలంగానే వ్యక్తమైంద"ని కెల్లీ అన్నారు.

ఇది జె.కె.ఎల్.ఎఫ్. అభిప్రాయమా అని అడుగగా వారి ప్రకటనలనుబట్టి అదే తెలుస్తోందని ఆయన అన్నారు.

"ఈ విషయంలో అమెరికా వైఖరి ఏమిటి? ప్రజాభిప్రాయసేకరణ జరగాలా?" అని సోలార్జ్ ప్రశ్నించారు. "మొట్టమొదటగా కాశ్మీర్ వివాదాస్పదప్రాంతమని మనం విశ్వసిస్తున్నాం. అయితే భారత్, పాకిస్తాన్ 1972 లో సిమ్లా ఒప్పందం కుదుర్చుకొని సమస్యను ద్వైపాక్షికంగా పరిష్కరించుకోవాలని నిర్ణయించుకున్నాయి. కనుక ఆ కృషికి మద్దతు యిస్తాం" అని కెల్లీ చెప్పారు.

1949 లో దీనిపై సమితిలో అమెరికా అనుకూలంగా ఓటు వేసిందని ఆయన అన్నారు. "ఇప్పటికీ ప్రజాభిప్రాయసేకరణనే మనం వాంఛిస్తున్నామా?" ఇప్పుడు దానికి వ్యతిరేకత వుందా? ఆ సమస్య ద్వైపాక్షికంగానే పరిష్కారంకావాలని భావిస్తున్నామా?" అని ప్రశ్నించగా ద్వైపాక్షికంగా పరిష్కారం కావాలనే అమెరికా భావిస్తోందని కెల్లీ చెప్పారు. ప్రజాభిప్రాయసేకరణ గురించి యిక ముందు కోరబోమని ఆయన స్పష్టం చేశారు.

ఒకవేళ ప్రజాభిప్రాయ సేకరణ అవసరమైతే ఏ విధంగా జరగాలని ప్రశ్నించగా 1949 లో సమితి తీర్మానం పూర్తి పాఠం రూపొందలేదని, ప్రజాభిప్రాయ సేకరణ పర్యవేక్షణకు ఒక కమిషన్‌ను నియమించారు. కానీ వివరాలు రూపొందించలేదని కెల్లీ అన్నారు.

ఆ సమయంలో కాశ్మీర్ సంపూర్ణ స్వేచ్ఛావకాశాన్ని తీర్మానంలో పరిహరించారని ఆయన అంగీకరించారు. దానిపై అమెరికా కూడ మాట్లాడలేదని ఆయన అన్నారు.

కాశ్మీర్‌పై యుద్ధావకాశాల గురించి బహిరంగ సమావేశంలో చర్చించడానికి కెల్లీ తిరస్కరించారు.

కాశ్మీర్ ప్రజల న్యాయమైన రాజకీయ, ఆర్థికావసరాలను తీర్చే విధంగా శాంతియుత పరిష్కారంకోసం కాశ్మీర్‌లోని బాధ్యతాయుత శక్తులతో చర్చలు సాగించాలని భారత్‌కు సూచించామని కెల్లీ తెలిపారు. కాశ్మీర్‌లో నిరాయుధులైన ప్రదర్శకులపై భద్రతాదళాలదాడిని అరికట్టాలని వి.పి. సింగ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశామని కూడా ఆయన చెప్పారు. కాశ్మీర్‌లో త్వరలో ఎన్నికలు నిర్వహించడానికి వీలైన శాంతియుత వాతావరణం నెలకొంటుందనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

## టి.వి.
8-3-1990
గురువారం

| | |
|---|---|
| ఉ. 7.00 | ఉదయంప్రసారాలు |
| 8.00 | పెలిస్కూల్ |
| మ. 12.00 | యు.జి.సి. కార్యక్రమాలు |
| 1.00 | మధ్యాహ్నప్రసారాలు |
| సా. 5.30 | శాస్త్రీయసంగీతం |
| 6.00 | ఉద్యోగవార్తలు |
| 6.30 | కుటుంబసంక్షేమం |
| రా. 7.00 | వ్యాపారకార్యక్రమం |
| 7.30 | వార్తలు |
| 7.45 | అంజుమన్ |
| 8.10 | తెలుగుసాహిత్య కార్యక్రమం |
| జాతీయకార్యక్రమాలు | |
| 8.40 | సమాచార్ |
| 9.00 | కుచ్ ఖోయాకుచ్ పాయా సీరియల్ |
| 9.30 | ది న్యూస్ |
| 9.50 | 'బూంద్‌బూంద్' సీరియల్ |
| 10.20 | కవిసమ్మేళన్ |

## హత్యకేసులో బెయిల్ నిరాకరణ

న్యూఢిల్లీ, మార్చి 7:
ఒక యువకున్ని